TPLA116B188

(The Triumph of Justice)

గ్రంథకర్త.

జొన్నలగడ్డ వేంకటరాధాకృష్ణయ్య గారు

ప్రకాశకుడు

గొల్లపూడి వీరాస్వామి

శ్రీ సీతారామ బుక్ డిపో, రాజమండ్రి.

స్థాపితము 1933

మొదటికూర్పు 1000

కాకినాడ స్కే...

కె. సుబ్బారాయ...

...రైటు రిజిష్టర్డు

పీఠిక.

చిన్నతనము నుండియు నవలలను జదువుటయన్న నా కభిమానము. కొన్ని నవలలం జదివిన పిదప నాకున్న యభ్యాసానముతో నేఁడేనియొక నవలను వ్రాయవలయు నని దలంచి, మోహినీమనోహరము నీనవలను రచించి, ఆంధ్రభాషాసతికొక యలంకారముగా సమర్పించితిని.

ఇది నా ప్రథమ యత్నము గాన వ్యాకరణాది భాషాదోషములిందనేకము లుండవచ్చును. గుణగ్రహణ పారీణులగు చదువరులిందలి తప్పొప్పుల నెఱయించి నాకెఱింగించిరేని, ద్వితీయ సంస్కరణమున సవరించుకొనుటకు సంసిద్ధుఁడనై యున్నాను.

ఈచిన్ననవలను రచించుటలో నాకత్యంత ప్రోత్సాహముఁ గూర్చిన శ్రీ కొచ్చెర్లకోట కామేశ్వరరావు, విస్సా వేంకటరావు, వడ్డాది శేషగిరిరావుగార్లు నాకృతజ్ఞతకెంతయు బాత్రులు.

కేవలము నాసంతోషమునకొఱకు వ్రాసికొనియుండు నీనవలను దాముప్రకటింతుమని గైకొని యనతికాలమున బ్రకటించిన కొల్లపూడి వీరాస్వామి గారికనేక కృతజ్ఞతాపూర్వక వందనము లర్పించుచున్నాఁడను.

1—1—1926
రాజమండ్రి.

ఇట్లు,
జొన్నలగెడ్డ వేంకటసోమశాస్త్రియన్న.

అంకితము.

దైవ మెవ్వరో మానవుల్ దలపలేరు
ఆయువొసఁగుదక్క తదన్యమన్నివిచ్చి
మనలరక్షించు జనకుఁడు మాతృమోఁవను
అట్టియాపుణ్యు ననఘాత్ము నాత్మఁదలఁచి
కృతిసమర్పణ మొనరింతుఁ గోర్కెమీఱ.

గ్రంథకర్త.

సర్వస్వామ్యసంకలితములు ప్రకాశకునవి

ఈ మొదటి యారఫారము టయిటల్ ప్రింటింగు రాజమండ్రి
శ్రీరామాప్రెస్సునందు ముద్రితము.

మోహినీమనోహరము.

౧

సాయంకాలమాఱుగంటలు కావచ్చెను. భానుఁడపరాం బుధిఁ గ్రుంకనుండెను. గాఢాంధకారము నలుదెసల నలు కొనుచుండెను. బొంబాయినగరమున "ఎస్ప్లనేడ్" నంద యొకసుందర సౌధము నంటియున్న యుద్యానవనము నుండిమ హారమగు పరిమళము లీతెంచుచుండెను. మల్లె, మాలతి, మాధవీలతానిలయమైన యారమ్యోద్యానవనమధ్యస్థితచంద్ర కాంతశిలావేదికపై నిరువురు పురుషు లుపవిష్టులయి యుండిరి. వారిరువురును నించుమించుగ సమవయస్కులే. వారు కొంత సేపు వివిధవిషయములను గూర్చి ముచ్చటించి వనమంతయు నిబిడాంధకారబంధురమగుటచేతను ఆనాఁడు "యెక్సెల్సియరు" సినీమాభవనమున ప్రదర్శింపఁబడు "కాళింగమర్దనము"ను జూడఁదలంచియుండుటచేతను వారటనుండి

యిరి.

సినీమా

మాసంబు

బాడుచుండెను. మరియొకఁడు తబలావయి ననుకూలగతిని లయవేయుచుండెను. దీపము లారిపోయెను. తోడనే ముద్దు కృష్ణుని మనోమోహనకరమగు మందహాసవిలసితవదనము ప్రేక్షకులకుఁ జక్షుర్గతమయ్యెను. సభికులందరును కృష్ణుని బాల్యక్రీడలను గాంచి సంతోషింపుచుండిరి. సినీమాభవనము నిశ్శబ్దముగా నుండెను. ప్రదర్శనానంతరము జగన్నాధుని దివ్యవిగ్రహసందర్శనముచేఁ బ్రేక్షకులు ధన్యులయిరి. వారంద రానందహృదయములతో తమతమ సదనముల కేగిరి.

మిత్రద్వయము కూడ గృహోన్ముఖులయి వారింకను సినీమాభవనావరణమును దాటకమునుపే భువనమోహినియగు నొకసుందరి మెరపుమెరసినట్లకస్మాత్తుగ వారికగుపించి యొకయశ్వశకటము నధిరోహించి వెడలి పోయెను. అప్పుడం దొకఁడు తనమిత్రుని విలోకించి "మనోహరా! కాళింగమర్దన మెటులున్నది ?"

మనోహరుడు—శ్యామసుందరా! బాగుగనేయున్నది ... మనదృష్టులను తన వైపున కాకర్షించిన యాయువతి ...ను?

...వక శ్యాప్రవీణయగు పణ్యా

మనో—ఆమెగృహము నీవెఱుఁగుదువా?

శ్యామ—ఏమియిట్లడుగుచుంటివి?

మనో—కారణము రేపు చెప్పెదను. రేపటిమధ్యాహ్నమున నీవు మాగృహమున కొకసారి రమ్ము.

శ్యామ—సరియే! నేనిప్పుడు మాగృహమునకుఁ బోయెదను.

మనో—అవును;నీవు పొమ్ము. నేను వేరొకపనిమీఁద "గిరిగామ"కు పోవలయును.

ఇర్వురును నంతట వేర్వేరు త్రోవలను వెడలిపో
మనోహరు డొకజమీందారుడు. సాలున కాతనికి
15000లు రూప్యములు ఆదాయమువచ్చును. విద్యావ
సుందరపురుషుడు. బలిష్ఠకాయుడు. మరియు సుచరిత్రు
శ్యామసుందరుడు.కుటిలమార్గానువర్తి; ఆతనిమాయాజాలములో మనోహరుడు మత్స్యము వలె చిక్కుకొనెను. శ్యామసుందరునిస్నేహము లభించిననాటినుండియు మనోహరునిస్వభావము సంపూర్ణముగ మారిపోయెను. ఆతనికున్న సద్బుద్ధి నశించెను. శాంతప్రకృతి గంభీరముగ మారెను; పరోపకారతత్పరత నశించి పరకాంతాసక్తిహెచ్చెను.క్రమముగా కొన్ని దినముల కాతడు మద్యపానాదిదుర్వ్యసనాధీనుడై పోయెను; వేశ్యలయొక్క దరహాస చంద్రికావికసితముఖకమలము మనోహరునిహృదయదర్పణమున గాఢముగా [illegible]బడియెను.

మనోహరుఁ డొక భాగ్యవంతుని తనయను వివాహము చేసికొనియెను. ఉద్యానవనసౌధమునం దీతనునివసించుచుండును. భోజనానంతరము మనోహరుఁడీగృహమున కరిగి నిదురించెను. ఆనాటినిదురయంతయు పలవరింతలతోనిండిపోయెను.

౨

పూనానగరమునదయానందసింగనునొక భాగ్యవంతుడు నివసించుచుండెను. ఆతనికి రామనాథలాల్ అనుస్నేహితు డొకఁడుండెను. రామనాథలాల్ మరణించుటకు పూర్వము ...శమపుత్రియగు మోహినిని దయానందునకు నప్పగించి ...పోషణ నిమిత్తము 2000 రూప్యములనిచ్చికొంత ... పత్రము మూలముగ వ్రాసి యిచ్చియుక్తవయ ...వచ్చిన తోడనే ఆమెకు వివాహము గావింపుమని నుడివి యుండెను. ఆతడు లోకాంతరగతుడయి రెండువత్సరంబు లయ్యెను.

మోహిని సుందరి. ఆమెముఖకమల మెల్లప్పుడును మధురమందహాసచంద్రికలతో వికసించుచుండును. పూర్వ మాధుర్యము లామె ప్రతి అంగమునుండియు ప్రకాశించుచుండును.

నేటిదినమున దయానందునినిలయప్రాంగణమున రెం డశ్వశకటము లుండెను. బండివాండ్రు కొంతసామానును మో

దటిబండియం దుంచిరి. రెండవశకటమునందు దయానందుఁడు ను ఆతనిసతీమణి యగుచంద్రివదనయు, మోహినియును గూర్చుండిరి. అశ్వములు శీఘ్రగమనమున బోవుచుండెను. చంద్రివదనవదనము కించిదుదాసీనత గాంచియుండెను. ఏలయన మోహిని యిపుడు శ్వశ్రూగృహమున కేగుచుండెను. దయానందుడు చంద్రివదన నోదార్చి మోహిని కుచితరీతిని బోధించి ఆమెకుచెందవలసిన ఆస్తిసంబంధమగు కాగితములను వప్పగించెను.

ఇంతలో బండ్లు "ఎస్ప్లనేడ్" నందున్న మనోహరుని సదనప్రాంగణమున నిలిచెను. మోహినికి తనప్రాణసఖునిగాంచుదు నన్నసంతోషము గలిగెను.

మనోహరుడు మేడపైనుండెను. దయానందునిజూచి మనోహరుడు క్రిందకుదిగి "ఓహో దయానందసింగుగారా! ఎప్పుడు దయచేసినారు?" అనియెను. దయానందుడు "నేనిపుడే వచ్చితిని. మోహినిని తీసికొనివచ్చితి[illegible]" మనోహరు డాతని నుద్దేశించి సరియే; లెండు భోజనము[illegible]ం" డనియెను.

అంతట దయానందమనో[illegible]లు క్రిందకుదిగి భోజనముఁజేసిరి. భోజనానంతరము దయానందుడు మనోహరునుద్దేశించి మోహినిని ప్రేమతో జూచుచుండుమని నుడివి యానాడే పూనానగరమునకుం బోయెను. మనోహరునకు మోహినిని జూడవలెనను నిచ్ఛలేకుండెను. అవును—ఏల యామెయందీత

నికి ప్రేమయుండును? ఆతనిహృదయ మింకొకని యధీనమై పోయినదిగదా! మనోహరు డంత మేడపయి కరిగెను.

3

మరునాడు మధ్యాహ్నము మూడుగంటలకు శ్యామసుందరుడు మనోహరునిగృహమున కేతెంచెను. ఆతనిముఖావలోకనముఁ జేయగనే మనోహరునివదనమండలమునం దొక మందహాస మంకురించెను. శ్యామసుందరుడొకకుర్చీపై సుఖాసీనుడై 'ఏమివిశేషము'లని మనోహరు నడిగెను.

మనో—ఏమియును ముఖ్యవిశేషములు లేవు. గృహకార్యనిర్వహణమునందును, జమీన్వ్యవహారమునందును, సదానిమగ్నుడనైయున్న నాకేమివిశేషములు తెలియును. విశేషములేమయిన క్రొత్తవి నీవే నుడువవలయు.

శ్యామ—ఏవిషయములనుగూర్చి నీకు వివరములు దెలియవలయును?

మనో—మొన్నటిదినమున సినీమాభవనావరణమునం దగుపించిన సుందరిగృహమెచ్చటనున్నది? ఆమె పణ్యాంగనయని వాక్రుచ్చితివి; నీకెట్లు తెలియును?

శ్యామ—ఆమె లేమింగ్టను పథమునం దొకసుందరభవనమునందు నివసించుచున్నది. ఆమె కొకసోదరుడు గలఁడు. వానిపేరు మోహనలాల్. ఆతడు నాసహాధ్యాయి. కొన్నిమాసములక్రిందట నేనాతనికొరకై వారిసదనమునకుంబోయితిని. ఆతడిపు డీపురమున లేడు.

మనో—ఆమెగాన మెటులుండును?

శ్యామ—ఆమెగాన మనుపమనీయము, అనన్యసామాన్యము. స్వానుభవముమీఁదగాని యిటువంటి మహోత్తరవిషయముల సత్యాసత్యములు తెలియవు. ఒకవిద్యను స్వయముగా పరీక్షించినగాని చెప్పుడుమాటలవలన నెట్లు తృప్తి నొందించగలదు.

మనో—అవును. నీనుడువులు సత్యములు. శ్యామా! నాహృదయము ఆసుందరిగృహోన్ముఖ మగుచున్నది. ఆమె గానమును విని యానందించవలె ననుభావము నాహృదయాకాశమునం దొకతారకవలె వెలుంగుచున్నది. మనమెప్పుడో యువతిని సందర్శించుటకై పోదము.

శ్యామ—ఇప్పుడే పోవుదము.

మనోహరు డంగీకారసూచకముగా శిరమును కదల్చి యిప్పుడేవత్తునని గృహాభ్యంతరమున కేగి కంఠస్నానమాచరించి పరిశుభ్రదుకూలధారియై కరమునం దొకచక్కనివిహారదండ మలముకొని శ్యామసుందరునితో లేమింట్లను వథాభిముఖుడై యరిగెను.

కొన్నినిముసములలో వారిరువురును నిర్మలసౌధము సమీపించిరి. సౌధావరణమునందు సంపంగి మొదలగు లతానికుంజము లచట నుండెను. భవనముచుట్టును ప్రహరీగోడగలదు. వారిర్వురును లోనికరిగిరి. నిర్మలపరిచారకుడగు లాల్

చంద్ హాలుకు మొదటిగుమ్మముయొద్ద చిన్నతిన్నెపై కూర్చుని యుండెను. వీరిని జూచిన యుత్తరక్షణమందాతడు లోనికరిగి తన యజమానురాలికీవర్తమాన మెఱింగించి వెంటనే యాతడు వారిని సగౌరవముగా లోనికిం గొనిపోయి నిర్మలవిశ్రాంతిగా యక మందిరమందున్న సోఫాపై వారి నాసీను లగునట్లు కోరెను.

వా రుపవిష్టులైయుండినగది మనోహరాలంకార సంశోభితమై యలరారుచుండెను. సుప్రసిద్ధ చిత్రలేఖకులచే లిఖితమైన సుందరీసుందరులయొక్క చిత్రపటములు కుడ్యములకుఁదగిలింపఁబడి యుండెను. హంసతూలికాతల్ప మొకటియును, రెండుకుర్చీలును గూడ నుండెను.

హార్మోనియ మొకటియును, ఫిడేలొకటియును నొకప్రక్కగానుండెను. మనోహర శ్యామసుందరు లీ యలంకారములకును, గదియొక్కరమణీయతకును మిగుల నబ్బురమందిరి. "నిర్మల నెపుడు గాంచుదునా" యని మనోహరుఁడువ్విళ్ళూరుచుండెను. శ్యామసుందరుఁడచటనే యున్న నొకగ్రంథమును దీసి చదువుచున్నట్లు నటించుచుండెను; పరిచారకుఁడొకఁడు తాళవృంతమును గైకొని మనోహరశ్యామసుందరులకు విసరుచుండెను. సినీమాభవనావరణమందు చక్షుర్గతమైన నిర్మల మందస్మితవదనము మనోహరుని మనోదర్పణమున నిపుడు ప్రతిఫలించుచుండెను.

౪

మరునాఁడుదయమున మోహిని భగవత్పూజా ర్థకుసుమాన్వేషణార్థమై యుద్యానవనమున కేగి పూలనుగోసి తన్మధ్యస్థితపద్మపుష్కరిణీకూలవిలసితపాలపప్రస్థరముపై నుపవేశనమొనరించెను. ఆమెవదనము చింతాముద్రితమై యుండెను. ఆరణ్యోపవనమునుండి కీరశారికానిస్వనంబులును పరభృతనినాదంబులును కర్ణానందకరముగ వినవచ్చుచుండెను. శకుంతసంతానములకిలకిలారావములును మనోహరగానమును నాకువీనుల కింపుగా లేనటుల కాన్పించుచున్నవి. కొంతవడి కటులనే నుండి మోహిని యిటులాలోచింపదొడఁగెను.

"అకటా! నేనెంతదురదృష్టవంతురాలను! శ్వశ్రూగృహమున కరుదెంచినదాదిగ మనోహరుఁ డేలొకోగాని నన్ను పలుకరించనైనలేదు. కారణమూ గ్రాహ్యమగుటలేదు. నేనేమైన నాయనకపరాధమొనరించితినా? నాపైనాయనకిష్టము లేదా? ఈయన యేదైన దుర్వ్యాపారమగ్నుఁడైయుండెనా? ఇదియును నాపూర్వజన్మకృతపాపఫలమే. నేనిచ్చటకువచ్చినది మొదలు ఎడమొగములతోడ నేసరిపోవుచున్నది. జగన్నాథా! తండ్రీ! నాజీవనమంతయు నిటులనే యుండునా యేమి? నాస్వామి కెన్నడైన నాపై దయకలుగునా? నేనెప్పటికైన స్వామీసౌభాగ్యగర్వితనగుదునా? నాథునివిపరీతప్రవర్తనయొక్క నిజానిజము లరయవలయు. ఇదినాకెటులెంగించెడివారెవరు? అప్పును-

శాంతాజీ కీయనపరివర్తనమందలి రహస్యము తెలిసియుండ వచ్చును. అయినను నాతనినడుగుట భావ్యమైనకృత్యము గాదు. ఎన్నివాళ్ళిటులు జరుగునో చూచెదగాక. అయ్యో! పోవల యు; భగవత్పూజ కాలస్యమగుచున్నది?

అంతట మోహిని లేచి స్నానమాచరించి భగవంతున కుఁ బూవులనారాధించి భోజనప్రయత్నములఁ జేసి హాలు లోనికేగి యొకచోట కూర్చుండెను.

శాంతాజీ బజారునుండియపుడేవచ్చెను. ఆతనికి సుమా రు నలుబదివత్సరములుండెను. ఇరువదివత్సరములనుండి యాత డు మనోహరుని సదనమున పరిచారకుఁడుగానుండెను. ఆతని స్వభావ మత్యధికశాంతముతోఁ గూడియుండెను. మోహిని చింతాముద్రితయై కూరుచుండుటగాంచి శాంతాజీ ఆమెనుద్దే శించి "అమ్మా! నీవు వచ్చిననాటినుండియు నీముఖము విచా రగ్రస్తమై యున్నది. దానినిబట్టిచూడ నీహృదయమునందేదో యొకచింతయున్నదని గ్రహించితిని. అమ్మాయీ! నేను నీకు జ నకసమానుఁడను. పుత్రిక జనకుని సమక్షమున కష్టసుఖముల నన్నిటినిఁ జెప్పునుగదా! నీవణుమాత్రమైనను సంశయింపక నీమనమునందలివిచారకారణమును తెలుపుము. నాశక్తికొలఁ దిగ నీదుఃఖోపశమనమునకై యత్నించెద"నని యెను.

మోహిని నీరవయైయుండెను. చూచుచుండగా నామె లోచనములనుండి అశ్రులహరి ప్రవహింపసాగెను. అపుడామె

తనలో "శాంతాజీ నామమునకే పరిచారకుఁడు. కాని నిజము గా సర్వాధికారములును నాతనివే. మనోహరుని చిన్ననాటి నుండియు పెంచి పెద్దవానినిగాచేసినవాఁడీతఁడేగదా, ఈతనికి నాదురవస్థ నాహృదయసంతాపమును పూర్ణముగ తెలిసినది. నామనమునఁగల సంశయము నీతఁడు నివృత్తిచేయఁగలఁడ"ని తలపోసి మోహిని బాష్పవారిని దుడిచికొని శాంతాజీవైపు వీక్షించి పరిశాంతగంభీరస్వరమున " శాంతాజీ! నిజముగా నీవు నాకు పితృసమానుఁడవు జననీజనకులా నాకు లేరు. ఇఁక సోదరియగు ఇందిరఅన్ననోఆమె ఆకస్మికముగ మటుమాయ మైపోయినది. నిక్కముగ నాజీవితము దుఃఖభాజనమైనది. అట్టి తరి నన్నోదార్చువారెవరు?

శాంతాజీ—మనోహరుఁడు తక్క ఇఁక నెవరున్నారు తల్లీ!

మోహిని—అవునుగదా! అటువంటిసమయమున నా యన నాదెసచూడక నన్నుఁగాంచినపుడు చిరచిరలాడుచు, నొక్కమాఱైనఁ బలుకరించక సదా విచారమగ్నను చేయుచు న్నపుడు నాకెటులుండును? ఇది నాకర్మమా? లేక నాథుఁడే దైన దుర్వ్యాపారములందుఁ దగుల్కొనియెనా?

శాంతాజీ—తల్లీ! విచారింపకుము. అతఁడు సకలస ద్గుణసంశోభితుఁడు; దురదృష్టవశమున శ్యామసుందరుఁడను మాయోపాయవిశారదుఁడగు మిత్రుఁడొకఁడు బాపురించి స

వ్యసద్గుణవిరాజితుఁడగు నీమనోహరుని మద్యపానాది దుర్వ్యసనాలోలునిగ నొనర్చెను. అమ్మా! నీవేమియును విచారింపకుము. అన్యాయము నాశనమునకు మూలకారణము. న్యాయమే శాశ్వతము. నీపాతివ్రత్యప్రభావమే నీనాథునిసద్గుణవంతునిగఁజేయును. ఆతఁడెన్నటికైన తానొనరించిన దుష్కృత్యములకుఁ దగిన పశ్చాత్తాపమొందకపోఁడు. తల్లీ! కొంతకాలమువరకును ఓర్పుతోనుండుము, ఇవి నీకు మంచిదినములు కావు. ఓర్పు సర్వశ్రేయములకును మూలకారము. ఓర్పునకు మించినదేదియును లేదు, ఓర్పులేనివారీప్రపంచమున జీవించుటయేదుస్తరము.

దుఃఖించువారి నూరడించునపుడు సహజముగా మరింతవిచారము కలుగుచుండును. అటులనే మోహినికిపుడు సాగరతరంగములవలె దుఃఖముఁ బొర్లిపొర్లివచ్చెను. కాని హిమబిందువులకంటెఁ జల్లనైనశాంతాజీ వాక్రుచ్చిన శాంతశీతలమృదుమధురవచనములా మెహృదయముననున్న దుర్భరసంతాపమును జల్లార్చెను; ఆతని యమృతమయవాగ్ధోరణి మోహినికత్యధికానందదాయకముగను, హృదయరంజకముగను నుండెను. శాంతాజీ యపుడామెనుద్దేశించి "అమ్మా! నీసోదరి మటుమాయమయ్యెనంటివి. దానిని విశదముగ విన్నవింతువేని వినఁగోరెద" ననియెను. అంత నామె మరల నెప్పుడైన నద్దానినిగూర్చి నుడివెదనని చెప్పి వేరొకపనిమీద గృహాభ్యంతరమున కేగెను.

"అయ్యా! కాఫీతాగెదరా" యని ఇరువురు పురుషులను విలోకించి యొక యువతి పలుకఁగా ఆపురుషులిరువురును నొకేసారిగ చకితులైరి. వారెవరు? మనకు పరిచితులగు మనోహరశ్యామసుందరులే. యువతి నిర్మలయే. మనోహరుఁడా సౌందర్యరాశివదనకమలసుధను తననయనాంజలిచేఁ దనివితీర గ్రోలుచుండెను. ఆమెధరించిన వసనభూషణాదుల యొయ్యారము— చంచలములైన వీక్షణముల భావము—ఇవి మనోహరు నమందానందభరితునిఁగావించెను. అంత నాతఁడు శ్యామసుందరునివైపుచూచెను. ఆచూపునందలి భావమునాతఁడు గ్రహించెను. శ్యామసుందరుఁడంతట నిర్మల నుద్దేశించి "తీసికొనిర"మ్మనియెను. ఆమె అంగీకారసూచకముగఁ దలనూపి, మనోహరునివైపు కీగంటఁజూచి మందగమనయై వెడలిపోయెను. "రసికత్వమున కిదియే మొదల"ని మనోహరుఁడు తలఁచెను.

"శ్యామా! నేను తొందరగా ఇచ్చటకువచ్చితిని. మన మీామెకు ధనమిచ్చినచో భావ్యముగానుండదు. నీవు బజారునకుఁ బోయి ప్రశస్తములైన రెండుచీరలను తీసికొనిర"మ్మని రెండువందలరూప్యముల నాతనికొసంగెను. మిత్రుని వాంఛాపరిగార మూతఁడంగడివీధికిఁబోయెను.

కొన్ని నిముసములు గడచెను. నిర్మల యొకరజతపాత్రిందుగ కాఫీనుంచి రెండుపింగాణీగిన్నెలనుగైకొని యొయ్యారపునడకతో నాగదియందుఁబ్రవేశించెను; ఆమె కాఫీని చల్లా

రపోసి యివ్వగా మనోహరుఁడద్దానిని త్రాగెను. మనోహరుని కోరికపై నామెగూడ కాఫీని ద్రావెను. తరువాత నామె తమలపాకులను కిల్లిగాచుట్టి యాతని చేతి కందిచ్చెను. తాంబూల చర్వణానంతర మామె "పాటపాడుదునా?" యని మనోహరునడుగఁగా నాతఁడు "పాడుము. అందుకొరకేగదా యిప్పుడు వచ్చినది. నామిత్రుఁడగు శ్యామసుందరుఁడు నీవత్యద్భుతముగ గానముఁ జేయుదువని నుడివినాడు. పాడు"మని యెను.

నిర్మల— దేనిమీద?

మనోహరుఁడు—నీకు దేనియందు మిక్కిలి పరిశ్రమ గలదో దానిమీదఁ బాడుము.

నిర్మల—హార్మోనియముపైఁ బాడుదునా?

మనో—సరే! పాడుము.

అంతట నిర్మల హార్మోనియమును మనోహరునికి చేరువగాఁ దీసికొనివచ్చి పారసీకకవిసార్వభౌముఁడగు ఓమరుఖాయం రచియించిన గీతములతోడను, వివిధములగు హిందూస్థానీ కీర్తనలతోడను అరగంట సేపాతనికి పారవశ్యముకలిగించెను. గానముసేయుచున్నంతకాలము మనోహరుఁ డాయువతి సుధామధురవదనబింబమునని మేషనయనుఁడై వీక్షింపసాగెను. ఆ మెఱుఁగల గానవిద్యావైదుష్యమునుఁ గాంచి యాతఁడు హితుఁడాయెను. ఆగానమున నాతఁడు లీనుఁడైపోయెన

గానము చేసినతరువాత నాతఁడామె నుద్దేశించి "ఇఁక చాలు. శ్రమ చెందితివి. మఱియును నీవదనారవిందమునుండి ముత్యములు రాలుచున్నవి. ఇటువంటిపాట నే నిదివరకెచటను వినియుండలే"దనియెను. నిర్మల ముఖముమీఁది చెమటబిందువులను దుడిచికొని "మీరనవలెనని యనుచున్నారు. కాని నన్ను మించినవాళ్లు పెక్కుమంది గలరు"

"ఉండవచ్చును. కాని ఆగానమున మార్దవమాధుర్యములుండవు, కొంతమంది గానము చేసిన హాయిగా నుండదు. నీయనుపమపుణ్యఫలమువలననే నీవు గానకళాప్రవీణవైతివి."

మనోహరుని నుడువు లామెకు క్రొత్తవిగా దోచుటలేదు. ఇంతలో బజారున కరిగినశ్యామసుందరుఁడే తెంచెను మనోహరుఁ డంతట నొకతాంబూలమునందు నూరురూప్యముల నుంచి శ్యామసుందరుఁడు తీసికొనివచ్చిన రెండుచీరలను బహుమతిగా నిచ్చెను. కాని, యుండఁల కామె నిరాకరించెను తుట్టతుద కామెమనోహరుని బలవంతముమీఁద నాబహుమానమును స్వీకరించెను.

సంధ్యాతిమిరములు దిగంతముల నాక్రమించుకొనుచుండెను. ఆకసము మేఘాచ్ఛాదితమై యుండెను. వీధులన్నియు విద్యుద్దీపములతో నిండి అధిక కాంతితోఁ బ్రకాశిం

... చాలసేపయినదే!" అనుచు మనో

... గాంచి "మరల తెమ్ముదివ్య

దర్శన మెప్పుడు? " అనియడుగఁగా మనోహరుఁ డనుదినమును వచ్చుచుండునని పలికి గృహోన్ముఖుఁడయ్యెను.

మార్గమధ్యమున శ్యామసుందరమనోహరు లిటుల సంభాషింపసాగిరి "మనోహరా! నిర్మల గాన మెటులున్నది?"

"అత్యద్భుతముగా నున్నది. ఆదివ్యగానమున నేను తన్మయుఁడనైతిని"

"మరల నామెగృహమున కెపుడేగెదవు?"

"అనుదినమును"

"రేపుసాయంసమయమున మీగృహమున కరుదెంచెదను. గంగారాముఁడును జయసింగును కూడ వచ్చెదరు. వారధితీరమునకు వాహ్యాళి వెడలుదము"

"సరియే! అటులనే గావింతము"

అంతట వారిరువురును వేశ్యారుతోవల తమనివాసముల కేగిరి.

౬.

పూనానగరమున పిన్నెసు వథము నందున్న యొక సుందరసౌధము నద్దెకుఁబుచ్చుకొని సుధాకరుఁ డనునొకధనశాలి వసియించుచుండెను. ఆతఁడుసుందరపురుషుఁడు. గౌరవర్ణుడు. కొంచెము పొట్టి; లోచనములు విశాలములు కురుచనై, మృదువులై,

ఆతని వయసు సుమారిరువదిరెండువత్సరము లుండవచ్చును; అనుదినమును వార్తాపత్రికలు మహాకవులు రచియించినగ్రంథములు మున్నగువాటిని చదువుకొనుచు కాలముఁ బుచ్చుచుండెను. తలిదండ్రు లాతనిబాల్యావస్థయందే మరణించిరి.

రామనాథలాలును, మోహినిని, సుధాకరుఁడు బాగుగా నెఱింగి యుండెను. మోహినీ సుధాకరులిరువురును చిన్నతనమునం దొకచో నాడుకొని, యొకచో చదువుకొనుచుండెడివారు. ఒకే వృంతమునందలి రెండుగులాబీపుష్పముల వలె వారుండెడివారు. వారిచిన్ననాటిచెలిమి క్రమముగా శుక్లపక్ష చంద్రుఁడు దినదినాభివృద్ధి నొందిన ట్లనురాగముగాఁ బరిణమించెను. ఆయనురాగము రామనాథలాలున కంగీకారమయ్యెను. కొన్నిదినములైన తరువాత వివాహముఁ జేయుటకై సంబంధము స్థిరపడియెను. కాని, అకటా! రామనాథలాలును మృత్యుదేవత తన గర్భకుహరమునఁ బెట్టుకొనియెను. రామనాథలాలుని మరణానంతరము మోహిని దయానందునిగృహముననే వసించుట తటస్థించెను. ఈయాకస్మిక సంఘటనము మోహినీసుధాకరుల ఎడబాటునకును, మోహినీమనోహరుల పరిణయంబునకును కారణమయ్యెను. ఏలనో కాని దయానందునికి మోహినీసుధాకరులకు వివాహము సేయ నిష్టము లేకుండెను.

మోహినీలాభమునుండి వంచితుఁడైన నాటనోలె సుధాకరుఁడు మనస్స్థిమితములేక, పెండ్లిచేసికొనక చాలకాలము గడపెను. కొంతకాలమున కాయిందువదనముఖారవింద మీతనిహృదయఫలకమునుండి యదృశ్యమయ్యెను. మోహినివంటి సౌందర్యవతి లభింపమిఁజేసి సుధాకరుఁడానాఁటినుండియు బ్రహ్మచర్యమునే నెఱపుచు, తగినబాలికనుఁ బెండ్లియాడుటకై ప్రయత్నించుచుండెను. అపుడపు డింకను మోహినివదనపద్మ మీతనిభావసరోవరమున గోచరించుచుండెడిది. అట్టి సమయములయందు సుధాకరుఁ డిదివరలో తానును, మోహినియు నానావిధసుగంధపుష్పతరులతాదులతో నిండిన యుద్యానమందు ముచ్చటగ నాటపాటలలో మునిఁగి తేలుచు, కాలక్షేపార్థ మపుడపుడు చతురంగము నాడుచు సదా యానందించుచుండ టాదిగాగలవిషయములన్నియును స్ఫురణకుఁదెచ్చికొని యానందించుచుండును.

మోహిని మనోహరునకుఁ బాణిగ్రహణవిధి లబ్ధమైన నాటినుండియు సుధాకరుఁ డామెయందలి మోహమును వీడి సహోదరిగా భావించుచుండెను. అయినను నేను మోహినిని నా చిన్ననాటిచెలిమికత్తెను వీక్షింపవలయునని యాతని కభిలాష జనించెను.

మరునాఁ డరుణోదయసమయమున మోహిని మధురవదనసందర్శనోత్సుకమానసుఁడై సుధాకరుఁడు బొంబాయినగ

రాభిముఖుఁడై వెడలిపోయెను. నిరంతరమదిరాదేవతోపాసకుఁడగుమనోహరుఁడింటలేడు, శాంతాజీ హాలునం దొకచో గూరుచుండి తంబాకుసేవించుచుండెను. శాంతాజీసుధాకరు లిరువురును చిరపరిచితు లగుటఁజేసి వారిరువురును ప్రథమమున కుశలప్రశ్నాదిక మొనరించుకొనిరి. సుధాకరునికంఠధ్వనిని విని మోహిని యీవలకరుదెంచెను. సుధాకరునిఁ జూడఁగనే యామె యపరిమితానందభరితయయ్యెను. అంత నామె "ఓహో! సుధాకరుఁడా! ఇన్నినాళ్లకు నేనీనగరమునం దుంటినను విషయము జ్ఞప్తికివచ్చినదికాబోలు. దయానందుఁడును చంద్రవదనయు కుశలముగనున్నారా? నీవు వివాహమాడితివా?" అని యడిగెను. అపుడు వారీవిధముగ సంభాషించిరి.

"ఇంతవరకును కొన్నికారణములచే నిన్ను చూచుటకు రానయితి"

"ఆకారణములేవి?"

"నామనసున శాంతి యణుమాత్రమైన లేదు, ఆపైన గృహకృత్యములన్నిఁటిని నేనే నిర్వహించుకొనవలయునుగదా?

"నీకింకను వివాహము కాలేదా?"

"లేదు"

"ఏల"

"తగినబాలిక యెచ్చటను దొరకుటలేదు. మనోహరుఁడెచ్చట?"

"వినోదమువిరమున——"

ఇట్లనుచుండఁగ నేనా మెకంత యు యుద్ధమైపోయెను. ఆమె వదనము కృంగిపోయెను. ఈమార్పు నాతఁడు వలోకించి "మోహినీ! ఏలయిటులుంటి"వని యడిగెను.

"చిత్తశాంతి లేక"

"కారణము?"

మోహిని నీరసమైయుండెను. ఆమెను శాంతాజీవలన మనోహరుని విచిత్రపరివర్తనమంతయు తెలిసికొనినను, సుధాకరునకు దాని నెఱింగింపవలయునని యభిలాషలేకుండెను. విశేషశేముషీవంతుఁడగు సుధాకరుఁ డివియన్నియుఁ గనిపెట్టలేకపోలేదు. మోహినిహృదయమున దురంతచింత యున్నదని యు తత్కారణమును తెలుప నామెకిష్టము లేదనియు నాతఁడు గ్రహించెను. అంతట నాతఁ డామెనుజూచి "మోహినీ! నేను పిలగునెడల మరల వచ్చెదను. మనోహరుని నొకపర్యాయము కలసికొని మాట్లాడవలయును. ఆతనిఁజూచిచాలదినములైనది. బజారున కొంతపనియున్న" దని లేచి వెడలిపోయెను.

శాంతాజీ యాతని ననుగమించెను. మోహిని దీర్ఘ నిశ్వాసమును విడిచి గృహాభ్యంతరమునకుఁ బోయెను.

౭

మరుచటిదివసము సాయంకాలము నాలుగంటలగునప్ఠికి శ్యామసుందరుఁడు గంగారామజయసింగులతో నేతెంచె

న. మనోహరుఁడు వారందరితోడను గలసి యొకయశ్వశకట ము నధిరోహించి సముద్రతీరమున కేగిరి. తీరమున మనోజ్ఞ ములగు నుపవనములు చాలగలవు. అచ్చటనే యొకసమప్రదే శమున నున్నతమును విశాలమును నగు నొకయారామమందిర మున వారు కూర్చుండియుండిరి.

అపుడే యొకచిన్ననావ తీరమునకు వచ్చుచుండెను. ఆనావికుని మనోహరుఁడు బిలిచెను. ఆతఁడు సమీపింపఁగనే "మమ్ములను కొంతదూరము నీనావపై తీసికొని పోయినచో నీకు రెండురూప్యములనొసఁగెద" ననిన విని యాతఁ డంగీ కరించి వారిని నావపై నెక్కించికొని వారందరకును నానంద ముకలిగించుటకై శక్తికొలఁది నావను నడపుచుండెను. నావ రాజహంసవలెఁ బోవుచుండెను.

సంధ్యారాగపుటీరెండ—సాగరతరంగమాలికలగా నము—ఆస్నిగ్ధసైకతసుందరస్థలములు—ఇవియన్నియు మ నోహరునిహృదయమున నొకమధురసుందరావేశము సంచార మొనర్చుటకై తోడుపడెను. ఆతఁ డామనోవేగమును సంవర ణ మొనర్చుకొనఁజాలక ఆనందపూరితనయనుఁడై తనమిత్రు నిఁగాంచి "గంగారామా! ప్రకృతిసౌందర్య మెటులున్నదో చూడు" మనియెను నిరంతరపరభాగ్యోపజీవులును, పరధనా కాంక్షులును, దురాశాపరులు నగు వారికీప్రకృతిసౌందర్యవర్ణ నలు కావలయునా? అంతట జయసింగు "మనోహరా! మన

ము చాలదూరము వచ్చితిమి. ఇంకను తిరిగిపోకున్నచో, మనము చాలచిక్కు పడవలసివచ్చును. రాత్రి పైకరాకముందె” మనియనఁగా మనోహరుఁ డాకసమువంకచూచెను. మేఘములు రక్తవర్ణముఁ దాల్చెను. పశ్చిమాద్రినున్న లోకబాంధవుఁ డస్తమించెను. సుధాంశుఁడు మెల్లగతొంగిచూచుచుండెను. మనోహరునియాజ్ఞ ననుసరించి కర్ణధారుఁడు నౌకాగమనమును మరల్చెను.

కొంతసేపటికి వారు తీరమునకుఁ జేరుకొనిరి. నావికునకు మనోహరుఁడు జేబునుండి మూఁడురూప్యముల నిచ్చెను. గోళాకారముగనున్న యారజితఖండములు తనకరమునందుఁ బడగనే, బీదవాఁడగు నానావికుఁడు మందహాసవదనాంబురుహుఁడై తనగృహమునకేగెను. మిత్రులందరును భోజనానంతరము సమావేశమగుటకు నిశ్చయించుకొని వేర్వేఱుత్రోవల నేగుచుండిరి.

కృషికులు తమ గోసమూహముల నిండ్లకుఁ దోలుకొనిపోవుచుండిరి. గోపాలకులు దమకిచ్చవచ్చిన తెఱంగున కల్లబొల్లిగీతములఁ బాడుచు పోవుచుండిరి. ఆహారార్థమరిగిన పక్షిసంతతులు తిరిగి తమ గూండ్లకేగుదెంచి ఆనందమున మనోహరముగా గానముసేయుచుండెను.

మనోహరుఁడు నౌకావిహారవిశేషములఁ దలంచుకొనుచు సంతోషస్వాంతముతో నింటికేగుచుండెను. మార్గమధ

మున వాతనిహృదయసీమయందు తన ప్రాణాధికప్రియయగు నిర్మలయద్వితీయమూర్తి గోచరించెను. ఆక్షణముననే యాతని మేను పులకరించెను. అంత నాతఁడు తనలో "అయ్యో! ఆవి వ్యవనమును సందర్శించి రెండుదినములైనది. రేపటిదినముననై న నచ్చటకు విధిగా పోయితీరవలయును. మరునాడే వచ్చెద నని చెప్పియుంటిని. ఆమె ఏమనుకొనునోగదా" అని యనుకొనుచుండగనే గృహము సమీపించెను. అపుడొకవేడినిట్టూర్పు విడిచి మనోహరుఁడు లోనఁబ్రవేశించెను.

* * * * *

ఆదినమున వంటలక్క జ్వరపీడితయై యుండుటచే, మనోహరుని గృహమునకు రాలేదు. అందువలన సరళహృదయయగు మోహినియే వంటచేసెను. మనోహరుఁడు లోనికిరాగనే కొంచెము మద్యమును సేవించి విశ్రాంతిమందిరమునఁ గూర్చుండెను. మోహిని భర్తకు పాదప్రక్షాళనార్థమై నిర్మలోదకపూరితకలశమును దీసికొని, భర్తయున్నగదిద్వారము పొంత నిలుచుండెను. మనోహరుఁడు లేచి పాదప్రక్షాళనమాచరించి తదనంతరము కాలుసేతులు తువ్వాలుతోఁ దుడిచికొని భోజనశాలకరిగెను.

మోహిని భోజన మాయత్తపరచెను. అంత నాతఁడు "నేఁడు వంటలక్క రాలేదా?" యని యడిగెను.

మోహిని—రాలేదు.

మనో—ఏల?

మోహిని—ఆమె జ్వరపీడితయై యున్నది.

మనో—నీవు భోజనముఁ జేసితివా?

మోహిని— లేదు.

మనో—నీవును వడ్డించుకొనుము.

మోహిని నీరవయై, అధోముఖియై యుండెను; అది గాంచి మరల మనోహరుఁడు వడ్డించుకొనుము. «ఏల యట్లూరకుండెద» వనెను. మోహినిగూడ భోజనము సిద్ధముచేసికొని పీటపైఁగూరుచుండెను. ఇరువురును భోజనమునకు పక్రమించిరి. మనోహరుఁడు మోహినిని తిలకించెను. వెంటనే యాతఁడా శ్చర్యాన్వితుఁ డయ్యెను. సదా కాంతిహీనమై, విచారగ్రస్తమై యుండు యామెముఖకమలము మధురదరహాసచంద్రికావికసితమైయుండెను. మఱియు నేతత్కారణ మాతఁడు పలికిన, నాదరపూర్వకములైన వచనములే యని యాతఁడు గ్రహించెను.

సుందరమగునామెవదనము—పరిపుష్టినందిన శాహువు లచాలనను—విశాలములై సోగలుతీరిన కనులు—తప్తకాంచనసన్నిభమగు దేహము—మృదువులై, కృష్ణవర్ణవిరాజితములై దీర్ఘములైయున్న కుంతలములు—ముకురసన్నిభమై తళతళ మెరయుచున్న చెక్కిళ్లు—గల యామె దివ్యమూర్తిని చూడగనే మనోహరుఁ డానందసాగరతరంగములపైఁ దేలియాడెను.

భోజనానంతరము వారిరువురును తాంబూలచర్వణము గావించిరి. అపు డాతఁడు "మోహినీ! నీవు వచ్చినదిమొదలు నీతోడ నొక్కమారైన మనసారఁ బల్కలేదు. ఇందులకు నీవేమియు వంతనొందకుము. నీకేమి కావలయునో తెలుపుము. అవియన్నియును తెచ్చిపెట్టెదను. బయట మిత్రులందరు వేచి యున్నారు. వారితో కొంచెమునే పానందముగఁ గాలక్షేపముఁ జేసివచ్చెద. నీవు నిదురపొ"మ్మని యొకపరి యామె యధరమును చుంబనముఁజేసి వెడలిపోయెను.

ఆతనిపలుకులన్నియు మద్యపానమత్తతచేఁ బలికినవని యామె తలఁచి గృహకృత్యనిర్వహణానంతరము గాఢనిద్రాసక్త యయ్యెను.

రెండుమాసములు గడచెను. నిర్మలామనోహరులయనురాగలతవృద్ధినొందెను. మోహిని నిరంతరము దుస్సహదుఃఖపరవశయై కృశాంగినియగుచుండెను. అనుదినమును నిర్మలగృహమును మనోహరుఁడు సందర్శించుచుండెను. గడచిపోయిన మాసద్వయాంతమం దీతఁడామెకు పలువిధములైన సుందరములగు వస్త్రాదులను, అత్యధికమూల్యాభరణములను గొనియిచ్చెను. ఇవియన్నియు నామెకు తెలియుచుండెను. ఎల్లవేళలందును ఆమె వ్యాకులితచిత్తయై, ఆహారాదులనురోసి తన పతి దుర్వ్యసనములనుండి విముక్తుఁడగునటు లొనర్పుమని యామె రమేశుని వేడుచుండెను.

నాఁడుకూడ మనోహరుఁడు భోజనానంతరము నిర్మల గృహమున కరిగెను. మోహిని హాలుసంమునఁ గూర్చుండి సుప్రసిద్ధమహారాష్ట్రకవిచంద్రుఁడగు జోహారుజీ రచియించిన "మానవప్రకృతి" యను గ్రంథరాజమును చదువుకొనుచుండెను. ఆగ్రంథరాజమందలి కొన్ని పరిచ్ఛేదము లామెకు హృదయశాంతి కలిగించుచుండెను. ఒకప్రకరణమున పరకాంతాసక్తుఁడగు పురుషునిప్రకృతి—ఆతనిసతీమణి పొందు దుర్భరహృదయవేదన చక్కఁగా వర్ణింపఁబడియెను. ఇంతలో శాంతాజీ యేతెంచి "అమ్మా! మనోహరబా బెచ్చట?" అని యడుగఁగా నామె "భోజనానంతరమే వారు దయచేసినా" రనియెను.

"అమ్మా! నీవు చదువుచున్న దేమిటి?"

"ఇది మానవప్రకృతి యనునొకగ్రంథము"

"తల్లీ! నీసోదరిచరిత మెప్పుడైనఁ జెప్పెదనంటివి. ఇపుడు చెప్పవీలగునా?"

"శాంతాజీ! చెప్పుటకేమియును కష్టము లేదుగాని యది మరల జ్ఞప్తికిఁ దెచ్చుకొనినచో నాకెక్కుడు విచారము కలుగును."

"పోనిమ్ము. మఱియెప్పుడైనఁ జెప్పుదువుగాని"

"అక్కర లేదు. ఇప్పుడే చెప్పెదను"

"పూనానగరమున పిన్నెసుగోష్ఠమందు మేము కాపురముండెడివారము. ఇందిర నాసోదరి; ఆమెయు నేనును కవలపిల్లలము. మేమిరువురమును నొకచోనున్న యెడల మమ్ము నెవరును గుర్తుపట్టజాలరు. నేనును, సోదరియగు ఇందిరయును, జననీజనకులును, రెండేండ్లక్రిందట నొకతూరి వివాహార్థమై బంధుగులగృహమునకు హైదరాబాదు పోవుచుంటిమి. ధూమశకటము చాలవడిగఁబోవుచుండెను; ముందుగా కొంత దూరములో రైలుబద్దెలసీలలను కొందరు దుర్మార్గులు తొలగించిరి. సీలలు లేకపోవుటచేతను, పొగబండి వేగమధికముగుటచేతను, రైలుబండి హఠాత్తుగ పట్టాలనుండి తొలఁగి క్రిందఁబడిపోయెను. మేమందరమును స్మృతిహీనులమైపోతిమి.

నాకుఁ జైతన్యము కలుగునరికి మేమందరము యథాప్రకారముగా నొకరైలుస్టేషనుదగ్గఱనుంటిమి; మాజనకుని ఫాలభాగమునుండి రక్తము ప్రవాహము గట్టుచుండెను. అచ్చటనే మాజననిగూడ నుండెను. ఆమెపై నొకవస్త్రము కప్పఁబడియుండెను. మాబండియందెవరో యుండిరి. ఆలోచించగా మరియొక క్రొత్త ఆవిరియంత్రముఁదెచ్చి రత్నము ముమ్మున పడిపోయిన రైలుపెట్టెలను పైకెత్తి వారికేదో విధమున నందరను పెట్టెలలో నెక్కించి తీసికొనివచ్చియుందురని గ్రహించితిని. మాజనకుఁడు ఖిన్నవదనుఁడై యుండెను. నేనప్పుడు "నాన్నా! అమ్మలేవలేదా" యని యడిగితిని.

ఇంతలో నొక్కొక్క రైలుపెట్టెను పరీక్షించుచు నొక వైద్యుఁ డరుదెంచెను. ఆతఁడు మాజననిని గాయములకుఁ గట్టుకట్టి మాతల్లిపై నున్న వస్త్రమును తొలఁగించెను. కోడనే డాక్టరుజీముఖము నిస్తేజమైపోయెను. అతఁడు నిశ్చేష్టితుఁ డయ్యెను. నేనిదిగాంచి మాజననివైపుచూచితిని. అబ్బా! ఏమి యాభీకరదృశ్యము! ఆమెకంఠమంతయు నలిగిపోయెను. ఆమెధరించినవసనము రక్తధారావృతమై యుండెను. ఆమెమరణించియుండెను. మాతండ్రికిఁగూడ దుఃఖము సముద్రతరంగములవలెఁ బొర్లిపొర్లివచ్చెను. పెనుగాలికి మహాసముద్రము వోలె నాహృదయ మొక్కమారుగ సంక్షోభించెను. చుట్టు నున్న రోగులు మాస్థితిని జూచి మిక్కిలి జాలినొందిరి. ప్రతివారికిని గాయములు తగిలెను. ఎటుచూచినను నేడ్పులే వినవచ్చుచుండెను. ఆబీభత్సజనకదృశ్యమును నేను చూడజాలనైతిని. అవిరళాశ్రులహరి నానేత్రములనుండి ప్రవహింపసాగెను. ఇంతలో సాయంత్రమయ్యెను. క్షుత్పిపాసలు నాకధికముగనుండెను. అపుడే నాకు మాయిందిర జ్ఞప్తికివచ్చినది. నేను భయకంపితహృదయుఁడనై 'నాన్నా! ఇందిరేదీ" యని యడిగితిని.

మాజనకుఁడులికిపడెను. పరికించఁగా నిందిర యచట లేకుండెను. దుస్సహదుఃఖపూరితహృదయుఁడగు నాతండ్రికీ వాక్యము శరాఘాతమువలె నాటెను. కేకవేయుటకుఁ గూడ

నాయనకు శక్తిచాలకుండెను. మెల్లగా నాతఁడు "ఇందిరా! ఇందిరా!" అని కేకవైచెను. అది యెవరికి వినబడును? ఎవరు వినిపించుకొందురు? పెక్కుమంది మావలెనే తమప్రజనములఁగోల్పోయి విచారించుచుండిరి. నాకపుడు పరిమిత దుఃఖము కలిగెను. నేను బిగ్గరగా నేడువసాగితిని. నన్నోదార్చుటయే మానాయనకు మిక్కిలి కష్టమయ్యెను. మాతండ్రి బండిదిగి "ఇందిరా" యని కేకవైచుచు పొగబండినంతను చుట్టుతిరిగి వచ్చెను. కాని లాభము లేకపోయెను. మేమంత మాజననిమృతకళేబరముతో నొకబండినెక్కి మాబందుగులగృహమునకేగితిమి. వారును మాదుస్థితి కధికముగా వగచిరి. ఆనిశీథసమయమున మాతండ్రి బంధుసహాయమున మాజననిదహనక్రియలను నెఱవేర్చెను.

ఆమరుచటిదినముననే మేము విచారపూరితమానసులమై పూనా కేగితిమి. నాటినుండియు మాజనకునిశరీరమున రుగ్మతజనించి యాయనస్థితిని నిలుపుగావించెను; సతీపుత్రికా వియోగమున నాతఁడు సైపఁజాలక నిరంతరము చింతాంబుధిమగ్నుఁడై పర్యంకముపైఁబడియుండి, గృహసంబంధములగు వ్యవహారములనైన నేమియుఁజూడక కాలముఁ బుచ్చసాగెను. మనోవ్యాధికి మందులేదని పెద్దలు నుడువుదురుగదా. కొన్నాళ్ళయినతరువాత నాయనకు జ్వరము సంభవించెను. అనేకఘనవైద్యులను బిలిపించి ఔషధసేవ చేయించితిమిగాని మా

ప్రియత్నములన్నియు నిష్ఫలములయ్యెను. నన్ను మాకు దూరపుబంధువుఁడగు దయానందునకు నప్పగించి మాయమ్మను గాంచుటకై స్వర్గమునకుఁ జనియెను.

అప్పటినుండియు జరిగినవిషయములన్నియును నీకువిదితము లేగదా!" యని మోహిని తనదుఃఖభాజనచరిత్రను ముగించునపి కామెలోచనము లశ్రుభరాక్రాంతములయ్యెను. బాష్పధారలామెయురస్థలమును దడిపివైచెను. శాంతాజీయపుడామెనుద్దేశించి "అమ్మా! నీజీవితమున నిటువంటి ఘోరసంఘటనములుతటస్థించెనని తెలిసియున్నచోనడుకగపోదు నేతల్లీ! విచారింపకుము. అదియంతయు విధిలిఖితము, మానవులు దైవోపహతులైనపుడు కీడుపైఁగీడకస్మాత్తుగ కలుగుచుండునుగదా" అనియెను. అంతటమోహిని తనవిచారము నాపుకొనఁజాలక మేడపైకేగి పర్యంకముపైఁబరుండి యటులనే విచారించుచు గాఢనిద్రాపరవశయయ్యెను.

౬

"తలుపు తెరువుము"

"ఎవరువారు?"

"నేను"

"వచ్చుచున్నాను." అనుచు నొకయువతి గృహద్వారమును దెఱచి యటనున్న పురుషునిఁగని "మీరా! ఎవరోయనుకొంటి" నని యాపురుషునికరముఁ దనకేలఁగొని యొయ్యారి

పునడకతో తిన్నగా గృహాభ్యంతరమున కేగిరి. అంతవారిరువురును మరల తమగృహమునంటియున్నరమ్యోద్యానవనముం జొచ్చి యందున్నసరోవరము చెంతనే యొకపాలరాతిస్థరముపై నుపవిష్టులైరి. సాయంసమయము గడచిపోయెను. చిరువెన్నెల దిగంతముల నావరించెను. మనోహరములగు బాలచంద్రునికిరణము లాయువతీయువకుల సుందరవదనములపైఁ బ్రసరించుచుండెను. నానావిధపరిమళకుసుమతరుసంతతులతో నిండిన యాయుపవనమునుండి సుగంధసంయుత మైనమందమలయానిలము వీచుచు వారిహృదయములను రంజింపఁజేయుచుండెను.

వనమే మనకు హృదయాహ్లాదకరము. ఆవివిధవర్ణపుష్పలతాదులే ఆనందదాయకములు. పుష్పసుగంధము లే మనోరంజకములు. వీనికిఁదోడుగ వెన్నెల అచ్చటిసరోవరమునందలి వినిర్మలశీతలజలంబున వీరివిమలకాంతులు ప్రతిఫలించుచుండెను. మలయమారుత మల్లనల్లన నామెవదనపద్మముపైఁ బడుచున్నముంగురులను చేలాంచలమును జలింపఁజేయుచుండెను. అపుడాయువకుఁడా యువతినుద్దేశించి "నిర్మలా! ఒకగీతమును పాడు" మనియెను. ప్రియునివాంఛాప్రకారమే యామె యుందుఃకియ్యకొని రెండుగీతములను పాడెను. ఆసరోవరతరంగధ్వను లామెగానమునకు మృదంగమువలెఁ లయ వేయుచుండెను. మలయమారుతము శృతిగానుండెను......

ఆమనోహరగీతములు వినినంతనే మనోహరునిమానస

మానందపరిపూర్ణమయ్యెను. అపుడాతఁడు ప్రముదితచిత్తుఁడై ప్రియాపరిష్వంగసుఖాబ్ధియం దోలలాడెను. అంతనాతఁడు "నిర్మలా! వేగముగాపోయి మేడమీఁదగదియలమూరునందున్న సురాపాత్రను తీసికొనిరమ్ము. రెండుగ్లాసులు కూడ తె"మ్మని యనఁగా నామెవాటినిఁదెచ్చి యిచ్చెను. అంత నాతఁడధికోత్సాహమున నాపాత్రనందుకొని ఒకగ్లాసునిండుగా మద్యమునుపోసి దానిఁ ద్రావెను. ప్రియునిబలవంతమున నామెకూడ కొంచెము మద్యము సేవించెను. మనోహరునికి మత్తుహెచ్చెను. అంత నాతఁడామెను గాంచి "నిర్మలా! బాగుగా త్రాగితివా?" యనిప్రశ్నించెను.

"త్రాగితిని"

"ఎటులున్నది?"

"చాలరుచిగనున్నది"

"ఇంకనుగొంచెము సేవించెదవా?"

"వద్దు వద్దు"

మనోహరుఁడింకను మద్యమును ద్రావి "నిర్మలా! ఈ సురాపానమహిమ నెవరువర్ణింపఁగలరు? ప్రజలు సురాపానముచేయువానిని నిందింతురు. వారు నిజముగా బుద్ధిహీనులే సుమా! సుర-ఆహా! ఏమి యీపదముయొక్క మాధుర్యము! దానిమహిమ మద్యపాననిషేధముఁ జేయుమని బోధించువారికనుమాత్రమైనఁ దెలియదుసుమా! సురలు సేవించుటచేతనే గదా దీనికి సుర యనునామము కలిగినది! ఆహా మహిమాన్వి

తు లగుదేవతచే యీసురను గ్రోలుచుండ మనము వారిననుస రించుటతప్పా? నిశ్చయముగ నందిసుమంతైనదోసము లేదు; ఆహా! ఏమిదీనిమహాత్మ్యము? వ్యాకులచిత్తుండగు పురుషుండా కింతమద్యమును సేవించిన వానికింగల విషాదకారణ మూ మరు క్షణములోఁబటాపంచలగునుగదా! సురాపానముఁజేయునను జూడు నిక్కముగ ధన్యుండే. కాలక్షేపముఁ జేయలేనివానికిది కాలక్షేపకారణము. పూర్వజన్మసుకృతమువలననేగాని యిట్టి వంటిబుద్ధి కలుగదు. నిర్మలా! మరికొంచెమిమ్ము. ఆహా! మ ద్యము-సేవించె-దవి-మ్ము-ని-ర్మలా—యనుచు మనోహరుఁ డున్మత్తుండై చైతన్యవిహీనుండై క్రిందఁబడిపోయెను.

ఇది గాంచి నిర్మల భయకంపితగాత్రియై ఆకులస్వర మున "లాల్‌చంద్! వేగముగా రమ్ము." అని కేక వేసెను. వెం టనే లాల్‌చందరుదెంచి "అమ్మా! ఏమిసెల"వని యడుగఁగా నామె మనోహరునిపై వ్రాగుళ్లినిర్దేశ మొనర్చెను. అతఁడది గ్ర హించి మనోహరుని లేవనెత్తి గృహాభ్యంతరమునకుఁ దీసికొని పోయి యొకగదియం దున్న పర్యంకముపైఁ బరుండబెట్టెను. నిర్మల భయకంపితహృదయయై మరియొకగదియందు మనో హరుని విచిత్రచర్యనే దలఁచుకొనుచు నిద్రానిసక్తయయ్యెను.

మరుచటిదిన ముదయముననే మనోహరుఁడు నిదుర నుండి మేల్కాంచి కాలకృత్యనిర్వాహణానంతరము కాఫీద్రాగి మేడపైగదిలోఁ బ్రశాంతచిత్తుండై వార్తాపత్రికను జదువుచు

నుచు గూర్చుండియుండెను. కొంతసేపటికి నిర్మల యేతెంచి మనోహరునిఁజూచి హాస మొనరించుచు గతదినము రేయి యుద్యానవనమునం దాతఁడొనరించినవిచిత్రమును ఒకటికి రెండుకల్పించి చెప్పగా నాతఁడునవ్వి "నిర్మలా! నిన్నటిరేయి నే నమితముగా సురనుసేవించుటవలననే యట్టిగతి సంభవించినది. లేకపోయిన నీవిచిత్ర మంత దారుణముగఁ బరిణమింప" దనియెను.

అంతట మనోహరుఁడులేచి "నిర్మలా! గృహమునకుఁ బోయివచ్చెదను. నిన్నసాయంకాలము మొదలుగ నిప్పటివర కిచ్చటనే యుంటిని. నేను నిన్నటిదినమున నాహారమునుభుజించలేదు. గృహమునందిపుడు మహాకల్లోలముగ నుండు"నని నుడివి యాతఁడు గృహోన్ముఖుఁడయ్యెను. నిర్మల గతించినరేయి తనప్రియుఁడగు మనోహరుఁడు వర్ణించినసురాపానవర్ణనమునే తలఁచుకొనుచు కడుపుచెక్కలగునట్లు నవ్వుకొనుచు నిలయద్వారమును బంధించి లోనికేగెను.

౧౦

సుధాకరునితో శాంతాజీ మనోహరుని విచిత్రప్రవర్తనమంతయు నుడివెను. అది విని సుధాకరుఁ డధికముగా విచారించెను. సుధాకరుఁడు శ్యామసుందరుని నెఱింగియుండెను. శ్యామసుందరునికుటిలప్రవర్తనమునకు సుధాకరుఁడు మిగులవిచారించి మనోహరుని సత్ప్రవర్తనాశీలునిగఁ జేయుటకు దృఢ

ముగా సంకల్పించుకొనియెను; మనోహరసుధాకరులిరువుర కును పరిచయముండెను. ఆనాఁటిరేయియే వచ్చెదనని నుడివి సుధాకరుఁడు కొన్ని కారణాంతరములచే, పూనానగరమునకుఁ బోయి పదిదినములైనతరువాత నేతెంచెను. అప్పటికి మనో హరుఁడింటనుండెను; మనోహర సుధాకరులిరువురును గొంత సేపు వివిధవిషయములఁగూర్చి సంభాషించిరి. అంతట సుధా కరుఁడు లోనికేగి మోహినితో రెండునిముసములు సంభాషిం చి వెడలిపోయెను.

సుధాకరుఁడు గడపదాటకమునుపే శ్యామసుందరుఁ డేతెంచెను. కాని సుధాకరుఁడాతనిఁ బల్కరింపకుండఁగనే వెడలిపోయెను. శ్యామసుందరుఁడే తెంచి మనోహరుని కతిదగ్గ అగా నొకకుర్చీపై నాసీనుఁడై "మనోహరా! ఏమివిశేషము" లనియెను.

మనో—ఏమియును విశేషములు లేవుగాని నీవు నాలు గుదినములనుండి కనిపించుటలేదేమి?

శ్యామ—నేను గృహకార్యతత్పరుఁడనై చాందినీపుర మున కేగితిని. నిర్మలగృహమునకుఁ బోవుచుంటివా?

మనో—నిరభ్యంతరముగా పోవుచుంటిని.

ఈసంభాషణ ప్రక్కగదిలో నున్నమోహిని విని తన ప్రాణేశ్వరుఁడు కుపథముల నేగఁ బ్రోత్సహించిన మహానుభా వుఁడెవఁడోయని గవాక్షముఁ దెరచిచూచెను. శ్యామసుందరుఁ

దక్షిణముననే గవాక్షమువైపు చూచెను. మోహిని తత్క్షణ మే గవాక్షమును బంధించి వెడలిపోయెను. మరల వారిరువు రును నిటుల సంభాషించిరి.

"శ్యామా! ఏమి యాలోచించుచుంటివి?"

"నేనా?"

"అవును."

"మరేమియును లేదుగాని సుధాకరుఁ డేల వచ్చి నాఁడు?"

"అతనికిని నాకును గొంచెము పరిచయమున్నది. ఆపై నాతఁడు నాభార్యకు బంధువుఁడఁట."

"దుర్మార్గుఁడు."

"ఏల యట్లనుచుంటివి?"

"మనోహరా! నీకుఁ గోపముకలిగిన నేనేమియుఁ జెప్పఁజాలనుగాని ఆతఁడు మీగృహమున కరుదెంచుట నాకణు మాత్రమైన నిష్టములేదు. కాలసర్పమునకు నీప్రశాంతగృహం బునఁ జోటిచ్చుచుంటివి. వానివర్తన మతిదారుణమైనది. వాని చర్య లతిభయంకరములు. వానినన్నిటిని నేనిపుడు విశదీకరిం పఁజాలను. వానిని ఇప్పటినుండి మీయింటికి రాకుండచేయుట నాయభిమతము. నీవే దీర్ఘాలోచనఁ జేసినచో నిందలి గూఢమ్ము తెలియును. తరువాత నీయిష్టము."

"అవును. అందులకుఁ దగుయత్నములు చేసెదను. వినో దమందిరమునకుఁ బోవుదము. వచ్చెదవా?"

"ముందు నీవేగుము. నేను తరువాత వచ్చెద" నని తననిజసదనాభిముఖుఁడయ్యెను. మనోహరుఁడు వినోదమందిరమున కేగెను.

మోహినిదివ్యరూపమును గాంచి శ్యామసుందరుఁడు విమోహితుఁడయ్యెను. దుర్మార్గుఁడగువాని కిది మంచి, ఇది చెడుగు అని తోచునా? ఆభేదము వానికిఁ దెలిసినచో నాతఁ డేల దుర్మార్గుఁడగును? శ్యామసుందరుఁడు మార్గమధ్యమున తనలో తానిట్లు తలపోయ దొడఁగెను.

"ఆహా! ఏమి యాయద్వితీయమూర్తి సౌందర్యాతిశయము? కామాంధకారమున లీనుఁడై మనోహరుఁడు నిర్మలను మోహించినాఁడు. ఆహా! మోహినివంటి సౌందర్యవతి దుఃఖముపాల్సేయుచున్నమనోహరు నేమనవలయు? అకటా! నేనెంత మందమతిని? ఆమెనుగాంచి విమోహితుఁడ నగుచుంటినే. ఇది పాపకృత్యముగదా! అతఁడు నాకు ప్రియస్నేహితుఁడు గదా! ఛీ! అతఁడు నాకు స్నేహితుఁడా? అతనికిని నాకును మనస్ఫూర్తియైన మైత్రి గలదా?"

శ్యామసుందరుఁ డెట్టకేలకు మనోహరుని వంచింప దలఁచి నిజగృహమున కేగియట నుండి వినోదమందిరమున కేగెను. మనోహరాదులు జూదమాడుచుండిరి. అప్పటికి మనోహరున కయిదువేలరూప్యములు నష్టమువచ్చెను. శ్యామసుందరుఁడు గూడ మనోహరునితరపున జూదమాడి రెండువేల

రూప్యముల నోడిపోయెను. మనోహరునకు హృదయమునందు కళవళము కలిగెను. ఆమనోవేదన నుపశమింపఁ జేసికొనుటకై యాతఁడమితముగా మద్యమును సేవించెను. కొంతసేపటికి మద్యపానపుమత్తు హెచ్చెను. శ్యామసుందరుఁ డతని నొక యశ్వశకటమునందుంచి గృహమునకుఁ బంపెను.

జూదగాండ్రందరును శ్యామసుందరుని మిత్రులేయగుటఁజేసి వారీతనికి వేయిరూప్యముల నొసంగి తమగృహముల కానందపరవశులై వెడలిపోయిరి. శ్యామసుందరుఁడు వారిచ్చిన ధనముఁ గైకొని తనగృహమున కరిగెను.

మనోహరుఁ డాదినమున సురాపానపుమత్తున నోడలు తెలియక యేడువేలరూప్యముల నోడిపోయినందులకు మిగుల సంతోషించెను.

ఆహా! కాలమహిమ. కుత్సితులమానసము లిటులనే వక్రముగ నుండుగదా!

౧౧

మరి యారుమాసములు గడచెను. మనోహరుని దగ్గఱ నిలవయున్నధనమంతయు ఖర్చుపడెను. అయినను వాఁతడు దుర్వ్యయముఁ జేయుట మానక విషయలోలుఁడై ప్రవర్తించుచుండెను. ఋణము చేయవలసి వచ్చెను. ఋణమధికమయ్యెను. అందువలన నాతఁడు జమీనాయందు కొంతభాగమమ్మి యుత్తమర్ణుల కీయవలసిన ధనమంతయు నిచ్చివేసెను. మిగిలిన

ధనమంతయు కొన్ని దినములలో వ్యయపడెను. చేతియందు పుష్కలముగా ధనముండునని యెంచి మిగిలిన జమీనంతయు విక్రయించి, కొంతధనమును తనదగ్గఱ నుంచుకొని మిగిలినది కోఠీ(Bank)యందుంచెను. ఆదాయముతగ్గిపోవుటచే వ్యయము కూడ తగ్గెను. మిత్రులకును నిర్మలకును నిదివరకువలె ధనమిచ్చుటమానివైచెను. దాన నిర్మలకోపోద్దీపితమానసయయ్యెను. ఇక మనోహరుని వలన నామెకు లాభమేమియుఁ గలుగదని యెంచి ప్రియాన్వేషణము జేయసాగెను. శీఘ్రముగనే తదుద్దేశము ఫలించెను.

దుర్మార్గాగ్రేసరుడగు శ్యామసుందరుఁడు ధనాశాపీడితుఁడై నిర్మలను మోసపుచ్చవలెనని సంకల్పచిత్తుఁడై యొక పన్నుగడపన్ని, యది కొనసాగుటకై ముందుగా పరిచారకునిచే నామె కొకలేఖ నంపెను. ఆమె గదియందుఁ గూర్చుండి లేఖను విప్పిచూడగా నందిటు లుండెను.

జయశంకరలాల్, విష్ణుపురపు జమీందార్.	నారాయణభవనములు.

సఖీ ! నిర్మలా !

మున్నొకపర్యాయము నీవిందూరురాజా గృహమున గానసభచేసి యుంటివి; అపుడు నిన్ను నే గాంచితిని. అప్పటినుండియు నీసుందరవదనారవిందము నాడెందంబున హత్తియున్నది. నాడే మోహబీజము నామానససరోవరము

నందు జనియించెను. నీదివ్యవదనసందర్శనముఁ జేసిన నాటినుం డియు అనురాగచంద్రుఁడు వలపుల వెన్నెలను నాపైఁ బ్రస రించుచున్నాఁడు. శిరీషకుసుమసుకుమారసుందరమైన నీదేహ మును మదిరాదేవతోపాసకుఁడగు మనోహరునికేల నర్పిం చెదవు? అతఁడు ధనహీనుఁడైనాఁడు, ఇఁక నాతఁడు నీకేమియు నివ్వఁజాలఁడు. నాప్రేమను నీవు నిరాకరింపకుము. నాకున్న యాస్తినిగురించిగాని, నన్ను గురించిగాని నీ కేసందేహము పొ డమినను ఈలేఖను గొనితెచ్చిన నాపరిచారకుఁడు నీసందేహ ములను నివృత్తి చేయగలఁడు. నా కే సంసారతాపత్రయము లేదు. నీవే నాదగ్గఱ శాశ్వతముగా నుండవచ్చును; నీవిట్లొ నరించినచో నఖండైశ్వర్య వైభవసామ్రాజ్యలక్ష్మివగుదువు. ఇది నామనస్ఫూర్తిగ నడుపు విషయము.

ప్రేయసీ! నాయనురాగలతకీవు లవిత్రివగాకుము. తత్క్షణమే జాబునొసంగుము. శుభోదర్కమగు జాబునకు నిరీ క్షించుచుంటిని.

ఇట్లు

ధనప్రేమాకాంక్షి

జయశంకరలాల్.

లేఖను చదువుట పూర్తియైనది; ఒడలు పులకలెత్తెను. దక్షిణనేత్రి మదరసాగెను. కాని ధనాశ యీమెకీయశుభసూ చనలను లెక్కచేయనీయ లేదు. ఆమె హృదయమున నిపుడనేక

సంశయములు జనించెను. తన కమితధనమునిచ్చి దేవతవోలె గౌరవించుచున్న మనోహరుని వంచనలచేసి మఱియొక చోటికి వెడలిపోవుట భావ్యమాయనునది మొదటి సంశయము. తనకు భావిప్రియుఁడగు జయశంకరుని స్వభావ మెట్టిదో యనునది రెండవ సందేహము. ఈసమయమున కర్మము, అంతరాత్మ, నిర్మల హృదయమునందు జనించి తమ స్వభావమున కనుగుణ్యముగ బోధింపసాగెను.

కర్మము:—నిర్మలా! జయశంకరుని దగ్గఱకుఁ బొమ్ము. ఏమాత్రమును సంశయింపకుము.

అంతరాత్మ:—నీవిట్లు మనోహరు నకస్మాత్తుగ విడిచి యన్యునిపంచఁ జేరుట న్యాయముకాదు. అతఁడు నిన్ను తన మనసార నమ్మియున్నాడు. అట్టివాని నిష్కల్మషహృదయమున కీవుభంగముఁ గలిగించుట శ్రేయోదాయకమైనకృత్యముగాదు

కర్మము—ఏల యిట్టివెఱ్ఱియూహాలకు సహృదయమున చోటిచ్చెదవు? ధనహీనుఁ డగుమనోహరునివలన నీకింకను సౌఖ్యముగలుగునని యే భావించుచుంటివా? సత్వరముగ వాతని విడిచి జయశంకరుని పంచఁ జేరుము.

అంతరాత్మ—అకటా! నీవు శాశ్వతమని యెంచియే గదా మనోహరుఁ డిన్ని యాభరణములు చేయించె; యింత ధనమిచ్చె! ఎంతపాపము! నీకిహపరములందు ముక్తి లభించునా? ఇటువంటి కృత్యము నీవంటి ధీమణి యొనర్చుట పాడిగాదు. ఇంకను గొన్నినాళ్లోపికపట్టుము.

కర్మము—ఛీ! నీవు వారకాంతవుగావా? నీపరివర్తన పరికించగా వేశ్యాకులమునం దప్పి పుట్టితివని గాఱియ్యామగుచు న్నది. నిక్కముగా నీదగ్గఱ నేమియు వేశ్యాలక్షణములు లేవు. వెఱ్ఱిదానా! జీవితకాలమంతయు నొకనితో గడచునా? ఇటు వంటి మనోహరు లెంతమంది క్షణక్షణమును మారుచున్ననే గాని నీకు భక్తిమార్గము లభించునా?

అంతరాత్మ—సరియేగాని జయశంకరుని లేఖను గాంచునపుడు నీకుడికన్నదర లేదా? ఇట్టివంటి యశుభసూచన గూడ ప్రత్యక్షమైనపుడింకను జయశంకరునేల తలంచెదవు.

కర్మము—అమాయికురాలా! కార్యసాఫల్యమును గోరువార లిట్లశుభసూచనలను గమనించుచుండినచో కార్య మగునా? వేగముగా నాతనికి లేఖవ్రాసి పరిచారకునకిమ్ము. ఆలసింపకుము; సందేహము లింకను గలిగినచో లేఖావాహ కుండగుపరిచారకునడిగి నివృత్తిచేసికొనుము. ఇదియే తుది ప్రబోధము.

తుదకు కర్మముయొక్క పంతమే నెగ్గెను. ఆబోధనమే ఈమెకు హృద్యంగమ మయ్యెను. తుదకామె జయశంకరుని యొండఁజేరుటకు నిశ్చయించుకొని కొన్నిసందేహములు జనించుటచే నాతని నడుగుటకై మేడమీదకు రమ్మనెను. ఆత డును ఆమెయాజ్ఞ ననుసరించి మేడపై కరిగెను.

ఆహా! ఎట్టివారైన కర్మమునకు లొంగిపోవుచురు గదా!

అంతరాత్మ ననుసరించి ప్రవర్తించువారరుదు. అట్లు ప్రవర్తించినవారే మహామహులు—మహాపురుషులు—మహానుభావులు. ప్రతిమానవునకు నేకృత్యమునైన చేయతలంచి నప్పుడిట్టి శంకలు తప్పక గలుగు చుండును కాని, వారిలో నూటికి తొంబదిమంది కర్మముననుసరించి ప్రవర్తించి కార్యసాఫల్యము నొందలేక కుందుచుందురు.

౧౨

కొన్నిదినములు గడచెను. సుధాకరుఁడు మనోహరుని దుష్కృత్యవిముఖునిగ నొనర్చుటకు తఱుచుగా మనోహరుని గృహమున కేతెంచుచుండెను. అటులనే యొకనాఁడాతఁడేతెంచెను. ఈతని గాంచగనే మనోహరునికిఁ జాలకోపము వచ్చెను. సుధాకరుఁడు మనోహరునిదగ్గఱకేగి యొకచో గూరుచుండెను. అంతట మనోహరుఁడు శాంతాజీని బిలచి సురను తీసికొని రమ్మనియెను. శాంతాజీ యటులనే యొనర్చెను. సుధాకరుఁడు చూచుచుండగనే మనోహరుఁడు మద్యమును కడుపార గ్రోలెను.

ఇదియే తగినసమయమని యెంచి సుధాకరుఁడు " మనోహరా! సకలసద్గుణవిరాజితుఁడవు. విద్యావిశారదుఁడవు. నీవే ఇట్టిదుష్పథముల నేగుచుండ ఇతరులమాట చెప్పవలయునా? మద్యపానము పంచమహాపాతకములలో నొకటి. సప్తవ్యసనములలో నొకటి. సురాపానము దేహారోగ్యమునకు భంగము

కలిగించును. సమస్తవిజ్ఞానములను నశింపఁజేయును. ధనమును హరించును. అట్టిదానిని నీవు సేవింపఁదగునా ? దేశనాయకు లందఱును మద్యపాననిషేధముఁజేయుమని ఉపన్యాస వేదిక లెక్కి ఎన్నివిధముల ఘోషించుచున్నారు? వారి ఘోషలు నీకు వినబడుటలేదా ? సురాపానము వర్జించుము. మాతృదేశ మును భాగ్యవంతముగఁ జేయుము అయ్యో ! ఎంతధనమును అధమునగు ఈమద్యముకొఱకు వెచ్చించుచుంటివి ? ఆధన మును మఱెన్నివిధములుగా నుపయోగింపవచ్చును. అదిగో చూడుము! నీకండ్లయెదుటనే పథముప్రక్కఁ(బడి బీదవాండ్రు) దారగ్రస్తులను జూచి తమకుఁ గొంచెము ధనమిమ్మని విలపించు చున్నారే ! ధనహీనులును, వస్త్రహీనులును నగు వారిక్షేమ ముకొఱకీ ధనము వెచ్చించిన నెంతబాగుగ నుండును. అట్లొ నర్చుటవలన నీకీలోకమున ననంతమగు కీర్తిగలుగును. తరువాత ముక్తికాంత లభించునుగదా ! ఎన్నికుటుంబములు తినుట కేమియులేక మలమలమాడి పోవుచున్నవి? ఎందఱు బీద విద్యార్థులు ధనములేక చదువుమాని నిరక్షరకుక్షులై వీధులఁ బడి సోమరిపోతులై తిరుగుచున్నారు. వాటినన్నిటిని నీవెపు డైన పరికించితివా ? లేదు లేదు. నిశ్చయముగా నీవు పరికించి యుండలేదు. నిజముగా పరికించినచో విద్యావంతుఁడవగు విశేష ధీమంతుఁడవగు నీవిట్లు పలుకవు. మనోహరా! నీకొకరు చెప్ప వలయునా?ఇవియన్నియును నీకు తెలిసిన విషయములుగావా?

ఎందుల కీతుచ్ఛమగు—హీనమగు—నీచమగు మద్యము నుపయోగించెదవు! మద్యపానసేవనమువలనఁ గలుగు లాభ మొకటిచెప్పుము. ధనమూ, వ్యర్థమగును. శరీరారోగ్యమూ, నాశ నమగును. మర్యాదయూ, అణుమాత్రమైన నుండదు; జ్ఞానమూ, పూజ్యమగును. స్వభావమూ, పూర్తిగ మారిపోవును. మాది తివా! దీనివలన నన్నియు నష్టములే. ఒక్క యుపయోగమైనను లేదు. నామాటవిని నీవిప్పటినుండి సురాపానము సేవించుట మాని దైవభక్తి పరాయణుఁడవు గమ్ము; ఇంతకన్న నేనేమి చెప్పగలను ? ”

ఇది యంతయును సాంతముగ మనోహరుఁడు వినుచునే యుండెను. మద్యమును మధ్యమధ్య సేవించుచుండెను; సుధా కరుఁడు తనహితబోధను పూర్తిచేయగనే యాతనికి మిగుల కోపమువచ్చెను. అంతట నాతఁడు సుధాకరునుద్దేశించి “సుధా కరా! ఏల యిట్టివచనములు పలికెదవు?—ఇట్టిశ్రీరంగనీతులు బోధింపవచ్చెదవు? సురాపానమహాత్మ్యము నీకణుమాత్రమైన దెలియదుగదా ! దీని నొకమారు రుచిచూడుము. నీవు జీవించి యున్నంతకాలమును సురనువదలవు. ఎందుకీవెఱ్ఱిబోధలు. నిజ ముగా నీవు నాకు మిత్రుడవగుటచేనూరకుంటినిగాని మరియొ కరైనచో, నీసరికి కృతాంతుని సదనమున కతిథిగా వెడలి యుం డును; ఇది ప్రథమపర్యాయమని యూరకుంటిని. నాబాగోగులు నీకేల ? అనవసరముగదా ! ” అనియెను.

ఇఁక లాభము లేదని సుధాకరుఁడు వెడలిపోయెను. అంతట మనోహరుఁడు మోహినిని బిలిచి " నేటినుండి సుధాకరుఁడు మన గృహమునకు రాగూడదు. ఎప్పుడైన వచ్చినచో నాతనితో నీవు చెప్పిన పిదప గూడ వచ్చినచో నీకును నాతనికినిగూడ తగువిధమున బుద్ధిచెప్పెదను. తెలిసినదా! పొమ్ము" అనియెను. మోహిని నిరుత్తరయై వెడలిపోయెను. వినోదమందిర మాతని కపుడు జ్ఞప్తికి వచ్చెను. అతఁడొక వేఁడినిట్టూర్పు విడిచి "అయ్యో! వినోదమందిరమునకుఁ బోయి ఎన్నిదినము లైనది? ఇపుడు పోవుదమన్న నొక పైసయైన లేదుగదా. సరియే. ఇపుడేమి పనియున్నది. నిర్మల యింటికొకతూరి యేగెదను గాక. అట్లు చేయుదమన్నను వీలు లేదుగదా! ఆమె సదనమున కెపుడేగినను ఏదియో యొకనూతనవస్తువును గొని యేగెడువాడను. నేఁడేమియును లేదు. అయిననేమి? ఇదివర కంతధన మిచ్చితినిగదా! ఆమె కందులకై కొంచెమైన విశ్వాసముండకుండునా?" అని తలఁచి యాతఁడు నిర్మల గృహమువైపు పరిగెను. మార్గమధ్యమున నాతఁడు శ్యామసుందరుని గృహమున కేగెను. శ్యామసుందరుఁడు దేనినిగూర్చియో యాలోచించుచు హాలునందిటునటు నడయాడుచుండెను. మనోహరుని గాంచినంతనే యాతఁడొక చిరునవ్వునవ్వి " మనోహరా! ఎటకేగుచు నిటు వచ్చితివి?" అని ప్రశ్నించెను. అంతట వారికీవిధమున సంభాషణ జరిగెను.

"నిర్మల గృహమున కేగుచుంటిని. మార్గమధ్యమున నీవు జ్ఞప్తికి వచ్చితివి. అందుచే నిన్నొకతూరి చూచి పోవుదమని యిటకేతెంచితిని."

"మరల సుధాకరుఁ డెన్నఁడైన నేతెంచెనా?"

"ఆ! ఒకపరియేతెంచెను"

"తరువాత ?"

"తరువాతనా! మహాతెలివిమంతునివలె శ్రీరంగనీతులు బోధింప మొదలుపెట్టెను. అపుడు నాకు చాలకోపము గలిగెను. నేను నవ్వుచు నాతని హేళన చేసితిని."

"అది నాకు సరిగా తెలియుటలేదు. వివరించి నుడువవలయును. ఆతఁడేమనియెను? నీవేమి హేళన చేసితివి?"

"నన్ను మద్యపానని షేధముఁ జేయవలసినియు, మద్యపానమునకు వెచ్చించు ధనము బీదల క్షేమాభివృద్ధికొఱకు వినియోగింపుమనియు ననేకవిధముల బోధించదొడఁగెను కాని నేను "నీవు దీననొక పరియాయము రుచిచూచిన యెడల విడిచిపెట్టఁపుసుమీ" యనియు నాసంగతి నీకెందుల కనియు, నీవు కనుక యూరకుంటెనిగాని మరియొకరైనచో నీసరికి కాలునిసదనమున కతిథులుగా నుందురనియు, నాజోలికి రాకుమనియు నుడివితిని."

"అపు డాతఁ డేమనెను?"

"ఏమియును మాటలాడక వెడలిపోయెను."

" తరువాత ? "

" మాగృహమున కీఁకముం దెపుడును రాకుండుటకై తగిన కట్టుదిట్టములు చేసి వచ్చితిని. "

" మనోహరా ! నిజముగా శ్లాఘనీయమైన కృత్యము నాచరించితివి. నిజముగా నాతఁడరుదెంచుట పరిశాంతమైన ఋష్యాశ్రమమునందు వ్యాఘ్రాది క్రూరమృగములు తమ మెరనచటికిఁ గొనిపోయి యా పవిత్రదేశము నపవిత్రము గావించి నటులున్నది. నాకు నచ్చినపని జేసితివి. "

" శ్యామా ! నీవెందుల కాతనిని రానియ్యవద్దని యంటివో ఇపుడైనఁ దెలుపవచ్చునా ? "

" తెలుపకేమి? కాని, నాకదిచెప్పుటకు నోరు రాకున్నది. మనోహరా ! ఎందుల కాకర్ణకఠోరవృత్తాంతమును నాచేత నుడివించి మనమున క్లేశము నొందెదవు? అనంత విచారము నొందెదవు? పవిత్రమగు—నిష్కళంకమగు నీహృదయసరోవరమున కళంకమగు నావృత్తాంతబీజమును నాటఁ బోయెదవు? మరెప్పుడైనను సాంతముగ నెఱింగించెదను లెమ్ము "

" సరియే. వాహ్యాళి వెడలుదమా ? "

"ఇపుడు నేనెచ్చటకును రాఁజాలను. నీవరుగుము. రేపుదయమునగాని రాత్రిగాని మీగృహమున కరుదెంచెదను"

అంతట మనోహరుఁడు నిర్మలను జూచుటకై వెడలిపోయెను.

౧౩

"మీయజమానుని వయస్సెంత?"

"ఇరువదియైదు వత్సరములు"

"ఆయన కాస్తియేమాత్రము గలదు?"

"నేను జెప్పిన మీరు నమ్ముదురా?"

"నమ్మెదను"

"లేఖపై నాయన యేమియును వ్రాయలేదా?"

"లేదు"

"సుమారు పదునూడు వేలరూప్యము లాదాయము వచ్చు జమీ గలదు"

"నిజమా?—"

"నేనబద్ధమును చెప్పుదునా? జమీయటులుండ మాస ముక్రిందటనే గదాచాందినీపురమున నూరుయెకరములభూమిని క్రయమునకుఁ దీసికొనినారు!"

"ఆయనకుఁ బెండ్లియైనదా?"

"అయినదికాని యామె యొకసంవత్సరముక్రిందటనే మరణించినది."

"మరల వివాహముచేసికొనలేదా?"

"లేదు"

'ఏల?"

"నాకు తెలియదు"

"ఆయన యెటులుండును?"

"నేనేమని చెప్పఁగలను?"

"ఏమియుఁ జెప్పలేవా?"

"మీప్రశ్న నాకు బోధపడలేదు"

"ఆయనరూప మెటులుండును?"

"అదియా మీరడుగునది. మాయజమానుఁడు సౌంద ర్యవంతుఁడు"

"అటులనా?"

"కాని. మీరచట కెపుడేతెంచెదరు?

"రేపుసాయంకాలము"

"మీ రచ్చటనే నివసింతురా?"

"అది నేను ప్రస్తుతము నిర్ణయింపఁజాలను. ఒకమార చట కరుదెంచి యాయనస్వభావ మెట్టిదో గనుగొనినగాని నే నదిచెప్పవలనుపడదు"

"నేను తీసికొనివచ్చిన లేఖకు జవాబువ్రాసి యిచ్చె దరా?"

"ఇచ్చెదను. ఈలేఖనాయనకిమ్ము. వేగముగాపొమ్ము; లేకున్న మనోహరుఁడు వచ్చును. ఆయనవచ్చువేళైనది. కర్మ ముఁజాలక వచ్చినచో నీరహస్యము బట్టబయలగును.

అంతట ఆపరిచారకుఁడు నిర్మల యొసఁగిన లేఖను గొని యతిరయమున వెడలిపోయెను. శ్యామసుందరుఁడు పరిచారకునికొఱ కెదురుచూచుచుండెను. ఇంతలో సేవకుఁ డేగి యతని కెదురుగా నిలువఁబడియుండెను. శ్యామసుందరుఁ డాతనిఁగాంచి "కార్యము సఫలమైనదా" యని యడిగెను.

"అది నాకేమియును తెలియదు. ఇది—"

"లేఖకు జవాబివ్వలేదా యేమి?"

బాబూ! 'తినబోవుచు రుచి యడుగనేల' యనుటెంత తొందర యేల బాబూ! చెప్పుచుంటినిగదా!"

"త్వరగా"

"ఇదిగో ఆమె నాకిచ్చినది" యని యతఁడు నిర్మలయొల్లేఖంచినజాబు నొసంగెను. ఆతఁ డధికకుతూహలోపేతుఁడై యాజాబును విప్పిచూడగా నందిటులుండెను.

"రసికశేఖరా!"

మీరు వ్రాసినలేఖ అందినది. అందలివిషయములను గాంచి యపరిమితానందమును బొందితిని. మీరందువిశదీకరించినవిషయములన్నియు సత్యములు. కృపాకరుఁడగు సర్వేశ్వరుఁడే నాయందు కరుణామయుఁడై మిమ్ములను ఈయనంతమైన—అపారమైన—గాఢతిమిరావృతమైన జీవహారణ్యమును దాటుట కొకకాంతివంతమగు జ్యోతిగా నేర్పరచినాఁడు;

ఆదివ్యజ్యోతిసహాయముననే, నేను ఈయరణ్యమును దాటగలు
గుదునని విశ్వసించుచున్నాను.

ఆర్యా! మీయిష్టానుసారముగ రేపటిదినమున సాయంకాలముగాని రాత్రిగాని భవద్దివ్యవదనసందర్శనార్థమై వచ్చుటకు నిశ్చయించుకొంటిని. విశేషములన్నియు రేపువిన్నవించుకొనెదను. మీకృపావాత్సల్యములకు నామనంబమందానందము నొందుచున్నది; తప్పులేమైనయున్న క్షమింపుడు.

ఇట్లు
భవచ్చరణదాసి,
నిర్మల.

ఆలేఖను జదివినతరువాత శ్యామసుందరుఁడు తన యుద్దేశము తప్పకసఫలమగు నని ప్రబలమనోనిశ్చయుఁడైయుండెను; అతని మోమున మందహాసము తాండవమాడుచుండెను. సాయంత్రమైనదని వాహ్యాళికిఁ బోవతలచి యాతఁడు పరిశుభ్రవసనధారియై మనోహరునికొఱ కాతని గృహమునకుఁ బోయెను. మనోహరుఁడపు డింటలేఁడు. పరిచారకు లెవరును హాలునందు లేరు. మోహిని యొక్కర్తుకయే యొకచోటఁగూర్చుండి "మహారాష్ట్రజీవనప్రభాత" మనునవలను జదువుకొనుచుండెను. శ్యామసుందరుఁడు ద్వారమునకెదురుగా నిలువఁబడియుండెను. మోహిని యాతనినిఁజూడలేదు. అతఁ డటులే నిశ్శబ్ద

ముగ రెండునిముసములుండెను. ఎంతసేపటికిని ఆమె తనను విలోకించకపోవుటచే నాతఁడు "మనోహరా!" యని కేకవైచెను.

మోహిని యులికిపడిలేచి మేలిముసుగు సవరించుకొనుచు తిరిగి చూచెను. అపు డామెకేమి చక్షుర్గతమయ్యెను? ఏదురాత్మునిముఖము విలోకించిన నామె సర్వానర్థములును వాటిల్లునని యెంచెనో, యేదుష్టునిదుర్బోధవలన సర్వసద్గుణసంశోభితుఁడగు తనపతి మద్యపానాది దుర్వ్యసనాధీనుఁడైపోయెనో, యేకుత్సితుఁడు తనభర్తను జూదమున నోడిపోవునటులఁ జేసియమితధనమును నాశనముఁ జేయించెనో-యాకులకళంకుఁడగు శ్యామసుందరునివదనము—ఆతనివీక్షించగనే యామెహృదయగుహాంతరాళమున నగ్న్యుత్పాతము చందంబున క్రోధజ్వాలలు రగులఁదొడఁగెను. అంతట నామె యాతనిమోముఁగాంచజాలక లోనికేగి యాతని కగపడకుండ నిలువఁబడెను.

శ్యామసుందరుఁడు మరల "మనోహరుఁడు లేఁడా?" యని యడుగగా నామె యెట్టకేలకు కొంచెముసేపాలసించి "గృహమునందు లే" రనియెను. ఆతఁ డంతట "నేను వచ్చితినని యాతనితో చెప్పుము. మరచిపోకుసుమీ? " యనుచు వెడలిపోయెను. ఆమె కాతుదివాక్యము స్పష్టముగ వినఁబడెను. ఆవాక్యమే యామెహృదయాకాశమున బ్రతిధ్వనించు

చుండెను; అతనియం దామెకుఁ గలక్రోధము ద్విగుణీకృత
మయ్యెను. సంబోధనమే కారణముగదా! ఆవచనమే యామె
హృదయశల్యమునకుఁ గారణముగదా! తనభర్తయొక్క య
వివేకప్రవర్తనమే యాకుత్సితునిలోకువకుఁగారణమని యామె
గ్రహించెను; తనస్వభావము నేమాత్రమును నెఱుంగక
యాతఁ డంత చనవుగ పలుకుటచే నామెకు కడుంగడుదుఃఖ
ముకలిగెను; కొంతసేపటి కామె బాష్పసలిలపూరితనయన
యయ్యెను;

మనోహరుని కీవిషయముఁ దెలుపవలెనని మోహిని
తలఁచెను గాని జ్ఞానహీనుఁడగు నాతఁ డంతట "ఇది యసత్య
ము; మామైత్రినిజూచి నీవోర్వజాలకుంటివా యేమి?" యని
ప్రశ్నించినచో నేమిచేయవలయు నను సందేహ మామెహృ
దయమునఁ బుట్టెను; ఆమె యప్పటిస్థితి "ముందునకుఁబోయి
ననుయ్యి, వెనుక కేగినగొయ్యి" యనునట్లుండెను; ఈసంగతి
మనోహరునకుఁ దెలుపకున్నయెడల శ్యామసుందరుఁడు నిర్భీ
కుఁడై మరింతచనవుగ మాటలాడనుంకించును; తెలిపినచో
మనోహరుఁ డాపలుకువిశ్వసింపఁడు సరిగదా తిరిగి యామె ననేక
భంగులఁ జివాట్లుపెట్టును; ఇటు లామె యాలోచనాధీనయై
యున్నసమయమందు "అమ్మా! మోహినీ!" యని వినఁబడె
ను; తలుపుఁ దెఱువఁగా శాంతాజీ లోనఁబ్రవేశించెను;

మోహిని దుఃఖోపశమనముఁ జేయు "మానవప్రకృతి" ని గైకొని మేడమీఁదకుఁబోయి యొకచోనాసీనయై కొన్నిపుటలటునటుఁ దిరుగవైచుచుండెను; అంత నామె యొకపుటను దీసిచూడఁగా నం దిటులుండెను;

వచనరత్నములు

"మానవులెన్నఁడును తమ మానసములను సంక్షోభింపఁజేయరాదు" ఈవాక్యమును జదివి యామె మరల పుస్తకమును మూసివైచి భోజనప్రయత్నములఁ జేయుచుటకై లేచిపోయెను;

౧౪

నిర్మలగృహమునకు మనోహరుఁ డేగెను; ఆమె యిదివరకువలె ఏమియును మందహాసమును దోపనీయలేదు; తన మనసున స్వస్థత లేనట్లామె నటించసాగెను; మనోహరుఁ డిది గాంచి కొంచెముసేపటకూర్చుండి, "మరల వచ్చెద"నని నుడివి తిన్నగా వినోదమందిరమున కరిగెను. అట శ్యామసుందరాది మిత్రులందఱు నుండిరి. వారందరును మద్యమును సేవించుచు, యసందర్భప్రలాపముల నాడుచు నానందముచే తన్మయులై యుండిరి. మనోహరుఁడుగూడ వారిలో గలసెను.

ఆనరసపసల్లాపములలో—ఆసురాపానములో —అచ్చటి పణ్యాంగనలహాస్యవచనములలో—గంటలు గడిచెను. ఎన్ని

గంటలైనది వారిలో నొకరికైనం దెలియకుండెను. రాత్రి యయ్యెను. ఇంకను వారట్లే సరససల్లాపమగ్నులై యుండిరి. పదునొకండుగంట లయ్యెను. మోహిని తనమనోహరుం డెప్పటికిని రాకపోవుటచే నధికముగా పరితపించుచుండెను. ఆపరితాపము నామె భరింపంజాలక శాంతాజీని బిలిచి "మనోహరు నన్వేషించి తీసికొనిరమ్మ"నియెను. అతండు పాదరక్షలు ధరించి చేత నొకకఱ్ఱ నుంచుకొని యానిశీథసమయమున బయలు [illegible]ను. వీధులన్నియును మాటుమణగి యుండెను. విద్యుద్దీ[illegible] లేలకోగాని కాంతిహీనములై యుండెను. చంద్రుండు మేఘముల చాటునకుం బోయియుండుటచే నాతని వెలుంగేమాత్రమును లేకుండెను. తారలాకాశమున మినుకుమినుకుమనుచు వెలుంగుచుండెను. రక్షకభటులు పహారానిచ్చుచు, నపుడపుడు చెవులు గింగురు వోవునట్లీలలు వేయుచు గస్తీ తిరుగుచుండిరి. మధ్యమధ్య మోటారుకారులు, ట్రాములుగూడ చప్పుడుచేయుచు పోవుచుండెను. ఇంతలో మబ్బువిడిపోయి హిమాంశుండు వెన్నెలను బ్రకాశింపంజేయసాగెను. వెన్నెలకాంతియందు ప్రతివస్తువును సుస్పష్టముగ గన్పడుచుండెను.

కొంచెముదూరము పోవుసరికి సుధాకరుం డతిరయమున నెచ్చటికో పోవుచుండుట శాంతాజీ గాంచెను. అంత నాతండు సందేహాస్పదముగ "సుధాకరా" యని పిలువగా "ఎవరువా"రని జవాబువచ్చెను.

"నేను శాంతాజీని"

"యెచ్చటకుఁ బోవుచుంటివి?"

"మనోహరునింటికి"

"ఎచ్చటకు?"

"వినోదమందిరము దగ్గఱకు"

"బాబూ! నీవెచ్చటనుండి యిట్టి యర్ధరాత్రివేళ వచ్చుచున్నావు?"

"ఒకమిత్రునిగృహమున విందుజరగుటచే నచ్చటకుఁ బోయి తిరిగి యిపుడింటికేగుచుంటిని. మనోహరుఁడింకను మునకురాలేదా?"

"లేదు."

"అవును. ఆతఁడు దుర్మార్గుఁడగు శ్యామసుంద ... యాజాలమునఁ బడిపోయినాడు. మనమేమి ... న్నటిదినమున

"బాబూ! సుధాకరా! మనోహరుఁడు నిజముగా సుచరిత్రుఁడు. ఆదుర్మార్గుఁడెచ్చటినుండి దాపురించెనోయి. వాని మొగముజూచిన నాకు మితిలేనికోపము కలుగును. కాని, యేమిచేయుటకును వీలులేదుగదా! సరే! దానికెన్నఁడైన సమయమురాకుండునా? ఎప్పటికైన నాచేతిదెబ్బల నాతఁడు తినకుండనుండునా? మనోహరుఁడు సద్గుణవంతుఁడుగాకుండునా? అన్నిటికిని దైవమే గలఁడు."

ఇంతలో వారిరువురును వినోదమందిరమును సమీపిం
వేశ్యాంగన యొకర్తుక నృత్యము సల్పుచుండెను. అం
మద్యపానమత్తులై యవకతవకవాక్యములఁబలుకుచు
మాండుచుండిరి. అంత శాంతాజీ మనోహరునిడాసి "బా
బిపన్నెండుగంటలైన దే. ఇఁకను నీ నాహారమును
ట్టికైన నిది చాలించి రమ్మనియెను.
గించి శాం.

గురించి యేమైనఁదలపెట్టినచో నీమాటదక్కదు. జాగ్రత్త. నీకణుమాత్రమైన జ్ఞానము లేనటుల నున్నది. అనవసరమగు వాటిజోలికిఁ బోవద్దని యిదివర కొకతూరిచెప్పియుంటిని. దానిని నీవు పాటించక మరల సిగ్గులేక యేదియో మహాబుద్ధిమంతునివలె బోధింపవచ్చువావు. ఇఁకముం దెచ్చటనైన మోహిని పేరెత్తినచో నిన్నంత మొందించెదను. ” అని శాంతాజీ వైపువీక్షించి “ త్వరలో వచ్చెదను. ఇంటికిపొమ్ము ” అని యెను.

ఇదియంతియు సురాపానమహత్యమే యని సుధాకరులు తలఁచిరి. శ్యామసుందరుఁ డంతలో “ నీభార్య నితఁడు వివాహము చేసికొనదలఁచెనఁట గాదా? అప్పటి యభిమానమోహము లింకను నీతని హృదయమునం దుండనోపు”ననియెను. శాంతాజీసుధాకరులు మారుమాటాడక వెడలిపోయిరి. వారిరువురును దిన్నగా మోహిని కీవృత్తాంతము నెరింగించుటకై యరిగిరి. సుధాకరునిఁగాంచి మోహిని నిశ్చేష్టితయయ్యెను. ఆమె తత్క్షణమే మనోహరునిఁగాంచి “ సుధాకరా ! నీతో నే నొకమాట చెప్పవలయు ” ననియెను.

“ అదియేది ? ”

“ చెప్పుటకు నోరు రాకున్నది ”

“ అది యేవిషయమునకు సంబంధించి యున్నది ? ”

“ అది చెప్పినచో నింకేమున్నది ?”

"అయ్యో! అది చెప్పితీరవలయును చెప్పుటకు మన సొప్పకున్నది"

"మోహినీ! నీవు పలుకుదాని కేమియు నర్థము లేదు. మఱియు నాహృదయ మత్యధికముగా కలవరము నొందుచున్నది. అదేదయో వేగముగా చెప్పుము."

"అయ్యో—"

"మోహినీ! నాకాలస్య మగుచున్నది. అపుడే యొంటి నది. మనోహరుఁ డేమైన ననెనా యేమి?"

అవును. నిన్నురానియ్య—"

కారణము?"

"దురూహ్యము"

"ఆహా! నే ననుకొనిన ట్లయినది గదా! ఇది నిజముగా మనోహరునికి జనించిన యూహగాదు. కుత్సితుఁడగు శ్యామసుందరుని పన్నుగడయే. కాని, మోహినీ! నిన్ను నేను నాసహోదరివలెనే భావించుచుంటినే! మనోహరుఁ డేల నాపై ననుమానపడవలె? సరే. యెన్నటికైన శ్యామసురదరునిపైఁ గసిదీర్చుకొనియెదను. ఆహా! మనోహరుఁ డెంతలో మారిపోయెను! ఆతనిసద్గుణము లన్నియు నెంతలో నశించెను!" అనుసరికి మద్యపానమత్తుఁడై, యిటునటుతూలుచు మనోహరుఁ డేతెంచెను. ఆతనిఁజూచి సుధాకరుఁడు స్తంభితు డయ్యెను.

చేతిబెత్తమును, తనకరమునం దున్నయొకగ్రంథమును నచ్చట నున్నబల్లపై నుంచి లేచి నిలువబడియెను.

సుధాకరునిఁ గాంచఁగనే మనోహరునిహృదయకుహరమున కోపానలము జాజ్వల్యమానముగా ప్రజ్వరిల్లసాగెను. అంత నాతఁడు రోషకషాయితనేత్రుఁడై "ఇప్పుడేఁగదా విన్నునాయింటికి రావద్దనియు, మోహిని పేరెత్తవలదనియు బోధించియుంటిని. ఇంతలోనే శునకమువలె గృహమును ప్రవేశించి నాభార్యతో సంభాషించుచుంటివా! ఇంకను జూచెదవు పొమ్ము." అనియెను. సుధాకరుఁడు నీరవుఁడై నిలువఁబడియుండెను. మనోహరునికి కోపము హెచ్చెను. అంత నాతని కన్నులనుండి విస్ఫులింగములు రాలుచుండ "ఇంకను పోవేమి" యని యొక్క బొబ్బపుబొబ్బ పెట్టెను. మనోహరుఁడు పలికినపలుకులన్నియు విని సుధాకరుఁడు విషణ్ణవదనుఁడై వెడలిపోయెను.

సూర్యుఁగజముల దూరముననైనదాటకపూర్వమే యాతనిబెత్తమును, విలాసదండమును జ్ఞాపకము వచ్చెను. ఆబెత్తమాతని కత్యధికోపయోగకర మగునదియై యుండెను. అందుచే సుధాకరుఁడు వెనుకకు మరలి దొడ్డితలుపుదగ్గఱకు బోయి తలుపుతట్టెను. మోహిని తలుపుదెఱచెను. సుధాకరుఁడు లజ్జావనతవదనుఁడై నిలువఁబడి యుండెను. అంత నామె "సుధాకరా! మరల నేలవచ్చితివి?" అనియడుగఁగా సుధాకరుఁ డామె నుద్దేశించి "చేతిబెత్తమును గ్రంథమును మరచిపోతిని వాటిఁగొనుటకై

మరల వచ్చితిని." అంతట నామె లోనికేగి పుస్తకమును చేతిచిత్రమును దెచ్చియిచ్చెను. వాటి నాతఁడందుకొని "మోహినీ! ఇదియే కడసారిచూపు; వెడలి పోవుచున్నాను" అనెను. అంత "సుధాకరా! ఏల యిట్టి యమంగళవాక్యములఁ బల్కెదవు?" అనియెను. సుధాకరుఁడు—నన్ను మరిచిపోక కొంచెము జ్ఞాపకముంచుకొనుము! దయయుంచుము! నీహృదయమున నీ విద్యార్థునికిఁ గొంచెము చోటిమ్ము.

మోహిని—సుధాకరా! నిన్ను మరువను. కాని, నాహృదయం దీజన్మమున నీకు చోటు దొరుకదు. అటులొనరించి నాస్వామియెడ నపచారము చేసినదాన నగుదును. ఇపుడు నేనేమి చెప్పగలను? ఆడువాండ్రు సహజముగా దుర్బలహృదయలు. నేను మరియొకజన్మమే యున్నచో నీపరమమంగళాకాంక్షి నని మాత్రము చెప్పగలను.

సుధాకరుఁడు—కాదు. నే నాస్నేహ మభిలషించుట లేదు. సముద్ర సదృశమగు నీహృదయమునం దణుమాత్రమైన చోటుఁ దొరకదా?

మోహిని—దొరకదు. ఎవ్వఁడు నాభర్తగానుండ ప్రేమాకాంక్షి యగుచున్నాఁడో యతని కిసుమంతైన చోటు దొరకదు. మానవులు పక్షినిగాని, శునకమును గాని, పెంచి దానియం దగుపరుచునంతస్నేహమైన నీయెడ జూపజాలను; మనుజన్మమున—

సుధాకరుఁడు—ఈలోకమున లేకపోయిన పోనిమ్ము—అనుచుండఁగనే యామె నయనములనుండి యశ్రువులు ప్రవ

హింపఁ దొడఁగెను. ఆతనికి గూడ అమితముగా దుఃఖము వచ్చెను. శిలావిగ్రహములవలె నిలువఁబడి వారిరువురును నట్లే నిలువఁబడిరి.

మనోహరుఁడు గృహాభ్యంతరమున కేగి భోజనశాల లోనికేగి యాకలి వేయుటచే కొన్ని ఫలములను దీసికొనివచ్చెను. మోహిని యచ్చట గనిపింపలేదు. అంత నాతఁడు "మోహినీ" యని కేకవైచెను. ఆమె మనోహరునిపిలుపు విని లోనికేగెను. సుధాకరుఁడువిచారపూరిత హృదయముతో నిల్చి మరలెను. " ఏముచేయుచుంటివి " వని యడిగెను. "ఏమియును లే" దనియెను. "ఏమియును లేదా?" యాతఁడు మరల నడిగెను. ఆమెనీరవయై యుండెను. ఇది గాంచి మనోహరుఁడు దొడ్డితలుపు తీసి చూడగా సుధాకరుఁడింటికి పోవు చుండుట గోచరించెను. ఇది చూడగనే యాతని కత్యధికముగా కోపము గలిగెను, అంత మోహిని జూచి "ఛీ! దుర్మార్గురాలా ! అసత్యము పలికెదవా? చూడుము. నిన్నేమిచేసెదనో. సుధాకరుని రెండుమూడుదినములలో తుద ముట్టించెద"నని మేడపైకేగి తనివిదీర మద్యమును గ్రోలి పర్యంకముపైఁబరుండి యచ్చటనేయున్న యున్మత్తవాతాయనమునుండివీచుచున్న మారుతము ననుభవించుచు నిదురపోయెను. మోహినిగూడ కొంచెము సేపు మేల్కొని యుండి నిలయద్వారములన్నియు బంధించి మనోహరుని పలుకులను, సుధాకరుని జాలికరములగు మాటలను దలఁచుకొనుచునిదుర జెందెను.

౧౫

శ్యామసుందరుఁడు గంగారామజయసింగులతో వినోదమందిరమున నొకనాఁడు దేనినో గురించి బోధించుచుండెను. వారలపుడీవిధమున సంభాషించిరి.

శ్యామ—గంగారామా! నేనుచెప్పినది మీకుపూర్ణముగ బోధపడినదా? అదియట్లుండ మఱియొకటి గలదు. మనచే ...లో నిపుడొక పైసయైన లేదు. కనుక నిప్పుడు సుధాకరుని ...మున కేగుదము. వానికి చాలధనముగలదు. గృహము ... ప్రస్తుతము లేకుండెనా మంచిదే! ఒకవేళ నున్నయెడల కొంచెముసేపు సంభాషించి తిరిగివత్తము; లెండు. త్వరగా ప్రయాణముకండు.

గంగా—జయసింగ్! అవును. త్వరగా పోవుదము లెమ్ము; నీచిరుతువాకేని గూడ తెమ్ము.

అంతట వారందరును లేచి సుధాకరుని గృహమున కరిగిరి; సుధాకరుఁడల్పాహారార్థము కాఫీనిలయమున కేగెనని పరిచారకుఁడు విన్నవించెను; మఱియు నాపరిచారకుఁడు, శ్యామసుందరుఁడు మున్నగు వారందరును తనయజమానుని కమంగుమిత్రులని మనసెంచి వారిని సగౌరవముగ లోనికిఁ దోడ్కొనిపోయి హాలునం దొకచోట గూర్చుండఁ జేసెను; వారి కనతిదూరముననే ఒకయిరుకుమందసముండెను; దానిని

గాంచి జయసింగు "శ్యామా! సుధాకరుని సేవకుఁడు మనల నుచితప్రదేశమునందే కూర్చుండఁ బెట్టినాఁడు. మన మాతని నిపుడెచ్చటనైన కంటిమేని, మనయుద్దేశము నిరభ్యంతరముగ నెఱవేరును" అనెను. శ్యామసుందరుఁడు మందస్మితవదనుఁడై, సుధాకరుని సేవకుని బిలచి " నీ వీరూప్యములనుగొని యొకబాణిది సీసాయును, కొన్ని తినుబండారములను దీసికొని రమ్మని యెను; వారియాజ్ఞ నాతఁడు వ్రాసి వేయలేకపో... వలయున, వారందరును తనయజమానునిమిత్రులు. అ నాతఁడు వెంటనే యంగడి వీధికిఁ బోయెను

శ్యామసుందరుఁడు మారుతాళపుచెవితో నాయిను పమందసమును దెరచెను. తోడనే వారినేత్రములకు మిరుమిట్లు గొలుపుచు ననేకసువర్ణనిర్మితభూషణములును సుమారు పదునైదువేలరూప్యములు గలసంచియును దృగ్గోచరమయ్యెను; వారాయాభరణములును, ధనమును బంచికొని పెద్దమనుష్యులవలె నచ్చటనే యున్నవార్తాపత్రికను జదువుకొనుచు గూర్చుండిరి.

కొంతసేపటికి సుధాకరుఁడే తెంచెను. శ్యామసుందరాది వ్రిభృతులు తనకు శత్రువులైనను మిత్రులవలెతన గృహమున కరుదెంచుటచే వరికించక తప్పదాయెను. సంభాషణ వశమున గతదినమురేయిని గడచిన దొంతయు నుడివెను. అంత వారి కీవిధమున సంభాషణ జరిగెను.

శ్యామ—సుధాకరా! నీకుఁ గోపము వచ్చినను సరియే గాని నిన్నాతఁడుతనగృహమునకు రావల దనియు, నాతని భార్యతో సంభాషణ చేయవలదనియు నొక్కి వక్కాణించిన పు డాతనిమాటలను పాటించక వ్యతిరిక్తముగాఁ బ్రవర్తించి నందులకు నీకిట్టి శాస్తి కావలసిన దే.

గంగారాముఁడు—నిజము;

జయసింగు—నీకిసుమంతైన బుద్ధిలేదు. నీహృదయమున [illegible]గా దురుద్దేశము గలదని నీనడవడియే చెప్పుచున్నది; [illegible]ము కలవాఁడవైనచో నాతనిగృహమునకు రెండవపర్యాయము పోకుండ నుందువు

[illegible]ధా—ఛీ! దుర్మార్గా! నోటికి వచ్చినట్లెల్ల వాగెదవు; నోరుమూయుము;

జయ—ఏ—

సుధా—ఛీ! మరల నోరెత్తిన తన్నెదను;

అంతట జయసింగు కొంచెము దూరముగాఁబోయి తనచిరుతుపాకిని దీసి "ఏమి! ఇందాక ననినమాటల నిపుడనుము" అనెను. సుధాకరుఁడది చూచి యత్యుగ్రుఁడై గంభీరస్వరమున "యేమి" యనెను. జయసింగుచకితుఁడై సుధాకరు [illegible] జడిపింపఁబోయి యొకసారి యదలించెను. కాని, అకటా! ఆమరుక్షణముననే యాచిరుతుపాకియందలి గు[illegible]ను సుధాక

రునిహృదయమున జొచ్చెను; తోడనే యాతఁడు "హా" యను చు నేలకొఱగెను.

ఇది చూచి జయసింగు భయకంపితగాత్రుఁడై చలనరహితుఁడై చేష్టలుడిగియుండెను. నిజముగానాతఁడిట్లాననిదలఁచలేదు. అంత నాతనికి తన్నురి దీయుదు రనుభయ మావహించెను. ధైర్యమంతయు దిగజారెను. వణకుపుట్టెను. అంతనాతఁడు తడబడుచు "శ్యామా! ఏ—ఏమి చేయుదను! అయ్యో! ఇట్టు కానని యెన్నడును భావించ లేదు; నే—నేను—[illegible] యతనిని జడిపించుటకై—అ—అదలించితిని-కాని,అ[illegible] కార్యము—మించి—మించిపోయినది—క—క—క[illegible] మాలోచింపుము—అయ్యో!" యనియెను. గంగారాముఁడీభీకరదృశ్యమును వీక్షింపలేక దూరముగఁ బోయినిలువఁబడియెను. శ్యామసుందరుఁడు కింకర్తవ్యతామూఢుఁడైయుటనున్న వాతాయనమునుండి వీధివైపు గమనించుచుండెను; ఇంతలో మనోహరుఁడు వచ్చుచుండుట యాతనికి కనిపించెను. అపుడాతఁడు "జయసింగ్! భయమునొందకుము. మనోహరుఁడు వచ్చుచున్నాఁడు. గంగారామా! నీదగ్గఱనున్న మత్తుమందుసీసానిటు దెమ్ము" అనియెను. గగారాముఁడు తన జేబునందున్న సీసాను దీసి శ్యామసుందరుని కందించఁగా నాతఁడు దానినిగైకొని ద్వారముచెంతనే నిలువఁబడియుండెను; మనోహరుఁడు లోనికరుగిడెను. వెంటనే శ్యామసుందరుఁడాతని కామత్తుమందు

వాసనజూపఁగా నాతఁడు స్మృతిహీనుఁడై క్రిందఁబడిపోయెను.

అంత శ్యామసుందరుఁడు మనోహరుని జేబునందున్న చిరుతుపాకిని దీసి సుధాకరునివైపుంచి యాతని జేబునందున్న యొకగడియారమును కొన్నిరూప్యములను దీసికొని, తిన్నగా రక్షకభటులచే మనోహరునిఁ బట్టించి శిక్షింపఁ జేయుటకై రక్షక[illegible]లయమున కేగెను.

౧౬

తానువ్రాసిన లేఖ ననుసరించి యానాడే సాయంసమయమున నిర్మల మనోహరముగ నలకరించుకొని భోజనానంతరము తన ప్రేమాకాంక్షియగు జయశంకరుని గృహమున కేగెను. శ్యామసుందరుఁడు తన్నామె యానవాలు బట్టకుండుటకై మారువేషమును దాల్చియుండి, యీమెను గాంచగనే యానందకందళితహృదయారవిందుఁడై, సాదరమున లోనికిఁ దీసికొనిపోయెను. ఇరువురును డాబాపై నున్నగదియందుపవిష్టులైరి. అంత నాతఁడామె నుద్దేశించి "నిజముగా నీవీదినమున వచ్చెదవని యనుకొనలేదు. నీరాకకు నాపూర్వజన్మకృతపుణ్యఫలమే కారణము. ఏదీ! యొకపాట!" అనగా నామె మందస్మితవదనయై "మీరట్లనదగదు. నాయనుపమపుణ్యఫలము వలననే మీరుయీదీనురాలికి లేఖ నుల్లేఖించుట తటస్థించినది"

అని రెండు గీతములను బాడెను. తరువాత చాలసేపు సరస సల్లాపములతో గాలక్షేపముఁ జేసిరి.

ఇటులుండఁగ నచటనేయున్న గడియారము పదిగంటలు కొట్టెను. అంతట శ్యామసుందరుఁ డేదియో జ్ఞప్తికిరాగా యులికిపడి నిలువఁబడియెను. నిర్మల ఈవిషయమును గమనిం చలేదు. అతఁడు వెంటనే యొక సువాసనగలిగిన పానీయము నొక గ్లాసునందుఁబోసి మరల నొక దాపికమున ... జేర్చెను. మరియొకగ్లాసునందును, సువావనగలపానీయ ... బోసెను. కాని, యీపర్యాయము దాపికమందుగలు ... అంత నాతఁడొకగ్లాసునం దున్న పానీయమును గ్రోలి ... కముఁ జేర్చినగ్లాసును నిర్మలచేతి కందించెను. ఆమె యాతని జూచి "ఇదియే" మని యడుగఁగా, నాతఁడు "యిది మంచి పానీయము. చాలరుచిగనుండును. నిషాపదార్థము లేవియునిందు గలియలేదు. త్రాగుము" అనియెను. నిర్మల పానీయమును గ్రోలెను. పిదప వారిరువురును తాంబూలచర్వణముఁ గావిం చిరి.

కొన్ని నిముసములు గడిచిన పిమ్మట నిర్మలకు మనో వై కల్యము గలిగెను. మరల నామె "అబ్బా! వికారము గలుగు చున్నది. ఒళ్లుతిరిగుచున్నది." అనియెను. శ్యామసుందరుఁడు "అది పట్టిభ్రాంతి. నిర్మలా! నీకేమియు భయములే" దని యెను.

నిర్మలకు క్రమముగా స్మృతి తప్పుచుండెను. మరికొంతసేపటి కామె చైతన్యవిహీనయై క్రిందఁబడిపోయెను. అంత నాతఁ డామెకంఠసీమ నలంకరించుకొన్న యాభరణముల నన్నిటి నొలిచికొని యచ్చటనే యున్న యినుపమందసమును దెరచి, యందున్న బాకునుగైకొని, కఠినహృదయుఁడై యామె హృదయమున బొడిచెను. ఆయుత్తరక్షణమున నెరుధరము పైకిఁ జిమ్ముకొనుచు వచ్చెను. వెంటనే యాతఁ డామెను క్రిందకు [illegible]ను. ధరించినవస్త్రములన్నియు రక్తధారావృతములై [illegible]యంకరముగ నుండెను. ఆభయంకరదృశ్యము నాతఁడు [illegible]టలేకపోయెను. కాని, ఎట్టకేలకు ధైర్యముఁదెచ్చుకొని యామె మృతకళేబరము నొకగోనెసంచియందుఁబెట్టి, బిగియగట్టి, తనకు విశ్వాసపాత్రుఁ డగుసేవకుని బిలిచి “కృష్ణ చంద్‌! నీవు నాకు నమ్మకమైన పరిచారకుఁడవు. ఈసంచి నిపుడు ఒరులకంటఁబడకుండ నతిజాగరూకుఁడవై మన సొంతబండిపై నుంచి క్షేమింట్టను వీధియందున్న నిర్మలగృహమునఁ బడవైచిరావలయును. ఇదిగో తాళపుఁజెవి. ఆమె దగ్గరనే యున్నది. పొమ్ము, భద్రముసుమా!” యనియెను.

కృష్ణచందంగీకారసూచకముగ తలనూపి యాగోనెసంచిని భుజముపై నిడుకొని, యుద్యానవనమునందున్న యశ్వశకటము నెక్కి నిర్మలగృహమునకుఁ బోయి తలుపుదెరచి యందున్న రక్తసిక్తములగు శరీరఖండముల నావాలునందు

బారవైచి వెడలిపోయెను. కృష్ణచంద్రు కార్యము సఫలముగాఁ జేసికొనినను, శ్యామసుందరునికి మాత్రము కృష్ణచంద్రు రక్షకభటులపా లగునని సంపూర్ణముగ విశ్వసించెను. శ్యామసుందరుఁ డాందోళితమనస్కుఁడై యేమియుఁదోచక నటునిటు దిరుగుచు డాబాపైనుండెను. ఇంతలో కృష్ణచం దేతెంచెను. శ్యామసుందరుఁడధి కాతురతతో! కృష్ణా! ఏమిచేసితి” వని యడిగెను. అంతట కృష్ణచంద్రు తనయజమానుని గాంచి “ప్రభూ! తమయాజ్ఞానుసారముగ కార్యము సాఫల్యముగాఁ జేసి వచ్చితి” నని నిదురించుటకై క్రిందకుదిగిపోయెను. సుందరుఁడుగూడ నిదురజెందెను. పాపకార్యమునాచరి యాతనిహృదయమున లేశమాత్రమైన భయము లేకుండెను. అవును. క్రూరహృదయు లగుహంతకులకు భయమెక్కడిది.

౧౨

కొంతసేపటికి మనోహరునకుఁ దెలివి కలిగెను. అతఁడు లేచి చూచుసరి కచట నెవరును లేకుండిరి. తనకరమునందొకచిరుతుపాకి యుండెను. అది సుధాకరుని హృదయమునకు సూటిగానుంచఁబడియెను. అపుడాతఁడు లేచి, ఆలస్యము చేసినచో ముప్పువాటిల్లగలదని తలఁచి వెడలి పోయెను. రాజవీధినేగినచో రక్షకభటులు నన్నుబట్టుకొందురని సందులలో నుండి పోవుచుండెను.

సుధాకరుని హత్య చేసితినని మనోహరుఁడు భావించుచుండెను. ఒకవేళ తానాతని జూచినచో నట్లేల క్రిందఁబడిపోవలయు నను సందేహము కూడ బుట్టెను. కాని, వానికి మద్యపుని పాకారణమై యుండవచ్చునని తనలో తానే సమాధానపడెను. తుదకు కోపపరవశుఁడై తానే సుధాకరునిఁ జంపితినని నిశ్చయించుకొనెను. ఆతని హృదయము సందమితముగ దిగులు జనించెను. ఆతని తల తిరిగిపోవుచుండెను. ఇంతలో నాతఁడు గ[illegible]మును సమీపించెను. వెంటనే యతఁడు లోనికేగెను. [illegible]రివేళ కావచ్చునపుడాతఁడొక దీర్ఘనిశ్వాసము విడిచెను. [illegible] మోహిని గదియందు కూరుచుండి యుండెను. మనో[illegible]డామెయున్న గదిలోనికేగెను. మోహిని లేచి నిలువఁబడియెను. మనోహరుని ముఖమున భయము, విచారము మూర్తీభవించి యుండెను. అంత నాతఁ డచ్చటనే యున్న సోఫాపై చతికిలబడెను. అతఁ డాలోచనాధీనుఁడైయున్నట్లుండెను. మోహిని తనపతి చర్యను జూచి కారణమేమైయుండునాయని సంశయించుచుండెను. చూచుచుండగా మనోహరుని లోచనములనుండి యశ్రువులు రాలదొడఁగెను.

మోహిని యది గాంచి స్తంభితయై, వేగముగ తనమనోహరుని యొద్దకుఁ బోయి "ఏల మీరిట్లు పలవించుచుంటిరి? ఏమైన నాపద సంభవించెనా? కారణము తెలుపుఁడు" అని దీనముగాననియెను. దుఃఖమాతనికిఁ బొర్లి పొర్లి వచ్చెను. అంతనాతఁ

డామెను లేవదీసి ప్రక్కను గూర్చుండఁ బెట్టుకొని, ఆకులస్వ రమున 'మోహినీ! నేను నిజముగా మహాపాపిని. దుర్మార్గుఁడను. హీనుఁడను. నరాంతకుండను. అయ్యో! ఎంత ఘోర ము నాచరించితిని! ఈజన్మమున నింక నాకును నీకును నిది యే కడపటి చూపు. ఇంక నొకగంటలో రక్షకభటుల పాల గుదును. నేఁజేసిన నేరమున కురిదీయుటయే తగినశిక్ష. అయ్యో ఇఁక రెండు మూఁడుగంటలలో నేనురిదీయఁబడుదును మోహినీ! అబ్బా!—నాతల తిరిగి పోవుచున్నది. నాహృదయము విధముల భిన్నమైపోవు చున్నది. అయ్యో!—అయ్యో! అనుచు సోఫాపైఁ బడిమూర్ఛిల్లెను

ఇంతలో శాంతాజీయే తెంచి "అమ్మా! ఇదియే మి" యని యడుగగా నామె విచారించుచు జరిగిన సమాచా రమంతయు క్లుప్తముగా నుడివెను వారిరువురును నాతనికి శై త్యోపచారములను జేయఁగా కొంతసేపటికి చైతన్యము గలి గెను. మోహిని మనోహరునుద్దేశించి "మీరెవరినైన కఠిన హృదయులై చంపునంతటి ధైర్యవంతులు గారు. మీహృద యము శిరీషకుసుమమువలె కోమలమైనది. నిజముగా మీరు భ్రాంతి నొందు చున్నా"రనియెను. మనోహరుఁడు"అయ్యో! లేదు. నిజముగాఁ జంపితిని. లేకున్న నాచిరుతుపాకి యొందుల కట్లుండును?

మోహిని—అయినచో మీరెవనిపై ననుమాన పడు చుంటిరి?

మనో—సు—సుధాకరుని.

మోహిని—ఆఁ! సుధాకరునా”! యనితన యాశ్చర్యమును వెల్లడించెను. ఆమె యిది నిజమేమోయని సందేహించెను. కాని తనపతి మాత్రము హంతకుఁడు కాఁడని యామె దృఢచిత్తమైయుండెను శ్యామసుందరుఁడు కాని, మరియెవరైన గాని సుధాకరుని జంపియుందురని యామె తలఁచెను.

శాంతాజీ వీధివైపు గమనించు సరికి శ్యామసుందరుఁ రక్షకభటసమేతుఁడై వచ్చుచుండెను. అదిచూచి “శ్యామ దరుఁడు రక్షకభటులతో వచ్చుచున్నాడు బాబూ”యనెను. డనే మనోహరుఁడబలవలె బిగ్గరగా రోదనము చేయుచొడఁగెను, కాని,శాంతాజీ యాతని నూరడించి ‘బాబూ! ఇది విలపించుటకు తగిన సమయము గాదు. మీరెచ్చటకైన తత్క్షణము పారిపోవుట శ్రేయోదాయకమైన కృత్యము” అనియెను.

మనో—అట్లు పారిపోవుదునన్నను చేతనొకపైసయైన లేదుగదా! కోఠియందున్న ధనమంతయు ఖర్చుపడిపోయెను. మోహిని యాభరణముల నన్నిటిని విక్రయించితిని. ఇఁకేమి గతి యున్నది?

శాంతాజీ—లేకేమి. మీదగ్గర సేవకుఁడనై యుండియు మీకట్టియాపత్కాలమందు సహాయము చేయకపోవు టెంత పాపము! నాదగ్గర రెండువందల రూప్యము లున్నవి. మీరు ధూమశకటముపైఁ బ్రయాణము చేయవలదు. మననగరము

నకు పశ్చిమదిశయందొక యరణ్యముగలదు. దానిని దాటి నచో నొకగ్రామము కనిపించును; మీరచ్చటి నుండి యెచ్చటి కైనఁబోయి మాకు లేఖామూలముగఁ దెలియపరచినచో మే మును అట కరుదెంతుము.

మనో — మోహినీ! నీవువచ్చిన దాదిగ నొకమారైన సంతోషముగ నీతోడ గడుపలేదు. మరియు ననేకబాధల నొందించితిని. ఇపుడీ యాకస్మికసంఘటనము వలన మనము మరల విడిపోవుచున్నాము. రెండుమాసములలో నొక లేఖ వ్రాసెదను. మీరపుడు నేనున్నప్రదేశమునకు రండు; నీవ పతివ్రతవు; పావనగుణశోభితవు; నీపాతివ్రత్యప్రభావమే నిన దలనుండి రక్షించును.

ఇంతలో శాంతాజీ రూప్యములను దెచ్చియిచ్చెను అంత మనోహరుఁడామె నొకతూరి బిగియార కౌగిలించికొని, అశ్రుపూరితలోచనములతో, విచారపూరితహృదయముతో నాతఁడిచ్చిన రూప్యము లందు నూటయేబది రూప్యములను మాత్రమే గైకొని దొడ్డిదారిని సందులలో మాయమయ్యెను;

౧౮

శ్యామసుందరుఁడు, రక్షకభటాధ్యక్షునితో మనోహరుని గృహమున ప్రవేశించెను; శాంతాజీ లోపలనుండి యేతెంచి "అయ్యా! ఎవరి కొరకు మీరు ఇచ్చటకు వచ్చేసిరి?" అని యడిగెను.

రక్షకభటాధ్యక్షుఁడు—మేడమా! మనోహరుని కొఱకు.

శాంతాజీ—ఆయన లేరు.

రక్షక—ఎచ్చటకుఁ బోయిరి?

శాంతాజీ—ఏమో! మేమెఱుగము;

రక్షక—అబద్ధము లాడకుము

శాంతాజీ—ఏమి! అసత్యములా యివి?

రక్షక—నిక్కముగ.

శాంతాజీ—మీరురుజువుచేయగలరా?

రక్షక—ఈగృహమును మేముసోదాచేయవలెను;

శాంతాజీ—యజమానుడు లేడే!

రక్షక—నీవుంటివి. చాలును.

శాంతాజీ—ఇఁక మీయిష్టము.

అంతట వారందఱును లోన బ్రవేశించి అన్నిగదులును వెదకిరి గాని మనోహరుఁ డగుపించలేదు; రక్షకభటాధికారి వెడలిపోయెను; శ్యామసుందరుఁడు మోహినినిజూచి "మనోహరునిపట్టుకొనుటకే రక్షకభటులేతెంచినారు. నీకు కారణము తెలియునా" యనియడిగెను; కాని,ఆమె యేమియు మారుపలుకక లోనికేగి శాంతాజీతో నదిచెప్పెను. శాంతాజీ వెలుపలికేతెంచి "శ్యామసుందరా! స్త్రీలతో బహిరంగముగ నెన్నడును పలుకగూడదనియెను. శ్యామసుందరుఁడు మరల రేపు వచ్చెదనని వెడలిపోయెను. గృహమున తనకొఁ కిరువురుమిత్రు

లు వేచియుండిరి. వారిరువురునీతనిఁజూచి మందహాసము గావించుచు "మనోహరుఁడు పట్టుబడెనా?" యనియడిగిరి; అంతట శ్యామసుందరుడు "లేదు. లేదు. ఆతఁడెచ్చటికో వెళ్లియుండె నట; మరల రేపు వానిగృహమున కేగుద"మనియెను. అంతట వారీవిధమున సంభాషింపసాగిరి;

శ్యామ—ఇఁక కర్తవ్యమేమి ?

గంగా—ఏమున్నది? నేరమునుండి తప్పించుకొంటిమి గదా !

జయ—నిజముగా నీవు నన్ను రక్షించితివి;

శ్యామ—నాకిప్పుడు పనియున్నది; మీరు సాయంకాలమునుగాని రేపటి యుదయమునగాని రండు;

గంగారామ జయసింహులు శ్యామసుందరుని వీడ్కొని వెడలి పోయిరి; అంత వాతఁడుకృష్ణచంద్రుని బిలిచి "ఈలేఖను కొని రక్షకభటాధికారియగు నారాయణలాలున కిమ్ము" అని యొక లేఖనివ్వగా, వాతఁడద్దానిని దీసికొనిపోయి నారాయణలాలున కిచ్చెను; ఆతఁడా లేఖను విప్పిచూడఁగా నందిటులుండెను

రక్షకభటాధ్యక్షులగు నారాయణలాలు మహాశయునకు శ్యామసుందరుఁడువ్రాయునది; మిత్రసత్తమా ! ఉదయమున నేను మనోహరుని గృహమునకు మిమ్ముఁదీసికొని పోవుటయు నట కార్యము సఫలముగాక నిష్ఫలమగుటయు తమకు

దెలిసినవిషయములే. మరియొకవింత; మనోహరుఁడు సుధాకరుని హత్య చేయుటయేగాక మరియొక వనితను జంపినట్లు తెలియ వచ్చినది; సాక్ష్యము గలదు; తమ రాక పరియాయ మిచ్చుటకే తెంచిన సంగతులన్నియు బోధపడును; ప్రస్తుత మింత కంటెనేనేమియు వ్రాయజాలను. మధ్యాహ్నము తమ రిచటకు దయయుంచి తప్పక రావలయును."

ఇట్లు
విధేయుఁడు
శ్యామసుందరుడు;

లేఖను చదువుకొని మధ్యాహ్నము వచ్చుటకు వీలు లేదు. రేపు వచ్చెదనని చెప్పు మనఁగా కృష్ణచంద్రు వెడలిపోయెను. శ్యామసుందరుఁడు కృష్ణచంద్రునికొఱ కెదురు చూచుచుండెను; కృష్ణచంద్రు శ్యామసుందరునితో జరిగిన దంతయు విన్నవించెను. అంతనాతఁడు వానిని జూచి "కృష్ణా! నీవు రేపతిజాగరూకుఁడవై మెలగవలయును. నీవే సాక్షిగా నటించుము. నిన్నటిరేయి బంధుగుల గృహమునకుఁ బోవుచుండ మనోహరుఁడు కనిపించెననియు నాతని నీవిదివరకెఱుఁగుదుననియు చెప్పుము; తరువాతపనియంతయు నేనే చక్కజేసికొనియెదను" అనియెను; కృష్ణచంద్రుఁ డటులనేమెలఁగుట కంగీకరించి లోనికేగెను శ్యామసుందరుఁడెచటకో పనియుండి వెడలిపోయెను.

౧౬

సాయంకాలమయ్యెను; ఆకసము నీలమేఘములచే నావృతమైయుండెను. గాలి హూహూరుమని వీచుచుండెను, దిగంతమంతయు గాఢతిమిరావృతమై యుండెను. కొంతసేపటికి వర్షపు చినుకులు టిప్ టిప్ మనిపడసాగెను; వృక్షములు వాలిపోవుచుండెను. మఱికొంతసేపటికి వర్షము సంతతధారగా గురియసాగెను; మేఘములు భీషణముగా గర్జించుచుండెను; ఉరుము ఉరుముచుండెను. ఆయవిరళవృష్టిపాతశబ్ద మతిభయంకర నుండెను; మర్త్యదేవతాగర్భకుహరము వోలె భీభత్సజన యున్న యొకసాంద్రారణ్యము నుండి యొకపథికుఁడు పోవుచుండెను; ఆవర్షాంధకారము, మేఘగర్జనము, మహాభయోత్పాతముగనుండెను. ఆ బాటసారి మిగులడస్సియుండెను. చీకటి రెట్టించి కన్నుల కేమియు గానరాకుండెను. ఆయంధకారజలధి నీదుచు నాతఁడు "అయ్యో! నేనెంత దురదృష్టవంతుఁడను! ఉదయమునుండియు నెక్కడప్రదేశమందుగూడ నిసుమంతైన విశ్రాంతిలేకుండ నడచివచ్చుచున్నను గమ్యస్థానమును జేర నశక్తుఁడనైయుంటినిగదా! కాళ్ళులాగుచున్నవి. నేనింక నడువజాల. ఆహా! నాజీవనమునయున్న సౌఖ్యదాయకమైన దినములు గడచిపోయినవి. ఇఁక నన్నియు కష్టపుదినములే. భాగ్యలక్ష్మి వీడినది; మహాదారిద్ర్య పెనుభూతము నన్నాశ్రయించినది. అకటా! దారిద్ర్యము నే నెట్లనుభవింతును! ఆహారము లేదు; దాహము

గుచున్నది. ఈయంధ కారమున నేనెచ్చటికేగుదును? ఈయరణ్యమనంతముగ నున్నదే! వస్త్రములన్నియుఁ దడిసిపోయినవిగదా! ఏమిచేయుదును! దైవమా! నాకెన్ని యిక్కట్టులఁ దెచ్చిపెట్టితివి? ఛీ! తుచ్ఛపుజీవనము జీవించుటకన్న చచ్చినమేలు.

"ఓజగద్రక్షకా! నేనింక హీనజీవితమును గడుపలేను. మానవులు భాగ్యవంతులై జనించి, దారిద్ర్యము ననుభవించుట [illegible]ర్భరము. ఈప్రపంచము నాకిప్పుడు మరుభూమిగ గోచరిం[illegible]న్నది. నాకీజీవనముపై విరక్తి గలుగుచున్నది. నేను దరి[illegible]యి ననుభవింపఁజాలను.' అని తలపోయుచుండఁగా నొక [illegible]పు మెరసెను. ఆక్షణమునసే యాతనికొక సరోవరము చక్షుర్గతమయ్యెను. అంత నాతఁడా నదీతీరమునకుఁ జని యందలి వినిర్మలజలమును కడుపారగ్రోలి క్షుత్పిపాసానివారణముఁ జేసికొని యెను. అచ్చటనే యొకశిలయుండెను. దానిపై నాతఁడు గూర్చుండి" దైవమా! శ్యామసుందరునినమ్మినందులకు తగిన ప్రాయశ్చిత్తముచేసినాడు. స్నేహితుఁడని నమ్మితిని. ఆహా! యెంతటి కుటిలుఁడు! సక్రమముగా సుధాకరుఁడు సద్గుణవంతుఁడు. ఆతని మాటలను బుద్ధిహీనుఁడనై పాటింపనైతిని. సద్గుణఖనియగు మోహినిని నిరసించితిని. ఈపాపమంతయు వ్యర్థముగఁ బోవునా? ఇదియే నాకు యమదండనము. నే నిహముననే చేసిన పాపకృత్యముల ఫలము ననుభవించుచుంటిని.

మద్యపానమే నాకింత దుస్థితి కలుగఁజేసినది. ఆమద్య పునిషాచేతనే నేను ద్రోహినై సుధాకరుని జంపితిని గదా! మద్యము సేవించుటకుఁ గారణము శ్యామసుందరుని జోడి మైత్రి. ఓకృపాళూ! నేనిఁక జీవించను. నన్ను వేగముగా నీపాదసరోజములకడకుఁగొనిపొమ్ము అయ్యో! యనుచుంటిని! నాకుపరమేశ్వరుని పాదపంకేరుహాములకడ తావు దొరకునా? కల్ల. నాకీ జీవితమక్కర లేదు; ఈసౌఖ్యముఁ క్కర లేదు. యునక్కర లేదు. భూలోకమునందా విరక్తిజనించె! కమా నానంటి దుర్మార్గున కర్హమైనది గాదు; నే చ్చుటను తావు లేదు.

భగవంతుఁడా! నీవెా

వి; నాకుసర

వ

౨౦

మరునాడు వచ్చెదనని కబురంపినరక్షకభటాధికారి యానాఁడే మధ్యాహ్నము శ్యామసుందరునిగృహమున కేగెను. శ్యామసుందరుఁడాతనిని సగౌరవముగ గృహాభ్యంత రమునకుఁ గొనిపోయి యొకగదియందుఁ గూర్చుండఁ గోరెను. అంతట వారీవిధమున సంభాషించిరి.

"శ్యామసుందరా! ఏల నాకొఱకుఁ గబురంపితివి?"

...య్యా! మరేమియును లేదు. మనోహరుఁడు సుధా ...పుటయేగాక మరియొకవనితనుగూడ హత్య

"ఉన్నారు కలకత్తాయందు; ఆమె సోదరుఁడు కాపురము సేయుచున్నాఁడు"

"ఆతని పేరు ?"

"మోహన్‌లాలు"

"ఆతని కీసంగతి తెలియలేదా ?"

"ఇంకను తెలియ లేదనుకొనెద"

"కారణము ?"

"ఆమెకిచట నెవ్వరును నాత్మీయులు లేరు గనుక"

"ఆమె యెందులకు హత్య చేయఁబడియెను ?"

"అది నాకు తెలియదు"

"మనోహరుఁడా హత్యచేసినది ?"

"అవును"

"హత్య యెప్పుడు జరిగెను ?"

"నిన్నటి దినమున"

"సాక్ష్యమెవరైన నున్నారా?"

"ఉన్నాఁడు. ఒకకూలివాఁడు"

"ఆతనికిని నీకును పరిచయమేమైననున్నదా యేమి?"

"ఆతఁడు కూలివాఁడు గదా !"

"అయినచో నాతని నీవెట్లెరుఁగుదువు ?"

"ఆతఁడనుదినమును మాతోటయందు కూలికి పని చేయును"

"ఆతనికిని మనోహరునకును నేమి సంబంధమున్నది?"

"వారిగృహమును గూడ కట్టుటయం దాతఁడు కూలి పని చేసెడివాఁడు"

"కూలిపనిచేసినంతమాత్రమున వారిరువురికిని పరిచయమేముండును?"

శ్యామసుందరుని కిపుడు సందిగ్ధావస్థ కలుగుటచే నాతఁడొకింత సేపాలోచించి "ఆతఁడు వారికుటుంబమును చాల దినములనుండి యెరుఁగునట." అనియెను. అంత వారక్షక భటాధికారి యాకూలివానిని బిలిపింపుమనఁగా శ్యామసుందరుఁడు కృష్ణచంద్రును బిలిచెను. కృష్ణచంద్రే తెంచి రక్షకభటాధికారికిని శ్యామసుందరునకును వినయపూర్వకముగ నమస్కరించి వినమ్రుఁడై నిలువఁబడియెను. రక్షకభటాధికారి యాతని నుద్దేశించి గంభీరముగ నిటులఁ బ్రశ్నించెను.

"నీపేరెవరు?"

"కృష్ణచంద్రు"

"కులము?"

"కాయస్థులము"

"వృత్తి?"

"కూలిపని"

"మనోహరుని నీవెట్లెరుఁగుదువు?"

"వారియింట నేను చాలకాలముంటిని"

" ఏమి ? ఎంతకాలముంటివి ?"

" రెండేండ్లకాలము "

" నీవాతని నెట్టితరినైన నానవాలుఁ బట్టగలవా? "

" పట్టగలను "

" నిన్నటిదినమున నాతఁడునునీవును నెచ్చటనైన తారసిల్లిరా ? "

" లేమింగూటను పథమునం దాతఁడు కనిపించెను "

" ఎప్పుడు ? "

" రాత్రిసమయమున "

" అపుడెన్ని గంటలగును ? "

" సుమారు పన్నెండు గంటలగును"

" నీవెంగులకు రాత్రిసమయమున నాపథము వెంబడి పోయితివి ? "

" మా బంధువుల గృహమునకు "

" నిశీథసమయమున బంధువుల గృహమున కుఁబోవు నగ్యతమేల కలిగినది ? "

" మా పెదతండ్రికి ప్రాణముమీఁదికి వచ్చుటచే నర్థరాత్రిసమయమున నచ్చటకి బోవలసి వచ్చినది. "

" మనోహరు డపుడు నీకెచట కనిపించెను ? "

" నిర్మల యను నామె గృహమున "

"గృహాభ్యంతరమున నున్న యాతఁడు నీకగుపించెనా?

"వారిగృహద్వారములన్నియు దెఱచియున్నవి"

'హత్యవిషయమై నీవేమైన నెరుఁగుదువా? "

,,ఆమె యేలనోకాని యాక్రిందనము చేయుచున్నది; ఈతఁడేవియో వాక్యములచే నామెను గఠినముగఁ దూలనా డుచున్నాఁడు. "

"అందువలన నాతఁడామెను జంపుచుండెనని నీవెట్లు ...ప్పగలవు? "

'ఆమెరోదనము నాలకించి నేనచ్చట నొకింతసేపాగితిని ఇంతలో తలుపుమూయబడెను. నేనుమరలపోవుటకై ముందు నకు మరలితిని. ఇంతలో మరల తలుపు దెరువఁబడెను. ఆదీప పుకాంతియందతనిముఖ మతిభయంకరముగనుండెను. ఆతని కరమునందున్న బాకువంటి యాయుధ మాదీపముయొక్క కాంతియందుతళుక్కునమెరసెను. దానినిబట్టి నేనాతఁడామెను వధించుచున్నాడని గ్రహించితిని. ఇదియే నాకుఁ దెలిసినవిష యము ,,సరియే! మనమిపుడామెగృహమునకుఁ బోయి హ త్యారహస్యముఁ గనిపెట్టివత్తము. శ్యామసుందరా! నీవుకూడ రమ్ము. కృష్ణచంద్రా! నీవుకూడ మావెంట రావలయును."

అంతట వారందరును బయలుదేరి కొంతసేపటికి నిర్మ లగృహమును జేరిరి. గృహద్వారము బంధింపఁబడియుండెను. రక్షకభటనాయకునియాజ్ఞ ననుసరించి వారాద్వారమును బ లవంతముగ నూడదీసిరి. వెంటనే యచ్చట నిర్మలకళేబరము

వారిలోచనములకు గోచరించెను. హాలంతయును రక్తపుము క్కలచే నిండియుండెను. రక్తధారావిచిత్రమగుహామ దేశం మత్యధికభయంకరమైయుండెను. దివాకరునికిరణములచ్చటి వాతాయనమునుండి ప్రసరించుచు రక్తసిక్తమైనయామృతశ రీరము నుచ్చ్వలితము గావించుచుండెను. శ్యామసుందరునిము ఖవైఖరి యేమియును మారిపోలేదుగాని రక్షకభటాధికారి వదన మాదృశ్యమును గాంచగనే యాతని నేత్రములనుండి రెండుమూడశ్రుబిందువులు రాలెను. ఆతని నాననము లిచే నిండిపోయెను. ఇంకనాతఁడాదృశ్యమును విలోకించలేక గృహమునుబాధించితన నిజసదనమునకు వెడలిపోయెను; శ్యా మసుందరుఁడు కృష్ణచంద్రుతో నిజసదనమున కేగెను. సూర్య మధ్యమున వారిరువురును జరిగినవింత కాశ్చర్యమునొందిరి. శ్యామసుందరుఁడు మోహినిగృహమునకు మరల నొకపర్యా యము పోవుటకై కృతనిశ్చయుఁడై గృహమునకేగి లఘ్వా హారము భుజించినపిదప వినోదమందిరమున కేగెను. రక్షకభ టాధికారి మధ్యాహ్నమువచ్చెదననియు నపుడు వారిరువురును మరల మనోహరునిగృహమున కరుగవచ్చుననియు కబు రంపెను.

౨౧

వేకువ గాఁజొచ్చెను. జాలరివాండ్రుకొందరు చేపలను బట్టుటకై వలలనుగొని నదీకూలమున కరిగి వలలనువిసరి తమ

కు దొరకినచేపలను బుట్టలలో వేయుచు సంతోషముగ హాస్యాలాపముల నాడుచు వారందరును తీరమునగూరుచుండిరి. అంత నాజాలరివాండ్రవలలలో నొకవల యెంతసేపటికిని రాకుండెను. కారణమేమైయుండునాయని యందొకఁడు నీటిలో నికిదిగెను. అంత నాతని పాదముల కేదియో తగులగా దానిని పైకితీసెను. పరికింపఁగానది యొకమనుష్యుని శరీరమైయుండెను. ఆశరీరము తీరమునకుఁ గొనిపోబడెను. ఆమనుజునివస్త్ర[illegible] విలువగల వగుటచే, నాజాలరులు త్వరితముగ నచ్చటఁ బడియున్న చిన్నపుల్లలనేరి తెచ్చి మంటచేసి యాశరీరమునకు వేడికలుగఁజేసిరి. తరువాత నాతఁడు చాల నీరుత్రాగియుండెనని వారు తలంచి యానీరును బయటికివచ్చునట్లు చేసిరి. కొంతసేపట్లు వానికి వారందరును శైత్యోపచారములఁ జేయగా నాతనికి తెలివికలిగెను.

ఇంతలో కాషాయాంబరధారియు, శాంతమూర్తియు నగు నొకయోగి స్నానార్థమై స్రవంతీకూలమున కరుదెంచి జాలరులచెంతకేగి, యటనున్నపురుషునిఁగాంచి, జాలినొంది యాతనిని వారిసహాయమున తన యాశ్రమమునకుఁ గొనిపోయెను. మరల నాతఁడానదీతీరమునకుఁజని స్నానమాచరించి నిజాశ్రమమునకుఁజనియెను. ఇంతలో పక్షులకలకలారావములతోఁ బ్రభాతమయ్యెను. తేజఃపుంజములగు బాలభానునియరుణకిరణములు ప్రసరింప నారంభించెను. ఆతనికిరణములా

ఋష్యాశ్రమమున స్మృతిహీనుఁడై కృష్ణాజినముపైఁ బరుండి యున్నపురుషుని వదనముపైఁ బ్రసరించుచుండెను. కొంత సే పటికాపురుషునకు చైతన్యము కలిగెను. అంత నాతఁడు కన్నులఁదెరచిచూచెను; ఎట్టయెదుట మహాతేజోరాశియగుయోగి పుంగవ్రుఁడు కనుపించెను. వెంటనే యాతఁడు కన్నులుమూసి కొనెను. మరలకొంతసేపటికి కన్నులువిచ్చి చూడగా నామునీ శ్వరుఁడు జపముచాలించి, లేచి ఆశ్రమమునకవతలకుఁబోయి ప్రభాకరునకుఁ నమస్కరించి లోనఁబ్రవేశించి తనకటాక్షవీ క్షణముల నచ్చటనే యర్ధనిమీలితనయనుఁడై యున్నపురు షునివంకఁబరపెను. ఆపురుషునకు యోగిచంద్రునిచూపు లతి చల్లగనుండెను.

అంతట నాపురుషుఁ డాఋషీశ్వరునకు సాష్టాంగ దండప్రణామము లాచరింపనెంచి లేవఁబోయెను; కాని, శక్తి చాలకపోవుటచే తాఁబరుండియున్న లేడిచర్మముపైఁ బడిపో యెను. అంతనామునికులతిలకుఁ డాతనిఁజూచి "బాబా! తొం దరపడకుము. ఒకపర్యాయము లేచి మెల్లగ కాలకృత్యముల ను నిర్వర్తించుకొనుము." అని యాతని లేవదీసెను. ఋషి పుంగవునిసాయమున నాతఁడు కాలకృత్యములఁ దీర్చికొని నదియందు స్నానముచేసి ఆశ్రమమునుజేరెను;

పిదప నా తేజోరాశియు, నాజానుబాహుఁడును, విశా లనమున్నతవక్షుఁడును నగు నాముని యాపురుషుని ప్రేమపు

రస్పరముగఁ జేరజేరి తనయాశ్రమమునందేయున్న కామధేనువు బోలు నొకగోక్షీరము నొకపాత్రిందుగఁబోసి కొన్నిఫలముల నొకయాకునందుంచి యాతనిముందుంచెను. ఆపురుషుఁడాఫలాహారమును గైకొన సంకోచించుచుండెను. ఇదిగాంచి యాయోగిపుంగవుఁడు "బాబా! ఏల సంకోచించెదవు. నేను నీజనకసమానుఁడను! నీవణుమాత్రమైన సంశయింపక యీపక్వఫలములను సేవింపుము. అమృతతుల్యమగు నీక్షీరమును గ్రోలి క్షుద్బాధను నివారణచేసికొను" మనియెను. మఱియు నాబుషిచంద్రుఁ డొక తాళవృంతమును గొని యాపురుషునకు విసరుచుండెను.

ఈమహాసత్కారము, ఆదరము, ఆపురుషునిహృదయమును రంజింపఁజేయలేకపోయెను. తనయెదుట నుంచబడిన మనోహరవర్ణమయములగు ఫలములు తియ్యనిసువాసన వెదజల్లుచుండెను. ఆశ్రమమునకు నలుదెసలనున్న తరులతాదుల నుండి యపూర్వపరిమళము సులయమారుతముతో గలసి హాయిగ వీచుచుండెను. కాని, యివియేవియును యాతని కానందదాయకములుగా లేవు. అవును కేల! ఇవియన్నియు నాతనికి సంతోషముఁగూర్చును? దుస్సహదుఃఖవివశుఁడైయున్న వాతనికీశాహ్యోపచారములచేనెట్లు మనఃశ్శాంతికలుగును? ఆతఁడధోముఖుఁడై యుండెను. నేత్రము లెడతెగని యశ్రుధారలఁ గురిపించుచుండెను. బాష్పవారిచే నాతనివక్షస్థలమంతయుఁ

దడిసిపోయెను. అపారమగు మనోవేదనలచే నాతని దేహము కంపింపసాగెను, అనివార్యదుఃఖానలజ్వాలలచే నాతని వదనము వాడి కృంగిపోయెను.

చాతుర్యవంతుఁడును, విజ్ఞానియునగు నామునీశ్వరుఁ డిది కనిపెట్టకపోలేదు. ఏదియో యొకప్రబలవిచారమాయువకునికిఁ గలదని యాతఁడుగ్రహించెను. అంతటనాతఁడు "బాబా నీవేల సంశయించుచుంటివి? ప్రపంచికవిషయవిరక్తుఁడ నేలకయోగి యొనరించు సత్కారము ననుభవింపఁ జాలవా? నీవదనమైఖరిని బట్టిచూడ నీవేదియో యొకదురంతసంతాపముచేఁ గుందుచుంటివని గ్రహింపనగును. నీవిల్లువాకిలి విడిచి యీభయదాటవిని బ్రవేశింపఁగతమేమి? ఎచ్చటకేని యేగుచు ప్రమాదవశమున దారితప్పివచ్చితివా? లేక నీయాత్మీయులెవరైన పరిహసించిరా? ఏకారణముచే నీవు గతదినమర్ధరాత్రియం దీభయంకరఘోరారణ్యమును బ్రవేశించితివి? వీటికన్నిటికిని గారణము పిమ్మట తెలుపవచ్చును. నీవుమిక్కిలి నీరసస్థుఁడవై యుంటివి. ముందుగా మధురరసపూరితములగు నీపక్వఫలముల దిని సుధాతుల్యమగు క్షీరమునుగ్రోలుము. ఏమియు సందేహించకు" మనియెను. అంతనాపురుషుఁడు మహానుభావుఁడగు నా మునికులతిలకుని పలుకు జవదాటనేరక యాఫలముల సేవించి దుగ్ధమును గ్రోలెను. కొంతసేపటి కాతనికిఁగల నీరసమప్పుడే మయ్యెను. సంభాషించుటకుఁ దగుశక్తి కలిగెను. అంతట వారిట్లు సంభాషించిరి.

పురుషుఁడు——యోగిచంద్రమా! నన్ను సరోవరప్రవాహమునుండి పైకితీసి రక్షించినదెవరో నేనెఱుఁగను; కాని అట్లు రక్షించినవారు మీరేయైనచో చాలపొరపా టొనరించితిరని చెప్పవచ్చును. నాయట్టిదుఃఖజీవిని——మహాపాపిని——తమవంటి సాధుసత్తములు రక్షింపఁదగదు.

యోగి——బాబా! నీవుపలుకుమాటలయందలి యర్థ మేమో నా కేమాత్రమును దెలియుటలేదు. నీవెవరవు? నీనివాసమెచ్చోట? కంటకభూయిష్ఠమగు నీభయంకరారణ్యము నేల నీవర్థరాత్రమందుఁ బ్రవేశ మొనర్చితివి? నీకుఁగల విచారకారణము తెలుపనగునేని తెలుపుము.

పురుషుఁడు——మహానుభావా! ఏల నన్నిట్టి ప్రశ్నలనడిగెదరు? నాపాపసంకలితచారిత్రమును విని మీపవిత్రహృదయమును కలుషితముగాఁ జేయకుఁడు. నాజీవితము విచారపూరితము.

యోగి——బాటసారీ! నీముఖవైఖరిఁ గాంచగనే నీకుఁగలదుఃఖకారణము గ్రహింపనగును. నీవింకను నజ్ఞానాబ్ధియందీదుచుంటివి. నీశోకవిషయము బోధించెద వినుము. ఈతుచ్ఛసంసారసుఖములు ధనబలముతో మిళితములై యున్నవి. కాని, యీసుఖమంతయు సారరహితమైన దని నమ్ముము; ఈవసుంధరయందెచ్చటను స్నేహము లేదు. తమస్వకార్యములనుసఫలము చేసికొనుటకై స్నేహితులవలెనటింతురేగాని పవి

త్రిమైన కల్మషరహితమైన స్నేహభావమెచ్చటను కానఁబడదు. ఈప్రపంచమంతయు క్రూరులచేతను, కుత్సితులచేతను, కుటిలులచేతను, కృతఘ్నులచేతను నిండియున్నది. ఈభూస్థలియందు నిర్మలానురాగమున కవకాశము లేదు. ఏమనియెదవు?

పురుషుఁడు—స్వామీ! తాముచెప్పునదంతయు సత్యము. ముమ్మాటికిని సత్యము. మహాత్మా! నేనునిజముగా కుటిలుఁడగు నొకమిత్రునివలన సర్వవిధముల మోసపోతిని. నా... మంతయు నష్టమయ్యెను. ఆతనిని సంపూర్ణముగా విశ్వసించితిని. ఆతఁడు చెప్పినట్లు ప్రవర్తించితిని. అన్ని విధముల నాశనమైతిని. నిజముగా నతనినిప్రాణముకంటె నెక్కుడుగా చూచెడివాఁడను. ఆతనిసాంగత్యముమూలమున నీవరకప్పుడే యనేకయిక్కట్లకు లోనయితిని. ఇఁకముం దెన్నియో కష్టములననుభవించవలయును. అకటా!

యోగి—యువకుఁడా! అందులకై నీవధైర్యపడకుము. కష్టసమయమునందే ధైర్యమవలంబించవలయును. మానవుఁ డెన్నఁడును తమహృదయమును క్షోభింపఁజేయరాదు. ఆపదలు కాపురము చేయవు. ఈదినమున నేదైనకష్టము సంభవించిన రేపది వాయువునమబ్బు చెదరిపోవునట్లు మటుమాయమై పోవును; జీవులకు సుఖదుఃఖములు రెండును సమానములే; దుఃఖము కలిగినపుడు విచారించుటయు, సౌఖ్యముకలిగినపుడానందించుటయు నుత్తమలక్షణముగాదు. సౌఖ్య...చారముల రెంటిని

మానవులు సమభావముతోఁ జూడవలయును. వత్సా! నీవింకను నైహికసుఖాసక్తుఁడవై యుంటివి. సంసారము సాగరము. సంసారము నిస్సారము. ఇప్పుడైనఁ గొంచెము జాగరూకతగలిగి మెలఁగుము. ఈశ్వరుని ప్రార్థింపుము. జ్ఞానతేజము నీమానసమునుండి నశించకపూర్వమే పశ్చాత్తప్తహృదయుఁడవుకమ్ము. ఆదీనబాంధవుని చరణద్వంద్వముకడ చేరి నిన్ను పవిత్రహృదయునిఁగ నొనర్చుమని ప్రార్థింపుము. సంసారతాపత్రయాభీల దావాగ్నియందు భస్మీభూతుఁడవుగాకుము. పరాత్పరునియందు భక్తిశ్రద్ధలుకలిగి మెలంగుము. మఱియొకమాట: మరణానంతర జీవితమునుగురించి ప్రస్తుత మశ్రద్ధ చేయకుము. నిష్కల్మష హృదయముతో పరమేశ్వరుని ధ్యానించుము. ఆయన నిన్ను పావనునిఁగా జేయును. పాపులు, ఇంద్రియలోలురు; ఐహికజీవనానంతరము దురూహ్యమగు మనోవ్యథనందుదురు.

బాబా! నీవింకను సంపూర్ణయౌవనవంతుఁడవై యుంటివి. నీవు నీభార్యాపుత్రుల నిప్పుడు విడువనవసరము లేదు. సంసారము నొడనున్నను నీవు భగవద్ధ్యానము చేయవచ్చును. ముక్తినొందవచ్చును. "జయ్! భగవాన్ శంకర్‌జీ జయ్!" అనుచు నాతండాతన నేత్రములనుమూసి జపముచేయసాగెను.

౨౨

ఆనాఁడు మధ్యాహ్నము చెప్పినచొప్పున రక్షకభటాధికారిగారు నారాయణలాలు శ్యామసుందరునిగృహమునకు

నలుగురురక్షకభటులతో నరుదెంచెను. తదనంతరము వారు కొంతతడవు సంభాషించి పిదప మనోహరునిగృహమున కరిగిరి. ఈపర్యాయము గూడశాంతాజీ హాలునందు వీరికి కాన్పించెను. రక్షకభటాధికారి "మనోహరుఁడు గృహమునందుండెనా? " యని యడుగఁగా నాతఁడు "మనోహరుఁడు స్వగ్రామమునకేగె,, నని యెను; ఆగ్రామ మేది యని యడుగఁగా నాతఁడు మనోహరునిస్వగ్రామము నెఱింగించి "ఆతఁడు పదిదినములవరకును నిచ్చటకు రా"డనియెను. శ్యామసుందరుఁడుతక్క మిగిలిన వారందరును నిడివరకువలెనే వెడలి పోయిరి.

మరికొంతసేపటికి ఋణప్రదాతలు చిఠాలను బట్టుకొని తమకు రావలసినధనము తత్క్షణ మివ్వవలెననియు లేకున్న క్రమప్రకారము చర్య జరుపఁబడుననియు పలువిధముల తూలనాడిరి. శ్యామసుందరుఁడాయుత్తమర్ణులనుగాంచి "మీరలు రెండుదినములు గడచినపిమ్మట రండు. ఇంతలో మనోహరుఁడేతెంచును. ఒకవేళ నాతఁడు రాకపోయినచో మీధనము మీకు చేరునట్లేర్పాటు చేసెద,,నని బోధించి వారల నంపివైచెను. వారువెడలిపోయినపిదప నాతఁడాహాలునందొకచో నాసీనుఁడై యచ్చటనేయున్న సోఫాపై క్రిందనున్న చిరుతపాకిని దీసి "బహుశా మనోహరుఁడీ చిరుతుపాకిసహాయముననే సుధాకరుని జంపి యుండవచ్చు"

ననియెను; ద్వారముచెంత నున్నమోహిని యాచిరుతు పాకీ మనోహరునిదే యని గ్రహించి స్తంభితయైపోయెను. అంత నాతఁడామెనుద్దేశించి "మీకేమైన ధనమవసరముగా నున్నయెడల నాకు తెలుపుము. కావలసినచో నీరెండువందల" అని యావాక్యమును పూర్తిచేయకుండగనే శాంతాజీ "చాలు చాలు పుచ్చుకొననీధనమే పుచ్చుకొనవలయునా?" యనెను. శ్యామసుందరుఁడు కోపపరీతచిత్తుఁడై "ఏమి వదరుచుంటివి తనము! మోహినీ—నేను నీకు పరమాప్తుఁడను. చిరకాలము నుండి నీతోడ సంభాషింపవలయునని యాశించుచుంటిని. కాని, యింతవరకును నాకు నీదర్శనములభ్యముగాకపోవుటచే సంభాషింప నశక్తుఁడనైతి. నేటికికదా సమయము చిక్కినది నేచెప్పినమాట విని, నాచెప్పిన చొప్పున ప్రవర్తించినచో మీకమితధనసహాయము చేసెదను. నాకోరిక నిరాకరించి తివా— మీరింక మెంతెన్ని బాధలకు లోను గావలసియుం మనో నీవే యూహించుకొనుము.

మరియొకసంగతి; నిజముగా మీరు మనోహరునివిషయమై బొంకుచున్నారు. అతఁడేయూరో పారిపోయి యుండుట అందుపై ననుమతిపత్రములేని యీచిరుతుపాకి యొకటికలదు. దీనిపై మనోహరుఁడనుపొడియక్షరములు కూడ గలవు. ఇది రక్షకభటాధికారులకుఁ జూపించినచో మీగతి యేమగునో— ఇవియన్నియు నాలోచించుము" అని యనగా నామెకు శాం

తాజీ మౌనముగా నుండుమని సంజ్ఞచేసెను. అటులనే యామె చేసెను. కాని, శ్యామసుందరుఁడు మౌన మర్ధాంగీకారసూచకమని యాతఁడు తలఁచి చిరుతుపాకి నచటనే యుంచి యామె నొకతూరి కన్నులార గాంచవలయునని లేచి యామె కెదురుగఁ బోయెను. ఇంతలో శాంతాజీ యవతలకేగిన ట్లచటనున్న చిరుతుపాకిని యాకస్మికముగఁదీసి శ్యామసుందరు నుద్దేశించి ,,ఛీ! దుర్మార్గా! నాది వదరుబోతుతనమని శ్రోలితివే. ఏమి నీదురాలాపములు!,, అనియెను. శ్యామసుందరుఁ డది విని కించి విస్మితుఁడయ్యెను. మరల శాంతాజీ కఠోరస్వరమున ,,ఇంకను నిలుచుంటివేమి పో,,మ్మనియెను.

చేయునది లేక యాతఁడు ,,నిపని పట్టింతులే" యనుచు తీవ్రనేత్రముల నాతనిఁజూచి పండ్లు పటపటకొఱికి వెడలిపోయెను. పిదప శాంతాజీ యాఁగడివీధిలోని కేగెను.

౨౩

శాంతసేవటికి ఋషీశ్వరుఁడు జపముచాలించి తాను గూడ ఫలములను క్షీరములను గ్రోలి యాపురుషు నుద్దేశించి "బాబా! నీవెవరవు? నీచరిత్రను సాంతముగా నెఱింగింపుము; నే నదివిని నీకుచేతనగు సహాయ మొనర్తు" ననియెను. అంతట నాయువకుఁడిట్లు చెప్పఁదొడఁగెను.

"నాపేరు మనోహరలాలు. బొంబాయినగరమున "ఎస్ప్లనేడ్" అనుప్రదేశముననున్న యొకదివ్యసౌధము నాస్వగృహము. నాజనకుఁ డొకజమీందారుఁడు. అతఁడు దారపుత్రుషుఁడు. నాచిన్నతనమునందే వారిరువురును లోకాంతరగతులైరి. అప్పటినుండియు నేను, విశ్వాసపాత్రుఁడగు నొకవరిచారకునితో నివసించుచుండెడివాఁడను. దురదృష్టవశమున నాకొకదుర్మార్గుఁ డగుమిత్రుఁ డొకఁడు దాపురించె. అతని స్నేహము లభించిననాఁటినుండియు నేను క్రమక్రమముగా దుర్వ్యసనంబులఁ దగుల్కొని యమితమగు ధనమును నాశనము చేసితిని. కొన్నిదినములు గడచెను. నేను నిర్మలయను వారాంగనసౌందర్యమునకుఁ దాసుఁడనై పోయితిని. ఆమెకొఱకు నేను చాలధనమును వెచ్చించితిని. నేనును నాకాంతయును మహదానందమున గొన్నినాళ్లు గడపితిమి.

ఇటులుండగా నాసతీతిలకము కాపురమునకు వచ్చెను. ఆమె కిశోరసుందరి. దివ్యమనోహరవదన. ప్రేమానందము లామెకు సహజభూషణములు. ఆమె పంచప్రాణములు నెల్లప్పుడు నాపైననే నుండెడివి. కాని, యామె ప్రేమను నేను గ్రహింపఁజాలకపోతిని. సుశీలయగు నామె ననేకబాధలపాలు జేసితిని. మఱియొకవిషయము; నాకు బంధువుఁడును, విశేషించి మిత్రుఁడును నగుసుధాకరుఁ డనుసరళస్వభావుని—శుద్ధచరిత్రుని—సత్కర్మ పరాయణుని—బోధలను నిరాకరించితిని ఆతనిపైఁ గక్షవహించితిని.

శ్యామసుందరునిమైత్రివలన మద్యపానముకూడ నల వడినది. ఆతనికలుకులను విశ్వసించియకారణంబుగ సుధాకరు ననేకవిధములఁ దూలనాడి తుదకు కోప మతిశయించుటచే, నొకనాఁ డాతనిగృహద్వారమున కేగితిని. నిజముగా నేనాతని శిక్షింపఁదలఁచియే యటులేగితిని. కాని, నేనులోనఁబ్రవేశింపక పూర్వమే నాకెవరో యొకమందును వాసనజూపెట్టిరి. నేను స్మృతిలేక క్రిందఁబడిపోతిని. లేచి చూచుసరికి నాకరమునం దొకచిరుతుపాకి యుండెను. ఎట్టయెదుట సుధాకరుఁడు మృతి నొందియుండెను. నేనాతనిఁజంపినట్లు నాయంతరాత్మ చెప్పుట లేదు. కాని, ప్రత్యక్ష నిదర్శనమువలన నేఁ జంపితి నని రూఢి యగుచున్నది. నే నచటినుండిస్వగృహమున కేగి యొకగదియం దాలోచనానిమగ్నుఁడనై గూరుచుంటిని. కొంత సేపటికి శ్యామ సుందరుఁడునుప్రసిద్ధరహస్యాపరాథపరిశోధకుఁ డగునారాయ ణలాలుతోడను మఱికొందఱురక్షకభటులతోడను నాగృహ మునఁకరుదెంచుటగాంచితిని. ఎట్టివారికైన ప్రాణములన్న తీపియేకదా?

నాభార్య మోహిని నాదుఃఖమును పలుభంగుల నుప శమింపఁజేసి నన్నచటికైనపోయి యసువులఁ దక్కించుకొను మనిబోధించె. ఎచ్చటకుఁ బోవుటకుఁగూడ చేతనొకపైసయైన లేకుండెనే యని విచారించితిని. అంతట నాపరిచారకుఁడు తాను నావద్దనుండి జీతముగాఁబుచ్చుకొని నిలవచేసికొనియు

న్న రెండునూర్ల రూప్యముల నివ్వఁగా నేనెంతయు సంతసించి తిరుగ వారికి మరల నేబదిరూప్యముల నొసంగి, విచారవదనుఁడనై బరులకంటెఁ బడకుండ నెట్టెట్టులో సాయంకాలము దనుక విరామము లేకుండ నడచి సాయంసమయమున నొక వనముఁ జేరితిని. చుట్టుపట్ల గ్రామము లేవియు లేకుండెను. వనమును దాటినచో నేదేనియొకగ్రామముఁ జేరి యాకోయికచట విశ్రమించవచ్చునని తలఁచి వనముఁబ్రవేశించితిని. కాని, అకటా! సగముదూరమైన పోవకుండఁగనే ప్రపంచమంతయు నంధకారబంధుర మయ్యెను. ఉరుములు దిక్కులుపిక్కటిల్లు నట్లు గొప్పసంరంభము చేయుచు భయముగొలుపు చుండెను. ఆపైన సంతతధారగా వర్షము. కీచురాలనిస్వనంబు లొకపరి యసహ్యంబుగను మఱియొకతూరి భయంకరముగను వినవచ్చు చుండెను.

కంటకభూయిష్ఠ మగునాయంధకారవనాభ్యంతరమున నికేమిదిక్కని యనేకభంగుల విలపించుచుండ నొకమెఱుపుమెఱసెను. ఆకాంతియం దచటికి ననతిదూరముననేయున్న ప్రవంతిదృగ్గోచరము కాఁగా నచటికేగి యందలినిర్మలశీతలోదకమును గడుపారఁగ్రోలి యచ్చటనే యున్నయొకశిలాఖండముపైఁ గూరుచుండి సంభవించినదుస్థితికివిచారింపసాగితిని. ఆవర్షమున నావస్త్రములన్నియుఁ దడిసిపోయెను. అంతట నే నొకింత తడవు సంభవించినదురవస్థకును నికముం దనుభవింపవలసిన

కష్టములను గూర్చియును విలపించితిని. నాకపు డీజీవితమునందు విరక్తి జనించెను. ఆసమయముననే నాకు పశ్చాత్తాప ముద యించెను. పుట్టించినవాఁడు పెంపక పోఁడని గుండె దిటవుచేసి కొని యికముందు సహింపఁజాలని దారిద్ర్యమహా పిశాచమును గాంచి భయకంపితగాత్రుఁడనై యాత్మహత్యగావించుకొననిశ్చయించియా సరోవరగంభీర ప్రవాహవనమునం దుఱికితిని. పిమ్మట జరిగిన దెల్ల తమకు విశదమేగదా? యని తనచరిత్రను సాంతముగ నుగ్గడించి బాష్పపూరితలోచనుడై యధోముఖుడై గూరుచుండెను. ఋషీశ్వరుఁడుకూడ మనోహరుఁడు నుడివినది విని యనిమేషనయనముల నాతని వదనమును విలోకించి యొకదీర్ఘనిశ్వాసమును విడిచి "వత్సా! వనమునందలిఫలములను గోసికొనివచ్చెద. నీవిచటనే యుండు." మని వెడలిపోయెను.

మనోహరుఁ డాలోచనాధీనుఁడై జేనినోగురించి యాలోచించుచు మధ్యమధ్య నర్ధనిమీలితలోచనుఁడగుచు గూరుచుని యుండెను.

౨౮

మోహిని కనుదినమును గండముగా నుండెను. ఋణపరిదాతల బాధ యధికముగా నుండెను. తెల్లవారుట తడవుగ ఋణదాత లరుదెంచి యనేకవిధముల నూలనాడుచు నామె

కధికక్షోభను గలుఁగజేయుచుండిరి తుదకామె వారిపోరు పడ
లేక తనగృహమును యాభరణములను విక్రయించి వారికీయ
వలసినధనమసలువృద్ధులతోడ గలిపి యిచ్చివేసెను. శాంతాజీ
యామెచేసినపనికి మిగులసంతసించెను. కాని, నిరాభరణయగు
నామెయెల్లవేళలందును ఖిన్నవదనయై యేకాంతికి నేకధా
రగా నేడ్చుచుండెను. ఇకముందు తమకుఁ గుడువఁగూ డెట్లు
లభించునాయని యామె విచారించుచుండెను. కాని, శాంతాజీ
యామెనోదార్చి దేశమున బీదలకుఁగల యాధార మొకరాట్న
మేయనియు తన్మూలమున దారిద్ర్యమనుభవింప నవసరము
లేదనియు బోధించెను.

ఆనాఁడే యాతఁడు కుటీరలక్ష్మియగు రాట్నమును దెచ్చి
యామెకిచ్చెను. ఆమెయు ననుదినమును రాట్నముసాయమున
నూలుఁ దయారుచేసి యిచ్చుచుండెను. శాంతాజీ యానూలు
నంగడికిఁ దీసికొనిపోయి విక్రయించి ధనము తెచ్చుచుండెను.
వారిపుడొక చిన్నకుటీరము నద్దెకుఁ బుచ్చుకొని యందు వసిం
పుచుండిరి. శ్యామసుందరుఁడు మోహినికి తనప్రణయసందేశ
మును దెలుపనిశ్చయించుకొనెను. వెంటనే యాతఁడు మోహి
నికాపురమున్న కుటీరమును క్రయమునకుఁ దీసికొనెను. పిదప
నాతఁడొకనాఁ డామెయున్నచోటికేగి యద్దెనిమ్మనియడిగెను.
దురదృష్టవశమున నపుడచట శాంతాజీ లేకుండెను. ధనము
గూడ నేమియు లేకుండెను. అంత నామె "అన్నా! రెండుదినము

లోపికపట్టుము. అద్దెనిచ్చెట ననఁగా నాతఁడుపానన మొన రించుచు నాసంభాషణయందే తనకోరిక నామెకుఁదెలియుప రుప నామె యత్యధికకోపాయత్తచిత్తయై యేమీ! ఎంతమూ టాడితివి?" యనెను. ఆమెనేత్రములనుండి యగ్నికణములు రాలుచుండెను. ఆమె యపుడు మోహినివలె గన్పట్టక మహి షాసురమర్దనిభంగి గోచరించుచుండెను; శ్యామసుందరుడు కోపోద్దీపితమగు నామెవదనముఁ గాంచఁజాలకుండెను; అంతట నాతఁడు మెల్లగ నావలికి జార ప్రయత్నించుచుండెను. అపుడే శాంతాజీయేతెంచెను; తత్క్షణమే యామెకోపము శాంతముగుఃఖ ముఁగ మారిపోయెను. ఆమె బిగ్గఱగ విలపించుచు జరిగినదెల్ల చెప్పఁగా నాతఁడు కోపపరవశుఁడై శ్యామసుందరునిపై క మదగజముపై కంఠీరవము లంఘించుకరణిఁ దుమికి బాగుగా మర్దించి సొపలకనిపెను. శ్యామసుందరుఁడు తీక్ష్ణదృక్కుల మోహినిని శాంతాజీనినిరీక్షించి "జాగ్రత్తగానుండుము?" అని వలికి వెడలిపోయెను.

పిమ్మట వారిరువురును మనోహరుఁ డెచటనుండెనో, యేమిచిక్కుల ననుభవించుచుండెనో యని విచారించుచు నా తఁడింకను నేల లేఖవ్రాయలేదని సందేహించుచు కొంతసేపు సంభాషించిరి. తదనంతరమామె భోజనప్రయత్నముఁ జేయ లోనికేగెను. శాంతాజీ తంబాకు సేవించుచు నచటనే కూరు చుండెను.

౨౫

మనోహరుఁడు ఋష్యాశ్రమమునం దొకదినముండెను; మరునాఁ డుదయమున నేయాతఁడు కార్యకృత్యములఁదీరుకొని స్నానముఁ జేసి పిదపఋషిచంద్రుఁ డొసంగినఫలములను దిని యాతనిఁజూచి "మహాత్మా! నాకీక సెలవా?" యనియడిగెను. అంతటఋషిచంద్రుఁ డాతనినుద్దేశించి "వత్సా! యిక్కడ సౌఖ్యముగ లేదా?" యనెను.

స్వామీ! తమరటుల పలుకనగునా? ఇచట నేగడపిన దినములందు ననుభవించినసుఖము—ఆనందము ఇదివరకెన్నఁడును ననుభవింపలేదు. సరిగదా; ఇఁకముందెన్నఁడునునట్టిసౌఖ్యమనుభవింప జాలను. మీయతులదయాభావము—మహాసత్కారము-వేదాంతబోధనము నన్ను విస్మయానందపూర్ణహృదయునిగ నొనర్చినవి. ఈమనోహరసరోవరపరిసరారణ్యమధ్యస్థితికతీరమునందు మునీశ్వరులయత్యద్భుతచర్యలు కర్ణానందముగ వినుచు, జనశూన్యారణ్యములందలిప్రకృతిసౌందర్యమును నేత్రానందముగ గాంచుచు, పరాత్పరుని యద్భుతమహిమాభివర్ణనమును హృదయానందకరముగ తమవలన వినుచు మనోహరవర్ణమయములగు నీపరిపక్వఫలములను సేవించుటకు మునుగ్రోలియీసరోవరనిర్మలోదకమును ద్రాగుచు తుచ్ఛసంసారతాపత్రయవిరక్తుఁడనై మీయమృతమయవాగ్ధోరణిచే నాహృదయము నానందముచే నింపుచు, తమబోధన

మనువజ్రిము యొక్క కాంతిచే నంధకారనగరమువలె నున్న వామానసమును బ్రిభాసితము చేసికొనుచు, శంకరునిమహిమను సుస్వరమున నద్భుతముగ గానము సేయుచు నీయాశ్రిమమును, తత్పరిసర కాంతారమును దేవలోకనందనవనమువలె నానందమయము సేయుచుండ నిలోకించి యానందభరితహృదయుండ నగుచు, నిచ్చట నెన్నిదినములున్నను తనివి తీరదు కదా! హా తాశ్వాసమ్మృతజీవనమునకు తామేతాిణనొసంగిరి.

ఈమాటల ననుచున్నపుడు మనోహరునివదనము సంతోషవికసిత మయ్యెను, ఆనందకృతజ్ఞతాశ్రుధార లాతని నేత్రిములనుండి స్రివింపదొడంగెను. అంతట మునీశ్వరుం డాతనిఁగాంచి "వత్సా! అయినచో నీవేల యిచటనుండరాదు?" అనియెను.

"ఋషిచంద్రమా! నేను నాభార్యాసేవకులతోడ త్వరలో నేగ్రామమునైనఁజేరి లేఖ వ్రాసెదనని యంటిని. వారినిదీసికొని యెచ్చోటనైన బోయి నివసించవలెగదా?"

"బాబా! నీవుసకుటుంబముగ నిచట నుండరాదా?"

"తమరట్లుపలికినచో నేనేమనగలను?"

"పోనిమ్ము; నీకడియిష్టము లేకున్నట్లున్నది; మరల నెపుడైన నిటకేతెంచెదవా?"

"యోగీశ్వరా! ఎల్లవేళల నీపర్ణకుటీరమునందే తమ రుందురా?"

అదియునా లోచనీయాంశమే. ఋషులమగు మాకీప్రదేశము శాశ్వతమని యెట్లుచెప్పగలము ? పోనిమ్ము. ఏమిచేయగలము? పరమేశ్వరునికరుణయున్నచో నెప్పటికైన నిన్ను జూచెదను. వత్సా! ఈఫలములనునీవెంటఁగొనిపొమ్ము. మార్గమధ్యమున క్షుత్పీడ కలిగినపు డద్దానిని దీనిచే నివారించుకొనవచ్చును. మరియొకమాట నీవెన్నఁడును నేను నుడివిన మాటలను మరువకుము. పాపకార్యములను తెలియక యిదివరలోచేసితివి. పాపమునకు భీతిల్లుము. కర్మములలో నుత్తమమైనది సత్యవాక్పరిపాలనము. ఈప్రపంచము. సత్యము యొక్కయు న్యాయముయొక్కయు శాశ్వతశాసనములచేఁ బరిపాలింపఁబడుచున్నది. అదృష్టమువలనగాని, అనిరీక్షితముగగాని యేదియును సంభవింపనేరదు. ప్రతిఘటనకును తత్పూర్వము సంభవించిన మరియొక ఘటనయే కారణము. మానవుని యుద్దేశమునకును చేయుకృత్యమునకును, నాచరించుకృత్యములఫలితములన్నియు మరణానంతరజీవితస్వభావమునకు మూలకమై జనించును. ఈయిహజీవితమునందుఁ బుణ్యకార్యాచరణము నిమిత్త మేర్పరుపఁబడిన ఘనతరుణమును బోగొట్టుకొనినచో దుఃఖమును వృద్ధిచేసికొని యసంఖ్యాకములగు దుర్భరములగు-దుఃఖపూరితములగు జీవితముల ననుభవింపవచ్చును. ఈప్రపంచమంతయు మార్పులో నిండియున్నది. నరకలోకమును స్వర్గలోకమును, నశాశ్వతములగు బాధకును, సౌఖ్యమునకును ప్రదేశ[illegible] పాపసంకలితమగు జీవితసాగరమును

బున్యా మనుకర్ణధారునిసహాయమున ననేకపర్యాయము లీద గలిఁగి, తుదకు పవిత్రాత్ములమైనపుడే యనిర్వాచ్యమగు—వాచామగోచరంబగు శాంతినొందుదుము.,

"స్వామీ! తాము బౌద్ధమతస్థులా ?,,

"వత్సా! నేను బౌద్ధుఁడనుకాను. కాని, గౌతమబుద్ధదేవునిబోధనల విశ్వసింతును—గౌరవింతును— అంగీకరింతును—కొన్నిటి నాచరణలోనికిఁ దెత్తును. ఇఁకను గొంత తడవు సావధానచిత్తుఁడవై నాపలుకులను వినవలయును. యజ్ఞముల నాచరించుటవలనను, దేవాలయములందలి పూజారులు గంగోదకమని యొసగుజలమును సేవించుటచేతను, జ్యోతిషశాస్త్రపారంగతులమని పేరుపెట్టుకొనిడంబాచారముగ మెలఁగుచు, ధనార్జన చేయువారి నుడువుల ననుసరించి ప్రవర్తించుటవలనను, గ్రహశాంతికొఱకు జపతపహోమాదులను గావించుటవలనను పాపములు నశించవు. ముక్తి కలుఁగదు. తనకు మంచిదని తోఁచినకృత్యము నాచరణలోఁ బెట్టుచు నింద్రియనిగ్రహుఁడై చరించుమానవుఁడే మహాత్ముఁడు, మహానుభావుఁడు, అతఁడే పరాత్పరయనియనంతానందమను సామ్రాజ్యమును జేరగలఁడు.

ఖేదమును బాధయును నాచంద్రతారార్కములు. మనము ప్రాపంచికసౌఖ్యలోలత నాశించియుండుటయే మన ఖేదమునకుఁ గారణము. దుర్బుద్ధులనుండి [illegible]డై యుండి యా

నిగ్రహుండై యుండినచో ప్రతిమానవుఁడును దుఃఖమును జయింపఁగలఁడు. కొన్నివిధముల బ్రవర్తించినచో నెవరైన తమకుఁ గల దుస్సహదుఃఖమును వీడి యతులానందము నొందఁగలఁడు. ప్రథమమున మానవుఁడు నిశ్చలహృదయుఁడై మంచినమ్మకమును గలిగి యుండవలెను గాని లేనిపోనియనుమానములచే తన హృదయమును క్షోభింపఁజేయరాదు. ఇతరులతోడ సంభాషించునపు డధికమైనదయగలిగి మాట్లాడవలెను ఒరుల కపకారముఁ జేయరాదు. నిష్కళంకస్వభావుఁడై యుండవలెను. తనకున్న తెలివిని సద్వినియోగము చేయవలెను గాని దురుపయోగ మొనర్పకూడదు. జీవహింస చేయకూడదు. దొంగతనముఁ జేయరాదు. జీవితమును పవిత్రముగా నొనర్పవలయును. అసత్యముల నాడరాదు. మద్యపానము వర్జించవలయును. యథాశక్తిని పరులకుఁ దగువిధమునఁదోడు పడుటమంచిది. స్వార్థపరత్వమును వీడినవాఁడే యుత్తముఁడు.

"వత్సా! వీటినన్నిటిని జ్ఞాపక ముంచుకొనెదవా ?,,

,,స్వామీ! ఈజీవితమున తమబోధన మరువజాలను. తమ బోధనామృతమును తనివిదీర గ్రోలితిని మహాత్మా! మీ వాక్యరత్నములు నాహృదయాకాశమునఁ బ్రతిధ్వనించుచున్నవి. ఇఁక నేఁబోయెదను" అని వినయవినమితాంగుఁడై సాష్టాంగదండప్రణామ మాచరించిన నమ్మునీశ్వరుఁడు మనఃపూర్వకముగ నాశీర్వది దీవించెను. ఇరువురును నంతట నానం

దబాష్పపతనముఁ గావించిరి. పిమ్మట మనోహరుఁడు మెల్లగ ఋషీశ్వరునియాశ్రమము విడిచి పురల నాశాంతారముఁ బ్రవేశించెను. మునీంద్రుఁడు తోయాతఁడు దృష్టిపథమును దాటువరకును చూచుచు యొకవేడినిట్టూర్పు విడిచి కుటీరములోనికిఁ జనియెను.

౨౨

మరునాఁడు శ్యామసుందరుఁడు ప్రత్యూషమున నే నిదుర నుండి లేచి మోహినిసగురించి మోహవిలాసముల నాశాంతాజీయొసఁగిన యర్థపందిప్రహారములను మాటిమాటికి దలఁచుకొనుచు మోహినిపైఁ బగఁదీర్చుకొన నిశ్చయించిరక్షక భటాలయమునకేగి తనగృహము నందున్న యొకగృహస్థు అద్దె నీయ లేదని ఫిర్యాదుచేయ వారు శ్యామసుందరునితో మోహినియున్నచోటి కరుదెంచి ,,అద్దె ని" మ్మనిరి. శాంతాజీ నూలు నమ్ముటకై యంగడివీథి కేగెను. మోహిని ,,అయ్యా! ఒక గంట గడచినపిదప వచ్చినచో నద్దెనిచ్చెద,, ననియెను.

ర॥ భ—అటుల చేయుటకు వలనుపడదు. తత్క్షణ మిచ్చితీరవలెను.

మోహినిః—అట్లయినచో నెట్లీయగలను. మాశాంతాజీ రావలెను.

ర॥ భ—మీశాంతాజీ యెవరో మే మెఱుంగము. శాంతాజీవచ్చుట—రాకుండుట మాకవసరములేదు. ఇపుడే ధనమునివ్వవలెను.

మోహిని—అయ్యో !

ర॥ భ—అటుల చేయవలసినచో నీగృహయజమానుఁడగుశ్యామసుందరసింగుగారి యనుమతిని బొందుఁడు.

మోహిని—అన్నా! శ్యామసుందరా ! ఒకగంట గడువీయ లేవా?

శ్యామ—ఛీ! దుష్టురాలా! నీకు గంట గడువుకావలెనా? నిన్నటిదినమున నెట్టియుపకృతి నొనరించితివో మరిచితివా?

మోహిని కీపలుకులు హృదయవిదారకము లయ్యెను. ఆమెనేత్రములనుండి యశ్రువులు రాలుచుండెను. అంతట నామె„అయ్యో! యివ్విధమున మీరు బలవంతముచేసిన నబల నగునే నేమిచేయఁగలను?„

శ్యామ—ఏమిచేయగలవు? నాయింటిలోనుండి వెడలిపొమ్ము.

మోహిని—శాంతాజీ వచ్చినపిదప నటులే చేయవచ్చును.

ర॥ భ—మా కాలస్య మగుచున్నది. అద్దెనిచ్చెదవా? లేదా ? లేకున్న చెప్పుము. నీయింటిలో నున్నవస్తుసామగ్రిలను దీసికొని వేలము వేసికొనవలయునన నామె నిరుత్తరయై యూరకుండెను. రక్షకభటులంతట నెక్కుమ్మడిగ లోనికిఁ జొరఁబడి యందలి సామగ్రిల నీవల పారవైచుచుండిరి.

ఇంతలో శాంతాజీ దూరమునుండి యిది యంతయుం గాంచి రోషారుణితనేత్రుఁడై వేగముగ వరుగెత్తుకొనుచు మోహిని విలపించుచుండుటయు, దుర్మార్గుఁడగుశ్యామసుందరుఁడు పకపక నవ్వుటను జూచి యత్యధికకోపమున ,,ఇవిగో నీరూపృములని" నిర్లక్ష్యముగ శ్యామసుందరునివస్త్రమున బడవైచి యారక్షకభటులచేనాసామానునంతయులోనఁ బెట్టించి,,ఇఁక ముందెన్నఁడైన నిట్టిపనిచేసినచోనీతలవేయివ్రక్కలగునట్లుచేసెద,, నని పలికెను. మోహినివిచారమునుమానెను శ్యామసుందరుఁడు తనకోరిక విఫల మయ్యెనని చింతించుచు రక్షకభటసహితుఁడై నిజాలయమునకేగెను. పిదప నామె జరిగినదంతయు పూసగ్రుచ్చినట్లు శాంతాజీ కెఱింగించెను. అతఁడును ఖిన్నుఁడై యామె నోదార్చెను.

మోహిని యిఁక తానటనుండఁజాల ననియు రెండునెలలదనుక వేచి యుండఁజాల ననియు, మనోహరుఁడెచ్చట నున్నది కనుఁగొనుమని శాంతాజీతో నుడువఁగా నాతఁడటులనే చేసెదననియు, నిపుడే వచ్చెదననియు నుడివి నగరములోనికిఁ బోయెను. ఆమె రాట్నము చెంతకేగి నూలునుదీయుచుకూరుచుండెను.

౨౭

మనోహరుఁడు ఘోరవిపినమును దాటి యొకరుగ్రామముఁజేరి యొకసత్రమునం దానాటికి బసచేసి రాత్రిసమయ

మున ధూమశకటము నధిరోహించి బెంగుళూరుపురము చేరెను. ఆమరునాఁ డాతఁడు తన కిదివరకున్న శిరోజములను దీసివైచి మారువేషము ధరించి ఒలియంజాన్సనుకంపెనీలో నొకగుమాస్తాగా చేరెను. వారితనికి మాసమున కిరువది మైసూరురూప్యముల నిచ్చెదమనిరి. తలదాచుకొనుట కిచ్చట నైన నొకింతతావు దొరకినదని సంతసించి యాతఁ డందుల కంగీకరించి యానాఁడే మోహినికొక లేఖను వ్రాసెను. ఆతఁ డొకచిన్నయింటి నద్దెకుఁ బుచ్చుకొని యందు నివసింపసాగెను.

శాంతాజీకి మనోహరుఁ డుల్లేఖించిన లేఖ చేరెను. అంతట నాతఁ డాలేఖను జదివి యమందానందభరితాత్ముఁడై మోహిని కాలేఖనిచ్చెను. ఆమెయు దానిఁ జదివి యత్యధిక సంతోషాయత్త చిత్త యయ్యెను. ఆనాఁడే వారిరువురును బెంగుళూరునకుఁబోయి రామమోహనవీథియం దున్న మనోహరునిగృహమునఁ జేరిరి. అపుడాతఁ డింటియందే యుండెను. మోహినిశాంతాజీలు మనోహరుఁడున్న గదియందుఁ బ్రవేశించిరి. ఆతఁడు వీరిఁజూచినంతనే యత్యధికానందము నొందెను. ఆమెనుచూచి బుద్ధిప్రదాతల కిచ్చుటకై తన యాభరణముల నమ్మి యిచ్చెనని గ్రహించి సంతసించెను. మోహినిముఖముఁ వికసించెను. మోహనీమనోహరు లపు డానంద బాష్పపతనము గావించిరి. ప్రభాతసమయమున కమలముపయిఁబడిన మౌక్తికాకారహిమబిందువులన కమల మేవిధమున సుశో

భీతమగునో యటులనే యామె వికసితముఖకమలమున కీన మయమున నాయానందాశ్రువు లత్యధికశోభను గలిగించెను.

పిమ్మట మోహిని తానుభవించిన కష్టముల నన్నిటిని పూసగుచ్చినటు లాతనికిఁ దెలిపెను. వాటి నన్నిటిని వినఁగనే మనోహరునిమానసము కరుణారసపరిపూరిత మయ్యెను, శ్యామసుందరునిదుర్నయముల వాక్రుచ్చునపుడామె వదనము శిశిరసిక్తపరిభాతకమలమువోలె నశ్రుపూరితము య్యెను, మనోహరుఁడు బొంబాయినగరమును వీడినదిమొదలు బెంగుళూరుపురముఁ జేరువరకును జరిగిన యుదంతము సంపూర్ణముగఁ దెలిపెను. యోగీశ్వరుని బోధనమంతయు వివరముగాఁ దెలిపెను. వారది విని మిగులనగచిరి.

ఆనాఁడే శాంతాజీ మనోహరుఁడు ప్రవేశించిన జాన్సుకంపెనీలో నొకసేవకుఁడుగ చేరెను.

౨౮

,,ఆహా! దైవమా! నేనెంతదురదృష్టవంతురాలనో కదా! నాజీవిత మిట్లగునని యెన్నఁడైన స్వప్నావస్థయందైన దలఁపనైతిని గదా! నాతలిదండ్రు లేమైరో! నాసోదరి గేమయ్యెనో! అనాఁడు ధూమశకటమునుండి పడిపోవుట నాకింకను న్నులకుఁ గట్టినట్లున్నది, దుర్మార్గుడాతఁడు మరలనాతలిదండ్రులకు వప్పజెప్పక నాకంఠమునందలి యాభరణములనుడిసికొని తానుమాత్రి మనుభవించెనా ? జ్వరపీడితుఁడై మరణించి

నాడు. నేను దిక్కుమాలినపక్షినై యనేకకడగండ్ల పడుచుంటినిగదా! మహారాజ్యభోగముల ననుభవించుచుండెడి దానను; నేఁడు దురదృష్టవశమున నొకరికి పరిచారికనై మెలఁగవలసి వచ్చినదిగదా! పరిచారికనై సుఖించుచుంటినా? యజమానురాలు కరుణలేక నేనేమియు పనిచేయలేనని నన్ను మాన్పించెఁగదా! ఇఁక నాకేది దిక్కు? నేనేమి చేయుదును? దొరసాని మేరీ తనసంఘమున నొకయుద్యోగ మొసఁగెద నని చెప్పినదిగదా! ఆయుద్యోగము దొరకినచో నేను నిక్కముగా ధన్యురాలను,, అని యొకపర్ణకుటీరమున మలినవస్త్రధారియును, కృశాంగినియు నగు నొక యువతి యచ్చటనున్న చాపపైపరుండి తలపోయుచుండెను.

సహజముగా నాకు సౌందర్యతేజోవిరాజితయయ్యును, తగినపోషణలేకపోవుటచేతను! భుక్తికొఱకు తానే స్వయముగకష్టపడుచుండవలసివచ్చుటచేతను నామెసౌందర్యము—సౌకుమార్యము నశించిపోయెను. ఆమె యౌవనను వర్ణనుప్రభాతప్రభయం దుద్భాసితమై ప్రదీపప్రశాంతకిరణచ్ఛటములందు మూర్తీభవించిన లావణ్యమో యనవెలుఁగుచు సర్వజనహృదయాకర్షణీయమై పూర్ణిమచంద్రునినైన ధిక్కరించువదనమండలముగలిఁగి యుండియు విచారగ్రస్తయై యామె యానాటికి నిదురించెను. మరునాఁ డుదయమున నేలేచి దొరసానిదగ్గరకుఁబోవ నామెయు ప్రేమపురస్సరముగ నీమె

తో సంభాషించి యొకపరిచారికగా నందుచేర్చుకొనెను. పెరీచూపినయవ్యాజకరుణ కామె యెంతయో సంతసించి తనకునియమించినపనులనెల్ల త్వరితముగ నెఱవేర్చుచు తోడి వారికిని, యధికారులకును సంతసము కలిగించుచుండెను. ఇవ్విధమున కొన్నిదినములు గడచెను. ఆయువతిసౌందర్యము క్రమముగా వృద్ధియగుచుండెను.

శ్యామసుందరుఁడు మోహినియందలి మోహము గాఢమగుటచే నింకనటనుండఁజాలక యామె నన్వేషించుటకై బయలుదేరెను. ప్రథమమున నాతఁడిదివరకు మోహినియు శాంతాబీయుఁ గాపురమున్నగృహమున కిరుగుపొరుగువారినడుగగా, వారామెతామికఁ బెంగుళూరుపోవుదుమనియునిచట నుండఁజాలమనియుమాతోడ చెప్పి వెడలిపోయిరని నుడివిరి. అది విని యాతఁడు తనధనమును దీసికొని గృహమును సేవకులకును, తినయన్నగారికుమారునకునుపప్పగించియానాఁడే బెంగుళూరు వెళ్లెను. బెంగుళూరునగరమునకుఁ జేరునప్పటికి రాత్రియేడుగంటలయ్యెను. ఆరేయి నాతఁడొకసత్రములోబసచేసి మరునాడుదయమునలఘ్వాహారమును సేవించియాతఁడాపురవీథులసౌందర్యముగనఁ బయలుదేరెను. కొంతదూరమేగుసరికనుపమానతేజోవిరాజితయగునొక యువతి యాతనిలోచనములకు గోచరించెను. వెంటనే యాతఁడాశ్చర్యచకితుఁ డయ్యెను. అప్రియత్నముగనకాలమందహాసవిద్యుతి యొం డాతనివదనమండలమున తళుక్కుమనియెను. అంతట నాతఁడిది నిజమేనా! యనియనుకొ

నుచు నాయువతిని గలసికొనబిరబిరముందునకుసాగెను. కాని, యామెయచ్చటనేయున్న యొకరామణీయకభవనముం జొచ్చెను. శ్యామసుందరుండచ్చటనేయాగిపోయెను, అపుడాతని హృదయ మనేకసందేహములతో నిండిపోయెను. ఆతం డావిశాలభవనముం జూచి "యిదియెవరిదా?" యని పరికించగా నొకయుద్యానముపై "మేరీనెల్సన్ కంపెనీ" యని యుండెను, అదిగాంచి తాంజూచిన యువతి కిందేదైన పని యుండవచ్చుననియు, కొంత సేపైనపిదప నామె మరల నీవలికరుదెంచుననియు తలంచి యచ్చటి కతిస మీపమునను న్న యొకసుందరభవనప్రాంగణమున నిలుచుండెను. ఆయువతి యెంతతడవువేచియున్నను రాకపోవుటచే సితండు మధ్యాహ్నము మరియొకపర్యాయము రావచ్చునని దలంచి మరల బసలోనికేగెను. మార్గమధ్యమున శ్యామసుందరుండు "ఆహా! నేనెంతయదృష్టవంతుడను. అనాయాసముగ నాయనుపమానమనోహారిణి గోచరించెనుగదా! కాని, యామె యాభవనములోని కరుగ కతమేమికలదో? ఏమియు లేక గుడిసెలోనివసించు నీమె యీపురమున దేదీప్యమాన మగునీదివ్య మందిరములోన నేలప్రవేశించవలె? ఈమె నిజముగా నామోహినియేనా? కానిమ్ము, ఆమెసంగతి సంపూర్ణముగ నెఱుంగవలె" నని భావించి యొకహోటలునందు భోజనముం జేసి తదనంతరము మరల "మేరీనెల్సను" వారిసౌధమున కత్యధిక మూల్యవస్త్రధారియై యేగెను.

ఆదిన్యభవనమున ననేకగదులుండెను. మొదటిహాలు నందొక యున్నతోద్యోగి గూరుచుండి వ్రాసికొనుచుండెను. పనివాండ్రిందరును భోజనార్థమై తమగృహముల కేగుటచే నచట నెవ్వరును లేకుండిరి. ఆయున్నతోద్యోగి శ్యామసుందరునిం గాంచి యొకజమీందారుండనితలంచి సగౌరవముగ నొక కుర్చీపై నాసీనుం జేసి "అయ్యా! తామెవరో నెఱుంగవచ్చునా" యనెను. అంత శ్యామసుందరుండు "నేను బొంబాయినగరవాసిని. నాపేరు శ్యామసుందరుండు" అనియెను. పిదప వారిరువురికి నీక్రిందివిధముగ సంభాషణజరిగెను.

ఉద్యోగి—తమరేల నిచ్చటికి విచ్చేసిరి.

శ్యామ—తామీకంపెనీ యధికారులా ?

ఉద్యోగి—కాదు. నేనిచ్చటప్రథమోద్యోగిని"

శ్యామ—ఇచ్చటనాకేదైన నుద్యోగము దొరకునేమోయని.

ఉద్యోగి—నిరుత్తరుండై యూరకుండెను. ఆతనివదనమున మొత్తదనము స్పష్టముగ గనిపించుచుండెను. శ్యామసుందరుం డదికనిపెట్టి జేబునుండి యొకనూరురూప్యముల నోటును దీసి యాయున్నతోద్యోగియెట్టయెదుట నుంచెను. వెంటనే యాయుద్యోగిముఖము వికసించెను. నూరురూప్యముల నోటాతని జేబునందుం బడెనని చదువరులకు వేఱ తెలుపనక్కఱలేదు.

అంతట వాఁడు శ్యామసుందరునితో హస్తచాలనము గావించుచు "అయ్యా! మీరు రేపటిదినమున రండు. మేరీదొరసాని రెండుమూఁడుదినములలో నింగ్లాండునకుఁబోవును. అపుడు నేనీకంపెనీయధికారపదవి స్వీకరింతును. మిమ్ములను నాయుద్యోగమున బ్రవేశపెట్టెద"ననియెను. ఇంతలో నొక్క పరిచారకుఁడే లోనికి రాసాగెను. మనకు చిరపరిచితయగు యువతికూడ నేతెంచెను. ఆమెనుజూచి శ్యామసుందరుఁ డత్యధికానందము నొందెను. మరునాఁడు తప్పక వచ్చెదనని నుడివి శ్యామసుందరుఁడాయున్నతోద్యోగికడ సెలవుగైకొని వెడలిపోయెను.

౨౯

సాయంకాలమయ్యెను. శుక్లపక్షచంద్రుఁ డుదయించెను. బెంగుళూరునగరమున కీశాన్యదిశయందున్న యొకచెరువుగట్టుపై శాంతాజీమనోహరులు గూరుచుండి సంభాషించుచుండిరి. చెరువునందున్న నీటిలో సుధాంశుఁడు ప్రతిఫలించుచుండెను. వెన్నెలయొక్క కాంతిచే చెరువునందలి నీరములు స్ఫటికమువలెఁ బ్రకాశించుచుండెను. అందు కలువమొక్కలుండెను. వాటికి వికాసము గలుగుచుండెను. ప్రియవియోగమునకుఁ దపియించు విరహిణికాంతవోలె కమలములు ముకుళీభూతములయ్యెను. మనోహరుఁడు శాంతాజీనుద్దేశించి "శాంతాజీ! బొంబాయినగరవిశేషములేమియును లేవా?" యని ను

డుగఁగా శాంతాజీ "లేకేమి చాలవిశేషములున్న" వని తాను శ్యామసుందరుని శిక్షించుట మొదలగునవన్నియు నుడివెను.

మనో—నిర్మలయేమైనది?

శాంతా—పాపమామె యకాలమరణము నొందినది.

మనో—అనగా?

శాంతా—ఆత్మహత్యగావించుకొనినది.

మనో—కారణము?

శాంతా—నాకు తెలియదు.

ఆమెమరణమునకుఁగూడ కారణము దుష్టుఁడగుశ్యామసుందరుఁడే యని మనోహరుఁడు నిశ్చయించుకొనెను. మఱలనాతఁడు "శాంతాజీ! మనయుద్యోగము లెటులున్నవి?" అని ప్రశ్నించెను.

శాంతాజీ—మనోహరా! నేనిపు డత్యధికసౌఖ్య మనుభవించుచున్నాను. ఈయుద్యోగములే చాలబాగుగనున్నవి. నాకేమియుఁ గష్టములేదు. నీకు కష్టముగనున్నదా?

మనో—అలవాటులేకపోవుటచే కొంచెముకష్టముగఁ దోచుచున్నది.

శాంతా—అధికారులేమైన ననుచున్నారా యేమి?

మనో—లేదు. మనయధికారి విలియం జాన్సు చాల మంచివాఁడు. అతనిహృదయము దయారసపూరితమైనది. ఐరోపాదేశస్థులలో నట్టివానిని మనమెచ్చటను జూడఁజాలము.

కాని, మనమెన్నాళ్ళీతీరున నిడుము లనుభవింపవలెను?

శాంతా — దైవమునకు మనపై కరుణజనించువరకును నీయుద్యోగము లాగే మనముండవలయును. ఇన్నికష్టము లనుభవించినమనకు సుఖించు దినములు రాక పోవు. "అధికస్యాధికంఫలం" అనునట్లెన్నియిడుముల బడిననంతసుఖము మనము నిఁకగల ననుభవించగలము.

మనో — రేపుమనకు సెలవుగదా?

శాంతా — అయిన నేమి?

మనో — పట్టణమంతయు నొకసార్యాయము చూచి వచ్చెదను

శాంతా — నేనును వచ్చెదను.

మనో — ఇంక లెమ్ము. మోహిని మనకొఱకు గనిపెట్టుకొనియుండును. అంతట వారిరువురును వెడలిపోయిరి. మరునాఁడు మధ్యాహ్నమున శ్యామసుందరుఁడు మేరీనెల్సను కంపెనీలోనికి కరిగెను. గతదిన మగుపడిన యున్నతోద్యోగి శ్యామసుందరుని చూచి మందహాసము చేయుచు „అయ్యా! మీపూర్వజన్మసుకృతపుణ్యఫలము పండినది. మీకుద్యోగ మీయఁబడెను." అనఁగనే శ్యామసుందరుఁ డతులానందము నొందెను. ఆనాఁటినుండి యాతఁడందు పని చేయసాగెను. నెలకు నూరురూప్యము లిచ్చుట కేర్పరుపఁబడెను. ఆనాఁటి సాయంకాల మాతఁడింటికి పోవుచుండెను. మన యువతికూడ

తనగృహమున కాదారినే పోవుచుండెను. ఇంతలో శ్యామసుందరుఁడు తానద్దెకుఁబుచ్చుకొన్న నిరుపమానమగు సుందరసౌధమును సమీపించెను. ఆతఁడదె తగినసమయమని మదినెంచి యామెను బిలచి తనగృహమున కొకతూరి వచ్చెదవా? యని యడిగెను. ఆమె మౌనవ్రతావలంబనము చేసెను. ఇంతలో నాదారినే పోవుచు శాంతాజీమనోహరులు శ్యామసుందరుని చూచి "ఈతఁడిచ్చటికి కేలవచ్చె"నని యనుకొనుచు నేమిజరగునో చూతమని వారిని చూడనటులు నటించుచు కొంచెము దూరముగ నిలుచఁబడిరి. శ్యామసుందరుఁ డనుమాటలును నామె యొసంగు జవాబులును వీరికి స్ఫుటముగ వినఁబడుచుండెను.

అంతట శ్యామసుందరుఁడు "నీకేమియును భయము లేదు. నీవేవిధమైనసంశయమునకును నీహృదయమున జోటియ్యనక్కరలేదు. నాభార్య మధ్యాహ్నము నీవు గృహమునకేగుచుండఁగా చూచినదఁట. ఆమె నిన్నిదివర కెఱుఁగుదుననియు, నొకమాటు రమ్మనుమని చెప్పుమనియు చెప్పినది. అందుచేతనే నే నొకసారి నిన్ను రమ్మంటిని" అనియెను. ఆమె కింకను నతనినిగురించి సందేహాస్పదముగనే యుండెను. కాని, యధికారి యగుటచేతను, నింటభార్య యున్నదనుటచేతను నామె యాతని ననుగమించెను.

శాంతాజీమనోహరులాపురుషుఁడు శ్యామసుందరుఁడే యని నిశ్చయించిరి. యాచేడీయువతి కేదైన నపకృతి యొనర్చునని శంకాసంకలితస్వాంతులై శ్యామసుందరుఁడు చూడకుండ నతని ననుసరించి వెడలిపోయిరి. ఆయువతి చూడకుండ తాళమును దీసివైచి యామెను లోనికిఁ గొనిపోయి మరల ద్వారమును బంధించెను. ఇది యంతయు విలోకించి శాంతాజీ మనోహరులు తత్క్షణమే దొడ్డిదారిదగ్గఱి కేగిరి. మనోహరుఁడు శాంతాజీ నచ్చటనే యుండనియమించి, తాను లోనఁ బ్రవేశించెను.

ఆయువతి సంశయపూరితవదనముతో తెల్లబోయి చూచుచు నొకచోట నిలువఁబడెను. అంతట శ్యామసుందరుఁ డామెను గాంచి" ఓయువతీ! నీపేరేమి?"

" ఇందిర. కాని, నే త్వరగా గృహమునకుఁబోవలయు."

" ఇందిరా ! అనుపమాన తేజోమూర్తివి. మాధుర్యరాసివి. నీవదన మానందమునకు నిలయము. సర్వకాల సర్వావస్థలయందును నీవదనపద్మము నూతనసౌందర్యశోభా పరిపూర్ణంబై, యత్యంతోత్సాహకరమై, శాంతభూయిష్ఠమై, మందహాసవిలసితమై, విరాజిల్లుచున్నది. అట్టి నీవదనసౌందర్యము నన్ను విమోహితునిఁ గావించినది. ఏల నీ విట్టిమలిన వస్త్రముల ధరింతువు. నీకు సుందరములగు వస్త్రముల నిచ్చెదను. నీదారిద్ర్యమును బాపెదను. నీవు నిజముగా నిందిరవు

కావు. మోహినివి. మున్నొకమోహినిని ప్రేమించితిని. ఆమోహినియే నీవనుకొంటిని. కాని, నీవు మోహినివిగాక యిందిరవైతివి—అయినను నీవు నాహృదయరంజనివి. నాభాగ్యలక్ష్మివి. నాకోరిక నిరాకరింపకుము. ఇదిగో—" అనియొక పెట్టెనుండి నూరురూకల్యములవిలువగలిగిన కరెన్సీనోటొకటి యామెకిచ్చెను.

ఇందిర యిదియంతయు వినికోపోద్దీపితమానస యయ్యెను. ఆమెనేత్రములనుండి యగ్నికణములువిస్ఫులింగములవలెఁ జ్వలించుచుండెను. అంతనామె "ఏమిరా! నీకెవ్వరును గోఁబుట్టువులు లేరా! మనిషియొక్క స్వభావ మరయక సన్నీరీతి ననవచ్చునా? బుద్ధిగలవాఁడు చేయఁదగిన పనియేనా? నీతుచ్ఛధనమున కాశింతు ననుకొంటివా యేమి?" అని యాతని కరమునందలి నోటు నూడలాగి చింపి పారవైచెను. శ్యామసుందరుఁ డపుఁ డధికముగాఁ గోపముకలిగెను. అతఁడామెను బలవంతముగ వశపరచుకొన నిశ్చయించి యామెను డాయబోయెను; అపు డిందిర యిటనటు బరుగెత్తుచు, ద్వారముచెంతకేగి "సహాయము. సహాయము" అనిబిగ్గరగ కేకలు వైచుచుండెను. మానభంగమగునేమో యని యామె యమితముగా భీతిల్లుచుండెను.

మనోహరుఁ డింతలో ద్వారముఁ దెరచుకొని వచ్చెను. తత్క్షణమే యాతని వెనుకకేగెను. శ్యామసుందరుఁడు మనోహ

రునిచూచి చకితుఁడై, కోపపరవశుఁడై "దొంగవలె వచ్చితివా ?" యనుచు నాతనిపై కలియబడెను. పోరు ఘోరముగ నుండెను. అపు డాతఁడు శాంతాజీ యని కేకవైచెను. అక్షణమే శాంతాజీ వచ్చి యిందిర నావలికిఁ గొనిపోయెను. ఎంతసేపటికి పోరంతము గాక పోవుటచే, నిరువురును విసిగి వేసారి మరియు ఘోరముగా బోరుచుండిరి. ఇరువురకు గాయములు తగిలెను; శ్యామసుందరుఁడు తనచిరుతుపాకితో వాతని బెదిరింపబోయెను; కాని, యా చిరుతుపాకిపై నాతఁ డచటనున్న యొకకత్తిని విసరెను; ఆచిరుతుపాకి క్రిందఁ బడిపోయెను. ఆయుత్తరక్షణముననే శాంతాజీ శ్యామసుందరుని క్రిందఁ బడగొట్టెను. అంతట వారిరువురును లేచి వెడలిపోయిరి.

కొంతసేపటికి శ్యామసుందరుఁడు లేచి తనప్రతిపక్షులకుఁ బ్రతిక్రియ చేయ సంకల్పించుకొని లేచి వేగముగాఁ బరుగెత్తికొనుచు తన కంపెనీపరిచారకులతో తనగృహమున దొంగలు కడిరనియు వారిలో నొకతె స్త్రీయనియు, నిరువురు పురుషులనియు నుడివి కొందరి నొకవైక్కును మఱికొందరి నొకవైపునకును బంపించెను.

ఒకదిక్కున కేగిన వారికి మనోహరుఁడు గోచరించెను. ఆతఁడు త్వరితగతిని పోవుచుండెను; వా రాతనినిఁ బట్టుకొనుటకై వెనుకనే పరుగెత్తుకొనుచుఁ బోయి యాతనిఁ బట్టుకొని యొకకారు నెక్కించిరి. ఆకారు బయలు దేరఁగనే మనోహరుఁడు

క్రిందకు దుమికి పారిపోయెను. అంతట వారు మరల నీతనిఁ దరుముకొనుచుఁ బోయిరి; తిన్నగా నాతఁడు పరుగెత్తి తన గృహమును జేరెను. మోహిని పాదప్రక్షాళనార్థ మొకకలశమునిండ నీరుపోసి మనోహరున కిచ్చెను; ఆతఁడు కాళ్లుకడిగికొనుచుండఁగనే శ్యామసుందరునిమనుష్యులు రక్షకభటులతో వచ్చి యాతనిఁబట్ట నుంకించిరి. కాని మనోహరుఁ డచట పొయ్యిలో నుండుచున్న నొకకొఱవిని దీసెను. అది గాంచి రక్షకభటులు భయకంపితచిత్తులైరి. వారాతనిని సమీపించుటకు వెఱచి నిలుచున్నచోటనే నిస్తబ్ధులై యుండిరి. ఇంతలో నాతనికి యేకాంతవాసియగు యోగినుడువులు స్ఫురణకు రాగా నాకొఱవిని క్రిందఁ బడవైచెను. వెంటనే యారక్షకభటు లాతనిఁ దీసికొనిపోయిరి. మోహినితనప్రాణేశ్వరుని రక్షకభటులు తీసికొని పోవుచుండుటఁగాంచి, భోరున నేడువ దొడంగెను. మనోహరుఁ డామెతో "భయములేదు. శాంతాజీని నాకొఱకు రమ్మనుము నేను కొన్నిగంటలలో వచ్చెద" నని చెప్పి వారితోఁగూడ రక్షకభటాలయమున కేగెను.

౩౧

శ్యామసుందరుని రెండవగుంపు కొంతదూరము పోవుసరికి యిందిరయును, శాంతాజీయును వారికి కాన్పించిరి. వారాయిరువురను దఱుముసాగిరి; వారిరువురును నెంతదూరము పరుగెత్తగలరు? ఇందిర స్త్రీ. ఆమెకోమలపాదములు కందిపోయెను. అయినను నామె ధైర్యమువీడక పరుగెత్తుచునే యుండెను; ఆమె దేహమంతయు చెమటచే నిండిపోయెను. ఇంతలో

వారొకరైలుగేటును దాటిరి. ధూమశకటము వచ్చుచుండెను. అందువలన శ్యామసుందరునిమనుష్యు లవతలివైపున నుండు టయు, నిందిరాశాంతాజీ లింతలోనొకయుద్యానవనము నుండి మారుతోవను పోవుటయు జరిగెను. శ్యామసుందరుని మనుష్యులు విసిగి వేసారి తిరిగి వెడలిపోయిరి. ఇందిరాశాం తాజీలు మనోహరుని గృహమునం బ్రవేశించిరి. శాంతాజీ లో పలం బ్రవేశింపకమునుపే, మోహిని యాతనికి జరిగిన దంతయుం జెప్పి, యాతనిని మనోహరుడు రక్షకభటాలయమునకుం బొమ్మని నుడువంగా యాతండట్లే యొనర్చెను.

ఇందిర ద్వారముచెంతనే నిలువంబడి యుండెను. ఆమె లోనికి వచ్చుటకై సంశయించుచున్నదని మోహిని "అమ్మా యీ ! లోనికి రమ్ము" అనియెను. ఇందిర లోనికేగి యచట నున్న చాపపైం గూరుచుండెను. మోహిని కామెరు జూడంగ నే యామెవామనేత్రి మదరసాగెను. కష్టసముద్రములో మునింగిపోవుచున్నసమయమున నేల శుభము చేకూరునని యామె సందేహించెను. అంతట మోహిని యిందిరను నిదా నించి చూచి " ఇది కలయా!" యని భ్రాంతచిత్తయై యామె దగ్గఱకేగి కూరుచుండ అమ్మాయీ నీపేరెవ"రనియెను.ఆమె" "నాపేరిందిర"యనెను. ఆక్షణముననే మోహినియొడలు పుల కలెత్తెను. అయినను నాయువతి తనసోదరి యగు నిందిరయని నిశ్చయముగాం దలంపలేకపోయి "నీతండ్రి యెవ" రని యడు గంగా "రామనాథలాలు" లనెను, ఇపుడుగూడ నామె కింకను

సందేహముగనే యుండెను. "మీస్వగ్రామమేది" యని మరల మోహిని యడిగెను. ఆమె "భాంబాయినగర"మని ప్రత్యుత్తరము నిచ్చెను. అంతట నామెను దుఃఖము పొంగి పొంగి వచ్చెను. ఆమె "సోదరీ! ఇందిరా! ఎన్నాళ్లకుఁ గనఁబడితివే" యనుచు నామెను తనకౌఁగిటఁ జేర్చుకొనియెను. ఇందిర యాపరిచితురాలిట్లనుట కారణమేమని పరికించి చూడగా నామె తనప్రియసహోదరియగు మోహినియై యుండె. ఆమెయు "అయ్యో! అక్కా! నేనెంత దురదృష్టవంతురాలనే! నిన్నింత వర కానవాలైనఁ బట్ట నశక్తురాలనైతినే" యనుచు నామెగూడ నేడువసాగెను. ఇరువురి వస్త్రములును బాష్పధారలచేఁ దడిసిపోయెను.

కొంతసేపటివరకును వారటులనే యుండి పిదప నొకరికష్టము లొకరి కెఱింగించుకొనిరి. తమ తలిదండ్రులు మరణించుట విని ఇందిర కరము వగచెను. భర్తకు ముందుగ భోజనముచేయుట కిచ్చగింపక మోహినియిందిరను భోజనము జేయుమని బలవంతపెట్టెను. కాని, యామె యందుల కిచ్చగింపదయ్యెను. ఎంతసేపు వేచియున్నను శాంతాజీగాని మనోహరుఁడుగాని రాకపోవుటచే వారిరువురును తమ కష్టసుఖంబులఁ జెప్పుకొనుచు రాత్రిభాగమున జాలసేపు మేల్కొని యుండిపిదప నిదురఁజెందిరి.

౩౨

మనోహరునిఁ దోడ్కొనిపోయినరక్షకభటు లాతని నాఁటికొకగదిలోఁ నుంచిరి. శాంతాజీకూడ నాగదికి ముందుగానే యుండెను. మరునాఁడు రక్షకభటాధికారి విచారించి వారి యం దేలోపమును లేదని విడిచెను. తదనంతరము మనోహరుఁడును రక్షకభటాధికారియును వివిధవిషయములను గూర్చి ముచ్చటించుచుండెను. ఇది యిటులుండఁగా శ్యామసుందరుఁడు గతదినమున మనోహరునిగృహమును జూచి యుండుటచే నచటకుఁ బోయి యచట నిందిరా మోహనులఁ గాంచి మోహపరవశుఁడై, మోహాలాపముల నాడసాగెను. శాంత నే పట కాతని ప్రేమాలాపములు ముదురుచుండెను.

ఇంతలో మనోహర శాంతాజీలు వచ్చిరి; వారినిఁ జూచి శ్యామసుందరుఁ డత్యధికకోపపరీతచిత్తుఁడై వారిని తనచిరుతుపాకితో బేల్చి చంపుట కుద్యుక్తుఁడై చిరుతుపాకిని దీసి యావలికిఁ బోవుటకై ప్రయత్నించెను. శాంతాజీ వెనుకనుండి యాచిరుతుపాకిని నూడదీయుట కుద్యమించెను. మనోహరుఁడును కలియఁబడెను. మనోహరునకు కాలిపై నొక గాయమయ్యెను. శాంతాజీకి వామకరముపై నొకదెబ్బ తగిలెను. శ్యామసుందరుఁడు కంగారుపడి తనహృదయమున రివాల్వరుఁ బేల్చికొనెను. గుండుదెబ్బాతనికి గాఢముగఁ దగిలెను. తానింక జీవింపనని యాతఁడు తెలిసికొని " మనోహరా !

వేగముగ ఠాణేదారు (Sub-Inspector) ను బిలువుము. లే కున్నచో చాలకష్టముల పాలగుదు " వనెను.

శాంతాజీ త్వరితముగ రక్షకభటాధికారినిఁ దీసికొని వచ్చెను. అంతట శ్యామసుందరుఁ డిట్లు చెప్పదొడఁగెను. రక్షకభటాధికారి వాఙ్మూలము వ్రాసికొనెను. శ్యామసుంద రుఁడు పశ్చాత్తప్తహృదయుఁడై మనోహరుని తనతప్పులు సై రించుమనియు, అట్లు చెప్పినచో సుఖముగ—నిర్విచారముగ మరణింతుననియు తెలుప నాతఁ డట్టులే యొనరించెను. పిదప నాతఁడు చనిపోవుచు తనగృహమున కేగి యటనున్నధనము ను దీసికొమ్మని యనఁగా మనోహరుఁ డది యన్యాయమనెను. శ్యామసుందరుఁడు మనోహరునితో నది యన్యాయముఁ కా దనియు, నాతఁడు చాలధనమును దొంగిలించితివనియు, తాను మరణించితినని తనవారితోఁ జెప్పుమనియు నుడివెను.

కొంతసేపటి కాతఁడు దీర్ఘనిశ్వాసమును విడువసాగె ను. మఱికొంతసేపటికి మాట కట్టువడిపోయెను. అంత నాతఁ డెట్టెట్టులో కష్టపడి నిర్మలను తానే జంపితిననియు,సుధాకరుని తనమిత్రుఁ డనుజయసింగు చంపెననియు చెప్పి మరణించెను.

మనోహరుఁడే శ్యామసుందరుని దహనక్రియల నెర వేర్చెను. రక్షకభటశాఖాధికారులాతనినిమన్నించితిమని వ్రాసి యొకపత్రము నిచ్చిరి. పిమ్మట నాతఁడు శ్యామసుందరునిధ నమును దీసికొనెను; ఆనాఁడు మధ్యాహ్నము మనోహరుని

గృహముపొరుగుననున్న మఱియొకగృహ మంటుకొనెను. ఆయగ్నిజ్వాలలు మనోహరునిగృహముపైకిఁ బ్రాకెను. వారంతట నతిత్వరితముగ కొంతసేపు నడచి యొకవనముఁ జేరి యచట నొకచో విశ్రమించిరి.

శాంతాజీ వంటచేయుటకు పుల్లలనేరి తెచ్చుటకై వనాభ్యంతరమున కరిగెను. అతఁడు నడచిపోవుచుండఁగా వాతనిపాదమున కేదియో తగిలెను. పరికించగా నది యొకయినుపకమ్మియై యుండెను. అంత నాతఁడు తనదగ్గఱనున్న కత్తిసహాయమున నాయినుపకమ్మిని పైకిదీయగా నది యొకయినుపమందసమయ్యెను. అంత నాతఁ డద్దానిని దెరచి చూచెను. అపు డాతనికిఁగలిగిన యాశ్చర్య మేమనిచెప్పవచ్చును! అందుఁ గొన్ని వేలరూప్యము లుండెను. అనేకరత్నఖచితహారము లుండెను. ఆతఁడు వాటినిఁజూచి యత్యధికానందభరితుఁడై మనోహరుని గేకవైచెను. మనోహరుఁ డిందిరామోహినుల వెంటఁబెట్టుకొని శాంతాజీ యున్నచోటి కేతెంచి యచటనున్న యినుపమందసమును, నందలి యసంఖ్యాకమగు ధనమును గాంచి విస్మితుఁ డయ్యెను. ఇందిరామోహినులును యాధనమును విలోకించి యాశ్చర్యము నొందిరి. ఇందిర యాధనమును పరిశీలించుచు నొకకాగితము నందుండి తీసెను. అం దిటు లుండెను.

"ఈధనమంతయు నాది—కాదు; ప్రజలకుఁ జెందిన ; నేనొకభాగ్యవంతుఁడను. కులీనుఁడను. అయినను దుర్వ్యసనములందు తగుల్కొని ధనమంతయుఁ బాడుచేసికొని తుదకు తినుటకుఁ దిండిలేక దొంగతనములు చేయ నారంభించితిని. దొంగతనములు చేసి గడించినధన మిది. ఈధనమును నేననుభవించుటకు నోచుకొననైతి. నేను ప్రస్తుతము మరణావస్థయందున్నాను. ఈమందస మెవ్వరైన చూచినచో—ఈధనము ననుభవింపఁదలఁచినచో—కొంతధనము—కాదు—సగముధనమును బీదలకుఁ బంచియిచ్చి మిగిలినది వారనుభవింపవచ్చును; ఇది నాతుదివాంఛ; దైవానుగ్రహమున దీని నెవరైనఁజూచుట తటస్థించినచో వారు నాకోరిక ననుసరించి ప్రవర్తించ ప్రార్థితులు; అట్టుల చేయలేని వారికి పాపమును తన్మూలమున రౌరవాదినరకమును ప్రాప్తించును.

ఇట్లు
ఒకసుప్రసిద్ధుఁడగుదొంగ

అనియుండెను.

పిదప వారాధనమును దీసికొని యత్యధికానందభరితహృదయులై బొంబాయినగరమున కేగిరి; అచటఁ డిండిరను గాంచి ఆశ్చర్యాన్వితుఁడయ్యెను;

TPLA116B188

ఉపసంహారము.

ఇఁక చెప్పవలసిన దేమున్నది; పూల వారందరును మెస్సనేడ్ నందలి తమసాధమును జేరిరి; ఆ మరునాఁడు మనోహరుఁడొక గొప్పవిందు చేసెను; ఆవిందునకు ధనవంతు లనేకులు వచ్చిరి; వారందరును మనోహరునికష్టములవిని యాతనికి తమసానుభూతిని దెలిపి పిదప తమగృహములకేగిరి; వాఁడే చాలమంది బీదలకన్నదానము చేయఁబడెను; బీదలందరును భోజనముఁ జేయుచుండ వారందరును నచట నిలువఁబడి యానందాశ్రువులను విడుచుచుండిరి;

శాంతాజీ కీయవలసిన పైకమునంతయు నిచ్చి పైగా వేయిరూప్యములను బహుమానముగా నిచ్చి యాతని నెంతో పొగడెను; పూనానగరవాసియును, నత్యధికభాగ్యశాలియు నగు కృష్ణమోహననాథున కిందిర వివాహముగావింపఁబడియెను; మోహినీపాతివ్రత్యమాహాత్మ్యమే తనకు మరల భాగ్యము కలుగుటకు కారణమని నిశ్చయించి యామెనుగూడ వినుతించి యాభరణములను జేయించియిచ్చెను;

మోహినీమనోహరులు చిరకాల మనంతైశ్వర్యము ననుభవించుచు దానకర్మశీలురై, సత్కర్మపరాయణులై యుండిరి; కొంతకాలమైనపిదప వారి కొకకుమారుఁడు కలిగెను; ఆతనికి వారు సుధాకరుఁడని పేరిడిరి. పిమ్మట వారు సుఖముగా జీవించుచుండిరి, ఇఁక వారిచరిత్ర మన కేల ? వారి నటులనే యుండనిండు! ఓం శాంతిశ్శాంతి శ్శాంతిః

TPLA116B288

శ్రీ వేమన గ్రంథాలయము
తేలప్రోలు. (కృష్ణా జిల్లా.)

Sree Vemana Grandhalayam
Telaprole

Sree Vem

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక	
పుస్తకం సంఖ్య	TPLA116B188
పుస్తకం పేరు	మాస్టర్ పేచు
తారీఖు	26/10/24
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	139
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	II,133
లేని పేజీలు	NO
తయారు చేసినది	Nandini
పేజీలు విడదీసినది	Nandini
స్కాన్ చేసినది	[illegible]
పరీక్ష చేసినది	RAMYA
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good